ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 76 పేజీలు: 12 వెల: 6.50

రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీం కోర్టుకు లేదు!

9లో

టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కని చోటు



# సీడ్ యాక్సెస్ రోడ్లకు భూ సేకరణ

## సిఎం చంద్రబాబు చొరవతో ముందుకు వచ్చిన రైతులు, 20 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత

**విజయవాడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు)లో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేసేందుకు సిఆర్‌డిఎ సన్నాహాలుచేస్తోంది. ఈవిషయంలో సిఎం చంద్రబాబు నాయుడు కృషి ఫలించింది. ఈ విషయంలో సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికార యంత్రాంగంతోను, వ్యక్తిగతంగాను, మంత్రి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖాధికారులతో సంప్రదింపులు జరిపారు. దాంతో ఉండవల్లి. పెనుమాక రైతులు రాజధానికి కీలక రహదారైన స్పీడ్ యాక్సెస్‌కు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం సమీపం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. పొడవైన భాగాన్ని పూర్తి చేసేందుకు భూసమీకరణలో భూములిచ్చేందుకు అక్కడి రైతులు ముందుకొచ్చారు. రైతుల నుంచి 69 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ఇందులో 20 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసి, సిఆర్‌డిఎ టెండర్లు పిలవనుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు 3.08 కి.మీ. పొడవున రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తోంది. 18.270 కి.మీ. తొలి ప్యాకేజీలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు సుమారు 14 కి.మీ.ల రహదారిని 8 వరుసలుగా టిడిపి హయాంలోనే పూర్తి చేశారు. అయితే ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. రోడ్డు నిర్మాణం భూసమీకరణ సమస్యలతో నిలిచిపోయింది. రాజధానికి రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిని వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీన్ని పక్కనపెట్టి కరకట్ట రహదారిని విస్తరిస్తామని చెప్పినా అదీ పూర్తి చేయలేదు. సీడ్ యాక్సెస్ రోడ్డును ఇ3 రహదారిగా వ్యవహరిస్తున్నారు. రాజధానిలోని అన్ని ముఖ్య రహదారులు దీనితో అనుసంధానమవుతాయి. రాజధానిలో నిర్మాణ పనులు వేగం పుంజుకోవడంతో నిర్మాణ సామగ్రి, యంత్రాలు, ఇతర పరికరాలను తెచ్చుకునేందుకు ప్రస్తుతానికి ఇదే ప్రధాన రహదారి కానుంది. దీన్ని తొలి దశలో ప్రకాశం బ్యారేజీ వరకైనా వేగంగా పూర్తి చేయాలని సిఆర్‌డిఎ భావిస్తోంది. సీడ్‌యాక్సెస్ రోడ్డుకు అవసరమైన భూములను తీసుకునేందుకు రైతులతో సిఆర్‌డిఎ జరిపిన సంప్రదిం >>2



# వెయ్యి మెగావాట్ల ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

## రాష్ట్రానికి కేంద్రం అనుమతులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ అవర్స్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం (బిఇఎస్ఎస్) ఏర్పాటు కానున్నది. ఇందుకు కేంద్రం సూత్రపాయంగా అనుమతించింది. ఇందుకు సంబంధించి ఎపి ఇంధనశాఖ ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి వాటికి వయబిలిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం గ్రాంటు ఇవ్వనుంది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తంగా 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో సుమారు 19,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందాలు ఉంటే అందులో పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర విద్యుత్) ఒప్పందాలు 7,800 మెగావాట్ల ఉన్నాయి. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను మస్ట్ రన్ విధానంలో తీసుకోవాలి. దీనివల్ల పగటి వేళల్లో ఇప్పటికే సుమారు 1,500 మెగావాట్ల మిగులు విద్యుత్ ఉంటోంది. ఏడాదిలో మరో 10,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి రానుంది. అది కూడా అందుబాటులోకి వస్తే గ్రిడ్ బేస్‌లోడ్ నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుందని విద్యుత్ సంస్థలు భావిస్తున్నాయి.

ఈ కారణంగా విద్యుత్ నిల్వ చేసేందుకు కొత్తగా వచ్చిన బిఇఎస్ఎస్ సాంకేతికత ద్వారా 4,000 మెగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు ఇంధన శాఖ టెండర్లు పిలిచింది. రాష్ట్రంలో పగటి వేళల్లో విద్యుత్ డిమాండ్ ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ఏదోఒక టైంబ్లాక్‌లో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 13,000 మెగావాట్ల వరకు >>2

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, ఏప్రిల్17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. ఎపి షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్‌ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఎబిసి కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సు ను జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా ఈ వర్గీకరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయనున్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్ నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.

ఇక ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణచేసి సిఎస్ విజయానంద్‌కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్‌ను జరిపారు. ఈ >>2



# యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్ జాబితాలో టిడిపి ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ >>2

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

## 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగారియా



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో గురువారం 16వ ఆర్థిక సంఘం చైర్మెన్ మరియు తొలి నీతి ఆయోగ్ వైస్ చైర్మెన్ డాక్టర్ అరవింద పనగారియా సందర్శించారు. ఆయనకు డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ వారి సిబ్బంది స్వాగతం పలికారు. విశిష్ట అతిథులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధనల, నావీన్యానికి కేంద్రంగా రూపు దిద్దుకుంటుందన్నారు. ఈ మూడవతరం ఐఐటి పురోగతిని అతిథులకు వివరించారు. విద్యార్థులలో మూడవంతుమంది పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లలో ఉన్నారని, అధ్యాపకులు 200కిపైగా పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని తెలిపారు. మెటీరియల్ సైన్స్, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ స్టోరేజ్, ఫుడ్ టెక్నాలజీ ప్రిసిషన్ టెక్నాలజీ వంటి ఇంటర్ డిసిప్లీనరి రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరవింద్‌పగారియా >>2




# సిట్ విచారణకు విజయసాయి గైర్హాజరు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులోసిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గైర్హాజరయ్యారు. రాజ్ కసిరెడ్డే మద్యం కుంభకోణానికి కీలక సూత్రధారని ఇటీవల విజయసాయి వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని కోరుతూ విచారణకు హాజరుకావాలంటూ విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. గురువారం విజయసాయిరెడ్డి విజయవాడ సిట్‌కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో వివిధకారణాలతో విచారణకు రాలేకపోతున్నట్లు అధికారులకు విజయసాయిరెడ్డి సమాచారం అందించారు. వాస్తవానికి విజయసాయి రెడ్డిని ఈ నెల 18న విచారణకు >>2

# రైతులకు అండగా నిలవాలి

## బ్యాంకర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్‌లో గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్‌తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయి లను వదిలి వెళ్లింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన >>2



గురువారం జరిగిన బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల



తిరుపతి ఎస్వీగోశాల వద్ద భారీగా మోహరించిన పోలీసులు

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

## ప్రతిష్టకు పోతున్న కూటమి నేతలు

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు సకలదేవతాస్వరూపాలుగా భావించి పూజించే టిటిడి ధార్మికసంస్థలో గోమాతల మరణాలపై రాజకీయనేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో గురువారం ఉదయం తిరుపతి నగరంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని వైసిపి నేత, టిటిడి ట్రస్ట్ బోర్డు మాజీచైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి నేతల ఎమ్మెల్యేలు నిజనిర్ధారణకు ఎస్వీగోశాలకు రావాలని ఆయనుకు సవాల్ విసిరారు. అదేసమయంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి కూడా 40 గోవులు మృతి చెందాయని, టిటిడి ఛైర్మన్ 23 గోవులని, మరీ టిటిడి ఇఒ 43 గోవులని ఇలా ఎవరికివారు తెలిసిన సమాచారం మీడియాకు వెల్లడించడం మరింత >>2

# జగన్ అక్రమాస్తుల కేసు

## దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు చేసిన ఇడి

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాల్లో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్‌ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సిబిఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సిబిఐ >>2

18-4pg2exHMNWJQE.qxd:18-4pg2exHMNWJQE.qxd 18/04/25 12:06 AM Page 1





ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో హేమ్‌కుండ్ సాహెబ్ యాత్ర మార్గంలో మంచు తొలగించేందుకు వచ్చిన ఆర్మీ అధికారులు, సిబ్బంది ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# రోడ్లకు భూసేకరణ

>> పులు ఫలించాయి. భూములిచ్చేందుకు సమ్మతించిన రైతులు తమకు స్థలాల్ని సీడ్‌యాక్సెస్ రోడ్డుకు సమీపంలోని గ్రామాలకు చెందిన ఎల్‌పీఎస్ లేఅవుట్లలో ఇవ్వాలని కోరారు. వారికి వెంకటపాలెం, వెలగపూడి, మందడం గ్రామాల పరిధిలోని ఎల్‌పీఎస్ లేఅవుట్లలో స్థలాలు కేటాయించనున్నారు. ఈ ప్రతిపాదనను ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ సమావేశంలో ఆమోదించారు. మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు ఉండవల్లి, పెనుమాక గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది.

భూసమీకరణలో భూములివ్వాల్సిన వారిలో ఎక్కువ మంది ఆ గ్రామాల పరిధిలోనే ఉన్నారు. దాంతో ఉండవల్లి గ్రామానికి సంబంధించి ముసాయిదా ఎల్‌పీఎస్ లేఅవుట్, పెనుమాక గ్రామానికి సంబంధించి జరీబు భూముల రైతులకు ఎల్‌పీఎస్ లేఅవుట్ ఇంకా సిద్ధం కాలేదు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల పరిధిలోని రైతులనుంచి మొత్తం భూమి సమీకరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.



నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా కర్ణాటక కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎఐసిసి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సూర్జేవాలా, సిఎం సిద్ధరామయ్య, డిప్యూటి శివకుమార్‌లు

## ఇన్‌కమ్ ట్యాక్స్ వద్దు.. టారిఫ్ ఆదాయమే ముద్దు : ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల నుంచి వసూలు చేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయపడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 1870-1913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్న దేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

కానీ, 1913లో ఆదాయపు పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు.'టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.

# వర్షాకాలం ముందే కాలువల్లో పూడికతీత
## - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలం ప్రారంభం నాటికి విజయవాడ నగరంలో అన్ని వరద నీటి కాలువల పూడికతీతపాటు మరమ్మత్తులు పూర్తిచేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.రోడ్లపై ఎక్కడా నీరు నిలువ ఉండకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్ధేశం చేసారు.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,సమస్యల పరిష్కరించడంపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు..విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామమోహన్, బోడె ప్రసాద్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర,టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత,ప్రజారోగ్యవిభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న,జాతీయ రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు...వీఎంసీ పరిధిలో ఉన్న సమస్యలను అధిగమించడం,అభివృద్ధి ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

నగరంలో త్వరలో మరో ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..మహానాడు జంక్షన్ నుంచి ఎనికేపాడు వరకూ ఫ్లైఓవర్ నిర్మిస్తుండటంతో ఈలోగానే ప్రత్యామ్నాయ రహదారులను ఎంపిక చేసి కొత్తగా రోడ్లు వేయాలని సూచించారు..అమరావతి నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రధానమైన రహదారి కావడంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఇప్పటికే ట్రాఫిక్ మళ్లింపు కొరకు పలు రహదారులను ఎంపిక చేసినట్లు ఎంపీ కేశినేని చిన్ని మంత్రి నారాయణకు వివరించారు...ఈ రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..ఎయిర్పోర్ట్ కారిడార్ లో గ్రీనరీ కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మరోవైపు తమ నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు మంత్రి ముందుంచారు...కార్పొరేషన్ లో ఉన్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పార్కులను అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు..నగరంలో మెప్మా లో ఉన్న స్వయం సహాయక మహిళలకు ఆదాయం సమకూరేలా పలు ప్రతిపాదనలపై చర్చించారు.

## ఆస్తులు జప్తు చేసిన ఇడి

>> 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ది పొందినట్లు అందులో పేర్కొంది రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సిబిఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## విజయసాయి గైర్హాజరు

>> హాజరు కావాలంటూ సిట్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.అయితే ఈ రోజు కన్నా ఒక రోజు ముందుగా విచారణ వస్తానని విజయ సాయిరెడ్డి సిట్‌కు సమాచారం అందించారు. ఆయన విజ్ఞప్తి మేరకు నేడు విచారణకు హాజరు కావాలని సిట్ కోరింది.అనివార్య కారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు ఇవ్వాల సిట్ అధికారులకు విజయసాయిరెడ్డి వర్తమానం పంపించారు.

## గవర్నర్ ఆమోదం

>> నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

# ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

>> ఉంటున్నా ఎక్కువ టైం బ్లాక్‌లలో (ఒక టైం బ్లాక్ 15 నిమిషాలు) డిమాండ్ 8,000 మెగావాట్ల నుంచి 8,500 మెగావాట్ల మధ్య ఉంటోంది.

దీనివల్ల పగటి వేళల్లో జెన్‌కో థర్మల్ ప్లాంట్లను బ్యాక్ డౌన్ చేసిన తర్వాతా రోజుకు సుమారు 1,500 మెగావాట్ల మిగులు ఉంటోంది. జెన్‌కో థర్మల్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహిస్తే మిగులు మరో 1,000 మెగావాట్ల వరకు పెరుగుతుందని అధికారుల అంచనా. ఆ మిగులు విద్యుత్ అవసరమైన సమయంలో వినియోగించుకోడానికి వీలుగా నిల్వ చేసే ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల్లో నిల్వ చేసిన విద్యుత్‌ను పగటి వేళ పీక్ డిమాండ్ సమయంలో నాలుగు గంటలు రాత్రి పీక్ అవర్స్‌లో 4 గంటలు వినియోగించుకునేలా ప్రతిపాదించారు. ఈ లెక్కన 1,500 మెగావాట్ల బిఇఎస్ఎస్ ప్రాజెక్టును రెండు సైకిల్స్‌లో కలిపి 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ చేసుకునే వెసులుబాటు కలగనుంది. రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల వినియోగదారుల ఇళ్లపై సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా సుమారు 4,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ వస్తుంది. పిఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ల స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి ఉత్పత్తి వస్తుంది. వాటి ద్వారా 1,400 మెగావాట్ల విద్యుత్ రానుంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సెకితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 7,000 మెగావాట్ల సౌర విద్యుత్ దశలవారీగా తీసుకోవాలి. ఏప్రిల్ నుంచే 3,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు ఒత్తిడి తెస్తోంది. ఇప్పటికే మైలవరం, కడప, మరికొన్నిచోట్ల అనుమతించిన సుమారు 2,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉంది.

## పాస్టర్ల గౌరవ వేతనానికి రూ. 30 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్‌ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు

**ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంపు**

ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రత్యేక జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

>> నాయుడు 2024 నుంచి ప్రధాని మోడీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖలో నూతన మార్పులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు.

ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఈ నేపథ్యంలో దావోస్ ఆర్థిక సదస్సులో కీలకంగా వ్యవహరించిన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి గ్లోబల్ లీడరు అవార్డు లభించింది.ఈ క్రమంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు.

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

>> మాట్లాడుతూ భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్‌భారత్) మారే దిశగా ఎకానమి స్థితిని విశ్లేషిస్తూ ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2540 అయిన భారత జాతీయ ఆదాయం 8రెట్లే పెరిగి భారత్‌మిడిల్ ఇన్‌కం నుంచి హై ఇన్‌కం ఎకానమిగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే వచ్చే 24 సంవత్సరాల పాటు సగటు అభివృద్ధి రేటు 7.8శాతం ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8-9శాతం వృద్ధి రేటు సాధించిందని గుర్తు చేసి భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య ఆంశాలను ఆయన వివరించారు. తక్కువ ఆదాయం నుంచి అధిక ఆదాయంపైపు మార్పు, చైనా మరియు కొరియాలాంటి దేశాల మార్గాన్ని అనుసరించి భారత దేశానికి అభివృద్ధి అవకాశం ఉందని వివరించారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్ యువజనాభా అధారంగా ఎక్కువ పొదుపు, మెరుగైన సేవల అందింపు, మరియు ఉత్పాదక పెరుగుతుందన్నారు. ఇన్ఫ్రాస్టక్చర్ మరియు సంస్కరణలు ప్రజాస్వామ్యంలో నెమ్మదిగా జరుగుతాయి అనీ భారత్ పట్టుదలగా ముందుకు సాగుతోందన్నారు. ఆటల్‌సెతు, కొత్త పార్లమెంట్ భవనం వంటి ప్రాజెక్టులు దేశ సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని వివరించారు. తక్కువ ఉత్పాదకత కలిగిన మైక్రో ఎంటర్ ప్రైజస్‌నుంచి కార్మికులను ఎక్కువఉత్పాదక కలిగిన రంగాల వైపు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రైవేటు రంగం మరియు, విధాన సంస్కరణలు ద్వారా సాధ్యమౌతుందన్నారు. ముఖ్యంగా కార్మిక మరియు భూమిసంస్కరణలు అత్యవసరమని పేర్కొన్నారు. ప్రశ్నోత్తర సమావేశంలో తయారి రంగంవృద్ధిలో అలస్యం జరిగిందని,దీనికి కారణంగా కఠిన కార్మిక చట్టాలను చెప్పారు. మీడియం ఎంటర్ ప్రైజస్ పెరగాలని, పరిశ్రమ ఆధారిత నైపుణ్య శిక్షణ అవసరమని పేర్కొన్నారు.కాలుష్యనియంత్రణ మరియు శక్తి భద్రత కోసం పునరుత్పాదక ఇంధన వనరులను వాడడం ద్వారా,, భారత్ సుస్థిర అభివృద్ధిని కొనసాగించవచ్చునని చెప్పారు. రాబోయే దశాబ్దంలో భారత దేశం 9-10 ట్రిలియన్ ఎకానమిగా మారే అవకాశం ఉందనే నమ్మకం ఉందని పనగారియా వివరించారు.హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం నిర్వహించిన సమావేశంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు మరియుఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకానమి గ్రోత్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్‌పాండా పాల్గొన్నారు.

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

>>అనుమానాలకు తావిచ్చింది. కూటమి నేతలు విసిరిన సవాల్ స్వీకరించిన భూమన అందుకు సిద్దమంటూ ప్రకటించారు. ఇదే సమయంలో కూటమి పార్టీకిచెందిన ఎమ్మెల్యేలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని గురువారం ఉదయం గోశాల వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కరుణాకర్‌రెడ్డి అబద్దపు ప్రచారాన్ని, ఆరోపణలను తిప్పి కొట్టాలని కూటమినేతలు పిలుపునిచ్చారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేతలు కూడా భారీగా గోశాల వద్దకు చేరుకుంటారని సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో అదనపు ఎస్పీ ఎ.రవి మనోహరచారి, తిరుపతి డిఎస్పీలు ఎం.భక్తవత్సలం, ప్రసాద్, భారీగా పోలీసుబలగాలు మొహరించాయి. దీనికిముందుగానే పోలీసులు తిరుపతి నగరంలో, గోశాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేత భూమన కూడా భారీగా కార్యకర్తలతో రాకూడదని, గన్‌మెన్‌లతోనే గోశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని కోరారు. అయితే వైఎస్సార్సీ నుండి కొంత విముఖత రావడంతో ముందస్తుగా వైసిపి నేతలను పోలీసులు గృహనిర్భంధం చేశారు. వారిలో కరుణాకర్‌రెడ్డిని కూడా పోలీసులు గృహనిర్భంధించారు.

**ఇంటివద్దే రోడ్డుపై నిరసన:**

టిడిపి కూటమి నేతలు గోశాల వద్ద గోవుల మృతిపై నేరుగా బహిరంగ చర్చకు రావాలని భూమన కరుణాకర్‌రెడ్డికి పిలుపునిచ్చారు. అయితే దీనికంటే ముందే పోలీసులు గృహనిర్భంధం చేయడంతో, తనను గోశాలకు వెళ్లనివ్వలేదని ఏకంగా ఇంటివద్దే పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనతో అక్కడ వాతావరణం మరింత టెన్షన్‌గా మారింది. ఈ సమయంలో గోశాలను పరిశీలించడానికి తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, వైసిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూమన అభినయ్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మాజీమంత్రి ఆర్‌కె రోజా కూడా చేరుకోవడంతో కూటమి నేతలు మాటల యుద్దం చేశారు. మరోవైపు ఎంపితో కలసి గోశాలలో ఉన్నపుడు ఓ దశలో ఇరువర్గాలు మాటామాటా చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ నేపథ్యంలో యువనేత అభినయ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్వీయూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**గుంపులుగా గోశాల వద్దకు రావద్దు:**

ఎస్వీగోశాల ఉన్న తుమ్మలగుంట ప్రాంతంకు ఏ పార్టీ నాయకులైనా గుంపులుగా రావద్దని పోలీసులు సూచించారు. కార్యకర్తలతో కాకుండా గన్‌మెన్‌లతో రావాలని, గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడి వెళ్లిపోవాలని కోరారు. అయితే అప్పటికే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, డాక్టర్ థామస్,తిరుపతి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, సిఆర్ రాజన్ ఇలా భారీగా చేరుకుని గోశాలలోని ఆలయం వద్ద వేచివున్నారు.

**భూమనకు స్వయంగా ఫోన్‌చేసి పిలిచిన బొజ్జల:**

గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన అబద్దపు ప్రచారం, ఆరోపణలపై కూటమి పార్టీల నేతలు చర్చకు సవాల్ విసిరారు. దీంతో పోలీసులు బయటకు రానీయలేదని భూమన కూటమినేతలకు తెలియజేశాడు. అయితే పోలీసు ఎస్కార్ట్‌మధ్య తీసుకువస్తామని, మీ అంగీకారం చెప్పాలని, జగన్ పాలనలో అక్రమాలు జరిగాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డికి ఫోన్‌లో సంభాషించాడు. అయితే పోలీసుల నుండి అనుమతి వస్తేగానీ రానని చెప్పి ఆయన రాలేకపోయారు. దీంతో గోవుల మృతిని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైఎస్సార్సీ నేతలు స్తబ్ధుగా ఉండాల్సి వచ్చింది.

## వారం - వర్జ్యం

తేది : 18-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పంచమి సా.5.04
జ్యేష్ఠ ఉ.8.20
వర్జ్యం రా.9.35-రా.11.18
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.20-9.40, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతాయి.

**కర్కాటకం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమకు తగ్గిన ఫలితం దక్కదు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. అధిక శ్రమ.

**మీనం :** ఏ పని చేపట్టినా వాయిదా పడుతుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాశ్మీర్‌ను పాక్ ఎప్పటికీ మరిచిపోదు!
### పాక్ ఆర్మీ-చీఫ్ ఆసీమ్ మునీర్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** కశ్మీర్‌పై పాకిస్థాన్ మరోసారి నోరుపారేసుకుంది. ఇస్లామాబాద్‌కు కశ్మీర్ గొంతుకు వెళ్లే రక్తనాళం వంటిదని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ వ్యాఖ్యానించారు. కశ్మీర్‌ను పాకిస్థాన్ ఎప్పటికీ మర్చిపోదని, కశ్మీరీలను ఒంటరిగా వదిలిపెట్టబోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రవాస పాకిస్థానీయుల సమావేశంలో పాల్గొన్న మునీర్ ఇతర దేశాల్లో ఉంటున్న పాకిస్థానీలు తమ ఉన్నతమైన భావజాలం, సంస్కృతిని మర్చిపోవద్దనీ, పిల్లలకు పాక్ చరిత్ర వివరిస్తూ ఉండాలని సూచించారు. తమ తాతలు ప్రతీఅంశంలో తాము హిందువుల కంటే భిన్నమైన వాళ్లమని భావించారనీ అదే రెండు దేశాల ఏర్పాటుకు పునాది వేసిందంటూ విషం చిమ్మారు. ప్రతి విషయంలో మనం హిందువులకంటే విభిన్నవారిమైన మన పూర్వీకులు నమ్మారు. మన మతం విభిన్నం. మన ఆచారాలు, సంస్కృతులు, ఆలోచనలు, ఆశయాలు పూర్తిగా భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనం రెండు విభిన్న దేశాలు, ఒకటి కాదు అని నమ్మారు కాబట్టే ఈ సిద్ధాంతం పుట్టింది. అందుకే పాకిస్థాన్ చరిత్రను మరిపోవద్దని మీ పిల్లలకు కచ్చితంగా చెప్పాలి. ఈ దేశాన్ని ఏర్పాటు చేయడానికి మన పూర్వీకులు చాలా త్యాగాలు చేశారు. మనం కూడా చేశాం. ఈ దేశ చరిత్రను మరిచిపోవద్దని ప్రతిఒక్కరినీ కోరుతున్నాను జనరల్ అసీమ్ మునీర్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ 13లక్షల ఆర్మీ ఏం చేయలేకపోయింది. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై మాట్లాడిన ఆయన 13 లక్షల బలమైన భారత సైన్యమే తమను ఏమీ చేయలేదనీ, ఉగ్రవాదులు పాకిస్థాన్ ఆర్మీని ఏం చేయగలరని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. బలూచిస్తాన్ వేర్పాటువాదాన్ని తమ సైన్యం అణచివేస్తుందని, మరో 10 తరాల వరకు కూడా ఉగ్రవాదులు విజయం సాధించలేరని చెప్పారు. పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలతో ఆ దేశ సైనిక నాయకత్వానికి ఇండో పాక్ ఘర్షణలను పరిష్కరించే ఉద్దేశం లేదని స్పష్టమైంది. ఆయన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించే అవకాశం ఉంది.భారత్ కొట్టిన దెబ్బకు రియాక్షన్ ఇటీవల ఐక్యరాజ్యసమితివేదికగా శాంతి పరిరక్షక సంస్కరణ అంశంపై జరిగిన డిబేట్‌లో పాకిస్థాన్ కశ్మీర్‌పై చేస్తున్న విష ప్రచారాన్ని భారత్ ఎండగట్టింది.

## తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనా జలాంతర్గాములు!

**తైపీ, ఏప్రిల్ 17:** తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనాకు చెందిన శక్తిమంతమైన జలాంతర్గాముల కదలికలుపెరిగాయి. తాజాగా గూగుల్ మ్యాప్స్‌లో ఈ విషయం వెల్లడైంది. తైవాన్ సమీపంలోని చైనా నౌకాదళ స్థావరమైన క్వింగ్‌డావ్‌లో కనీసం ఆరు శక్తిమంతమైన జలాంతర్గాములు దర్శనమిచ్చాయి. ఎల్లోసీలో ఉన్న దీనిని చైనా తొలి సబ్‌మెరైన్ బేస్‌గా వ్యవహరిస్తారు. ఈ చిత్రాలను ఆస్ట్రేలియాకు చెందిన నావికాదళ నిపుణుడు అలెక్స్‌లక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.జపాన్ సముద్రం, తూర్పు చైనా సముద్రజలాల్లోకి అత్యంతవేగంగా జలాంతర్గాములు ప్రవేశించేందుకు క్వింగ్‌డావ్ స్థావరం అనుకూలం. ఇక్కడ రెండు టైప్ 091, 093ఏ జలాంగర్గాములు నిలువగా.. మరో గుర్తుతెలియని సబ్‌మెరైన్‌కూడా ఉంది.

ప్రస్తుతం దానిని విచ్ఛిన్నంచేస్తుండి ఉంటారని పేర్కొన్నారు. ఇక అదే చిత్రంలో టైప్092 జలాంతర్గామి కూడా కనిపిస్తోంది. దీని స్థానాన్ని సరికొత్త టైప్ 094తో భర్తీ చేయనున్నారు. బీజింగ్‌తో ఉద్రికత్తలు పెరుగుతున్న వేళ తైవాన్ వార్షిక హన్‌కుయాంగ్ యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టింద. అవి 14 రోజులపాటు జరగనున్నాయి. 2027లో చైనా ఆక్రమిస్తుందనే అంచనాలను దృష్టిలో పెట్టుకుని వీటిని నిర్వహిస్తున్నట్లు తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ పేర్కొన్నారు.

# రైతులకు అండగా నిలవాలి

>> బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్‌వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి కార్డుదారుని సకాలంలో రేషన్ అందాలన్నారు.

18-04Pg3exHMNWJQEBP.qxd:18-04Pg3exHMNWJQEBP.qxd 18/04/25 12:54 AM Page 1





## తిరుమలలో అపచారాలపై పవన్ ఎందుకు మాట్లాడటంలేదు

### - మాజీ మంత్రి రోజా

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇవాళ తిరుమలలో అపచారాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడటంలేదని మాజీమంత్రి ఆర్‌కె రోజా ప్రశ్నించారు. ఎక్కడో ఏదో జరిగితే స్పందించి మాట్లాడే ఆయన తిరుమల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేసి ఎక్కడో ఏదో జరిగితే మాట్లాడే ఆయన అపచారాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించాలని ఎందుకు నిలదీయడంలేదని అన్నారు. ఇదేనా పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధి..పదవులు ఇచ్చి ప్యాకేజీలు ఇస్తే నోరు పెగలదా అని రోజా వ్యంగ్య విమర్శలు చేశారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె తిరుపతికి వెళ్ళి టిటిడి ఎస్వీగోశాల వద్ద ధర్నాలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. గోశాలలో గోవుల మృతిపై మాట్లాడాలని, ప్రభుత్వంలో తప్పులపై నిలదీయాలని సూచించారు.

# రాజధానిపై నారాయణ మంత్రం

### - అమరావతి రాజధానిలో పడిపోయిన ప్లాట్ల ధరలు
### - ల్యాండ్‌బ్యాంక్ కోసమే ఎత్తుగడ అంటున్న రైతులు

### - ఆందోళన వద్దు మంత్రి నారాయణ

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో తమప్లాట్లకు ధరలకు రెక్కలు వచ్చిన ఆనందంలో ఉన్న రైతుల ఆశలపై నీళ్ల పోసినట్లు అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాజధాని అవసరం కోసం ఇంకా 44వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందనిరాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ సూచనప్రాయంగా వెల్లడించారు .దాదాపు అవసరమైన వేల ఎకరాలను చుట్టుపక్కల 4మండలాల్లో సేకరించే అవకాశం ఉందని మంత్రి వివరించారు.100ఏళ్ల ముందు చూపుతో ముఖ్యమం త్రి రాజధాని అవసరాలకు ఉపయోగపడేలా అలోచనలు చేశారన్నారు.ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విమానాశ్రయం,రైల్వే జంక్షన్, పర్యాటక ప్రదేశాలు,క్రీడామైదానాలు నిర్మించే విధంగా ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల రైతులు మాభూములు పూలింగ్‌కు ఇస్తామని ముందుకు వచ్చిన విషయం గతంలోజరిగింది,అయితే దాదాపు 60వేల కోట్లు నిధులు అమరావతి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.గతంలో కూడా సీఆర్డిఏ కోర్ కాపిటల్ విషయంలో ప్రకటనలకు విరుద్దంగా నిర్ణయించారు.గత వారం రోజులుగా కొనుగోలు దారుల రాక గతంలో ఇచ్చిన అడ్వాన్స్ వదులుకొని మా రైతులకు కన్నీళ్ల పెట్టిస్తున్న పరిస్థితి ఏర్పడింది.ఇంత జరిగిన తర్వాత ఎలాంటి ఆందోళనవ వద్దు అనిచెప్పండం ఎంటని ప్రశ్నిస్తున్నారు.కానీ రైతులకు అందిన సమాచారం ప్రకారం ఈ ప్రకటన విడుదల చేసిన అనంతరం పక్క మండలాల్లో తక్కువ ధరలకు భూములు వస్తున్న నేపద్యంలో కొనుగోలు దారులు భూములు కొంటున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా 8వేల ఎకరాలు ల్యాండ్ సిఆర్‌డిఏ కి ఉందని చెప్పారు.కానీ ఇప్పుడు కేవలం 2వేల ఎకరాలు మిగిలిందని మంత్రి ప్రకటించారు.ఈ నేపద్యంలో మంత్రి లంక గ్రామాల్లో పర్యటించడం కొన్ని అనుమానాలకు దారీ తీస్తుందన్నారు.33,000ఎకరాలు స్వీకరించిన భూమితోపాటు ప్రభుత్వ భూములు ఉన్నాయని ఆ వివరాలు తెలియజేయకపోడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆ భూములను కేటాయించిన వివరాలు ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.రాజధానిలో భూముల ధరలు పడిపోవడం వెనక ప్రభుత్వం లోని కొందరి హస్తం కూడా ఉందని విమర్శలు రైతుల నుంచి వినిపిస్తుంది

## భూమనను గృహనిర్భంధం చేయలేదు

### - తిరుపతి ఎస్పీ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** గోశాలలోగోవుల మృతిపై రాజకీయపార్టీల నేతలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు నేపధ్యంలో వైసిపి నేత,మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బందం చేయలేదని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వివరణ ఇచ్చారు. ఆయన్ను పోలీసులు గృహనిర్బందం చేశారనే వార్తలను ఖండించారు. టిటిడి గోశాలకు వెళ్ళడానికి భూమనకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే రెండు పార్టీల నేతలు ఒకేసమయంలో వెళ్లకూడదని, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే వెళ్ళవచ్చని సూచించామని ఎస్పీ తెలిపారు.

# అధికార బలంతో కాంగ్రెస్‌ను అణచివేయాలని చూస్తే ప్రతిఘటిస్తాం

### - సోనియా,రాహుల్‌పై అక్రమకేసులు ఎత్తివేయాలి
### - తిరుపతిలో కాంగ్రెస్ నేతల నిరసన




**తిరుపతి, ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్నామని, ఇకపై తామే ఉంటామని బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని తిరుపతి కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుపతినగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందాన్నరు. అప్రజాస్వామికంగా మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓ కేసులో లింకుపెట్టి పార్టీ గుర్తింపును రద్దుచేయాలని కుట్రచేయడం బిజెపి నేతల అసలు రంగు బట్టబయలు అవుతుందన్నారు.

## అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసులకు అవార్డులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నేర శోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులకు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎబిసిడి అవార్డులను అందజేశారు. ఆ మేరకు డీజీపీ కార్యాలయం నేడు సమాచార పత్రాన్ని విడుదల చేసింది.పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయూమ్‌ఆస్మి నేతృత్వంలోని టీమ్ హత్య కేసును అత్యంత సమర్ధవంతంగా శోధించినందుకు ప్రథమ బహుమతిని, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న నేతృత్వంలోని టీమ్‌కు శిశువు హత్యకు సంబంధించి 26 ఏళ్ల పాత కేసును చేధించినందుకు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ నేతృత్వంలోని టీమ్‌కు సైబర్ క్రైమ్ (డిజిటల్ అరెస్ట్) కేసును చాకచక్యంగా చేధించినందుకు తృతీయ బహుమతిని గుంటూరు జిల్లా ఎస్‌పి ఎస్ సతీష్‌కుమార్ నేతృత్వంలోని టీమ్‌కు చేబ్రోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక హత్య కేసును చాకచక్యంగా చేధించినందుకు కూడా తృతీయ బహుమతిపి అందజేశారు. సకాలంలో నిందితులను అరెస్ట్ చేసినందుకు పోలీస్ అధికారులను డిజిపి అభినందించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో కౌంటర్‌వేయాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతి పట్ల దాఖలైన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సిట్ డిఎస్‌పి, సిబిఐలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి ఘటనపై అనుమానాలు ఉన్నాయని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కెఎ పాల్ వేసిన పిల్, ఇదే తరహాలో రాజమండ్రికి చెందిన దాడి నాగేశ్వరరావు మరో పిల్‌ను కలిపి బెంచ్ విచారించింది. పోస్టుమార్టం నివేదికతోపాటు సిసిటివి ఫుటేజ్, ఇతర సాక్ష్యాలన్నింటినీ భద్రపరిచేలా పోలీసులకు ఉత్తర్వులివ్వాలని పాల్ కోరారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా తప్పుగా చెబుతున్నారని, తప్పుడు వీడియోలతో మృతిపై సందేహాలు రేకెత్తేలా చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ ప్రణతి వాదిస్తూ, ప్రవీణ్ మద్యం తాగి బైక్ నడిపి ప్రమాదానికి గురై మరణించారని చెప్పారు. కౌంటర్ వేస్తామని చెప్పడంతో విచారణ వాయిదా పడింది.

# డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలి

### - తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలి
### - టిటిడికి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచన



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నవతరానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని ఏపి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచించింది. తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడిసేవలపై ప్రకటనలు ఇవ్వాలని,టిటిడి వసతి గృహాల్లో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ,పద్మావతి అమ్మవారి చిత్రపటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిటిడి సేవలను కమిటీ సభ్యులు అభినందిస్తూ పలు అంశాలపై సూచనలు చేశారు. గురవారం ఉదయం అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుల్ల జోగేశ్వరరావు, సభ్యులు భూమా అఖిలప్రియ, నమ్మిక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డాక్టర్ వాల్మీకి పార్థసారధి, పాశం సునీల్‌కుమార్, వరుదు కళ్యాణి, పెన్మమ్మత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, ఏలూరు సాంబశివరావు, టిటిడి ఇఒ శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి కమిటీ సమావేశమైంది. శ్రీవారి భక్తులకు అందిస్తున్న సేవలపై అంచనాల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం సేవలకు సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని అన్నారు. శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా సేవలందించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులూకావాలని కోరారు. గురువారం ఉదయం ఈ కమిటీ ఆలయంలోనికి చేరుకుని తొలుత శ్రీవారిని దర్శించుకున్నారు.

## గ్రామ కంఠాల సమస్య తొలగించ లేదు: కన్నెధార శివశంకర్

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త : ఇప్పటికీ** గతంలో రైతులు భూ సమీకరణ ద్వారా ఇచ్చిన భూములకు సంబందించి గ్రామకంఠాల సమస్య తొలగించలేదని పెదపరిమి రైతు కె.శివశంకర్ తెలిపారు.కొందరి రైతులకు ప్లాట్లు ఎండోమెంట్స్ ల్యాండ్లను చెరువుల్లోనూ రెవెన్యూ డొంకలు రోడ్లలోనూ కేటాయించారని వారికి న్యాయం చేయకుండానే పదేళ్ళు గడిచిందని విమరి ్శంచారు.పక్క గ్రామాల రైతులు గత ఐదేళ్ళుగా భూములిచ్చి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో చూశామని తెలిపారు.ప్రభుత్వం భూములు సేకరించే అంత ఉత్సా హం వారి సమస్యలు పరిష్కరించే విషయంలో చిత్తశుద్దిలేదని అర్ధమైందన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే తిరిగి ఇబ్బందులు వస్తాయని రైతన్నలకు తెలిసిందని ఇలాంటి సందర్భాల్లో భూములిచ్చే విషయంలో మేము సిద్దంగా లేమని తెలిపారు.

# మంత్రి నారా లోకేష్‌పై ట్విట్టర్‌లో పోస్టు

### - చిత్తూరులో కృష్ణవేణిపై కేసు నమోదు

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై ఎక్స్(ట్విట్టర్) వేదికగా అనుచిత వాఖ్యలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణవేణిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త కృష్ణవేణి ఎక్స్(ట్విట్లర్) వేదికగా బుధవారం అనుచిత వాఖ్యలు చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. ఈ విషయంపై చిత్తూరు నగరంలో నివాసం వుంటున్న తెలుగుదేశం కార్యకర్త, మంత్రి నారా లోకేష్ అభిమాని శ్రీనివాసబాబు తమ అభిమాన నేత, మంత్రి నారాలోకేష్‌పై ఒక పార్టీకి చెందిన మహిళ సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకర మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మంత్రి నారా లోకేష్‌ను అప్రతిష్టపాలు చేసిందని బుధవారం వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ కృష్ణవేణిపై సిఆర్‌నెం.48/2025 అండర్ సెక్షన్ 196(1), 353(2), 352, 336(3), 336(4), బిఎన్ఎస్, 66-ఇఐటిఎ-2000-2008 కింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే కృష్ణవేణిని పోలీసులు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అరెస్టు చేసి ఆంధ్రకు తీసుకువచ్చి పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో కృష్ణవేణిని చిత్తూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచే అవకాశాలు వున్నాయి.

# మృతదేహం డోర్ డెలివరీ కేసులో ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావు

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య,అనంతరం అతని మృతదేహాన్ని డోర్‌డెలివరీ చేసిన కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసింది..ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు ప్రత్యేక న్యాయవాది సహకరిస్తారు. తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న కాకినాడకు చెందిన వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎంఎల్‌సీ అనంతబాబు హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు పోలీసుల దర్యాప్తుపై ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ న్యాయవాది హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తీవ్ర పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో గతంలో ఇదే కేసుపై న్యాయపోరాటం చేసిన ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



## లిక్కరు స్కాంలో ఎంపి మిధున్‌రెడ్డి విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏపీ సిట్ జారీ చేసిన నోటీసులపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టునుఆశ్రయించారు. మద్యం కుంభకోణంలో ఈ నెల18న విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు ఇచ్చింది. విచారణ సందర్భంగా న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది.విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది.లిక్కర్ స్కాంలో రేపు ఉదయం 11 గంటలకు మిథున్ రెడ్డి సిట్ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాల్సిందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం విజయవాడలోని సీపీ కార్యాలయంలోని ఏపీ సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని, దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర సమాచారం తమకు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**కార్పొరేషన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కడప నకాష్ వీధికి చెందిన సోను(23) జులాయి గా తిరిగేవాడు. ఇతనిపై గతంలో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిన్న పోలీసులు గంజాయి కేసులో సోను అదుపులోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. రాత్రి ఉన్నఫలంగా సోనుకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడికి రాగానే మృతి చెందాడు. కానీ సోను పోలీస్ స్టేషన్ లోని బాత్రూంలో తన చొక్కాతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కానీ పోలీసులు ఆ విషయాన్ని ధ్రువీకరించలేదు. మృతుడి తల్లి మాత్రం తన కుమారుడు కడుపు నొప్పితోనే చనిపోయాడని మీడియాకు వెల్లడించారు.

ఆత్మహత్య చేసుకున్నాడా లేదా కడుపునొప్పితో మృతి చెందాడు అనేది తెలియ రావడం లేదు. పోలీసులు మాత్రం

ఏ విషయాన్ని స్పష్టం చేయడం లేదు.

# సిట్ దర్యాప్తుతో బట్టబయలు కానున్న వైఎస్ఆర్సీ బండారం

### -ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే టిటిడి గోశాల ఆవుల మరణం అంటూ డ్రామాలు
### -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తాము చేసిన తప్పుల కర్మ వెంటాడుతుందని, వారు అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అవకతవకల బండారం సిట్ దర్యాప్తుతో బట్టబయలవుతుందనే భయంతో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు టిటిడి గోశాలలో ఆవులు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మరణించినట్లు భూమన అసత్య ప్రచారాలు చేయటం మొదలు పెట్టారని, దీని వెనుక వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్ర ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శరపరంపరగా ధ్వజమెత్తారు. రఘురామ్ గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి, అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని యుక్తులు పన్నుతున్నారని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి చౌకబారు ఎత్తులు చెల్లనేరవని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి దేవుడి మీద నమ్మకం లేదని, ఇలాంటి వ్యక్తిని జగన్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ చేయటం వలన అక్కడ మాఫియా తరహాలో దేవుడి సొమ్ము దోపిడీ జరిగిందని ఆరోపించారు. టిటిడిలో 35 మంది బోర్డు సభ్యులను జగన్ నియమిస్తే హైకోర్టు కొట్టివేసిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. ఇంట్లో బైబుల్ చదువుతానంటూ తాను క్రిష్టియానిటీ అనే విషయాన్ని తానే వెల్లడించి, ఆలయ ప్రతిష్టను భంగ పర్చేందుకు కనీసం డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా తిరుమలకు వచ్చి భక్తి నటించిన విషయం ప్రజలంతా గమనించారన్నారు. తిరుమలలో నెయ్యి కొనుగోళ్ళలో అవినీతి, ప్రసాదాల కల్తీ, గోశాల ఆవులకు కాలం చెల్లిన మందులు వాడటం, హరినాథరెడ్డి విజిలెన్స్ వారిని గోశాలకు రానివ్వకుండా అడ్డుకోవటం వంటి దుర్మార్గాల గురించి అందరికీ తెలిసిపోయిందన్నారు. తిరుమల శ్రీవారి పట్ల అనుచితంగా,

అవినీతిగా, అక్రమంగా ప్రవర్తించేవారికి ఎలాంటి దుర్గతి పడుతుందో చరిత్ర చెబుతోందని హెచ్చరించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గింజుపల్లి రమేష్, తాళ్ళూరి వెంకటేశ్వర్లు,

అమ్మనబోయిన రాణి, సంకా వెంకట్రావు, సంకా భాస్కర్, ఇన్నమూరి రాజు, షేక్ అన్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా పేద పిల్లల ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లల ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2025- 26 విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత గ్రామ సచివాలయం, మండల విద్యావనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి మే 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఇతర విషయాల కోసం సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చని, అదే విధంగా టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు నమోదు చేయాలని ఆదేశించారు.

# లోయలో పడి దగ్ధమైన కారు - ఇద్దరికి గాయాలు

**సంగం ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సంగం - కోరిమెర్ల రహదారిలో మలువు వద్ద కారు అదుపు తప్పి లోయలపడి మంటలు చెలరేగాయి.



కలిగిరి నుండి నెల్లూరు వెళుతున్న అదుపుతప్పి మలువు వద్ద కల్వర్టును ఢీకొని లోయలో పడి పోయింది. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. కారులో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న కొందరు కారులో ఉన్న వారిని బయటకు తీశారు. ఇద్దరు వ్యక్తులకు మాత్రం తీవ్రగాయాలు అయ్యాయి.

వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాలైన వారు నెల్లూరుకి చెందిన క్రాంతికుమార్,అజయ్,జష్వంత్ రేవంత్‌గా గుర్తించారు.సంఘటనా స్థలాన్ని సిఐ వేమారెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ల్యాండ్ బ్యాంక్‌కోసం ఇదో ఎత్తుగడ

### తుళ్లూరు బిజెపి నాయకులు మార్తా రవి

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** అమరావతిలో మౌలికవసతులు కల్పించి రైతుల ప్లాట్లు ఆబివృద్ధి చేసి తర్వాత ప్రభుత్వం ఆలోచించి ముందుకు వెళ్లాలని బిజేపి నాయకులు మార్తా రవి అన్నారు.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ప్రకటనలతో రైతులు గందరగోళంలో ఉన్నారన్నారు.

ఇప్పటికే మూడు మండలాల పరిధిలో 33,000వేల ఎకరాలు భూ సమీకరణ ద్వారా తీసుకొని పది సంవత్సరాలు గడిచిందని ఇంతవరకు ప్లాట్లో అభివృద్ధి గానీ మౌలిక వసతులు గానీ కల్పించలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వ ం తీ ళ్ల 40,000వేల ఎకరాలు భూ సమీకరణ లేదా భూ సేకరణ ద్వారా సేకరించే ఆలోచన చేస్తావుండటం సమంజసం కాదన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



## ప్రైవేటు వైద్య కళాశాలలకు డీమ్డ్ హోదా ఇవ్వడం కుదరదు

### వైద్య ఆరోగ్య శాఖ

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలలను డీమ్డ్ హోదా ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు దరఖాస్తు చేసిన వైద్యకళాశాలల యాజమాన్యాలకు ఎన్వోసీ ఇవ్వడం సాధ్యంకాదని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేస్తూ లేఖలు పంపింది. డీమ్డ్ హోదా ఇస్తే ఫీజులు చెల్లించే స్థోమత లేని వారు తీవ్రంగా నష్టపోతారని వైద్య ఆరోగ్యశాఖ వ్యక్తం చేసిన అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభవించింది. రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లో కొన్ని డీమ్డ్ హోదా కల్పించాలని కోరుతూ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం.


వార్త

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.

న-డబ్ల్యు ఎమర్సన్

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నామని,ఒకపక్క నేతలు గొప్ప చెప్పుకుంటున్నా మరోకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిజన పుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి అనేక మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది మన్యం బాలలు రేచీకటి, గ్లాకోమా, కేటరాక్ట్, విటమిన్ ఏ లోపంతో అంధులుగా మారడమేకాక అనేక రోగాలబారిన పడుతున్నట్లు తెలుస్తున్నది. అన్నిరోగాల మాట అటుంచి సర్వేంద్రియాల్లో కళ్ల అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయిఅంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరి స్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్య్రం వచ్చిఏడున్నర దశాబ్దాలు దాటినా ఇంకా అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలకు గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడం లేదనేది కాదనలేని వాస్తవం.వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు (ఐటిడిఏ) చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి.బస్సు ఎక్కని వారేకాదు కనీసం ఈనాటి వరకు బస్సును చూడనివారెందరో ఉన్నారు. ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన గ్రామాలకు రోడ్లు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వయంగా ఆయా గిరిజన ప్రాంతాల్లో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తూ అదే సమయంలో అన్నింటికంటే ముఖ్యంగా రోడ్లు వేయించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికీ వేలాదిగిరిజన గ్రామాల్లో కనీస ఆరోగ్యవసతి అటుంచి అది పొందేందుకు మైళ్ల దూరం కాలినడక కన పోవాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఉన్నాయి. గర్భిణీ స్త్రీలను, ప్రాణాపాయంలో ఉన్న రోగులను డోలె కట్టి కిలోమీటర్ల కొద్దీ మోసుకుపోవాల్సిన దురదృష్టపు పరిస్థితుల్లో గిరిజన గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వైద్యంవిషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. ఎండాకాలంలో నీరులేక ఎక్కడో చెలమల నుండో లేక రాళ్లమధ్యలో ఆగిఉన్న నీటిపైనే వారు ఆధారపడాల్సి వస్తున్నది. అందుకోసం మైళ్లకొద్దీ నడవాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇక ఈ ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్త నీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం, వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా గిరిజన సంక్షేమం గూర్చి చెప్తున్న మాటలకు, ఆచరణలో చేస్తున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో ప్రధానంగా రహదారి వైద్యం, విద్య విషయంలో నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమానికే అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. కోట్లాది రూపాయలు ఇతర ప్రాంతాల కార్యక్రమాలకు మరలించే కార్యక్రమం నిరాటంకంగా జరిగింది. దీనిని గుర్తించిన ఆనాటి పాలకులు 1970లో సాంఘిక సంక్షేమ శాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీంరావు తొలి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసును అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏల ఏర్పాట్లకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా ఆనాటి నుంచి వందలాది కోట్లు ఖర్చు పెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. భవనాలను నిర్మిస్తున్నారు. కానీ డాక్టర్లను కింది స్థాయి ఉద్యోగులను నియమిస్తున్నా వారిని అక్కడికి పంపి గిరిజనులకు అందుబాటులో ఉంచడంలో సఫలీకృతం కాలేకపోతున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో గిరిజనులకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకాలు సన్నగిల్లిపోతున్నాయి. సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక విశ్వాసంసన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమేకాక అసువులు బాస్తున్న గిరిజనులు ఎందరో ఉన్నారు. సోకింది ఏ జబ్బో తెలియక నాటు వైద్యుల మందులతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ వచ్చీరాని వైద్యం తీవ్రప్రభావం చూపుతున్నది. ఓట్లకోసం ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు వేయడం మాని త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ప్రధానంగా విద్య, వైద్యం, రోడ్లువంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.



మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య గానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

అరిస్టాటిల్



శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.

స్వామి వివేకానంద


# సుప్రీం తీర్పు గవర్నర్లకు మార్గదర్శకం!

*ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్సలర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గ ఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు. అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా, గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది. గవర్నర్ హితుడిగా, స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయం వచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు.*



రావులపాటి సీతారాంరావు

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్రాలలో అధికారం లేనట్లయితే గవర్నర్ల పాత్ర ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రభుత్వాలకు ఇబ్బందికరంగా మారుతున్నది. చట్ట సభలలో ఆమోదించిన బిల్లులు, ఒకసారి గవర్నర్ తిప్పి పంపినా మళ్లీ ఆమోదింప చేసి పంపిన తర్వాత కూడా గవర్నర్ ఆఫీసులోనే ఉంచుకొని రాష్ట్రపతికి పంపటం సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. తమిళనాడు గవర్నర్ ఆర్.యన్. రవి విషయంలో ఈ సందర్భంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల సెంటర్- సేట్ సంబంధాల మీద ప్రభావం ఎక్కువగానే ఉంటుందని భావించక తప్పదు. ఫెడరల్ వ్యవస్థ మీద గణనీయమైన ఒత్తిడి ఫలితంగా సుప్రీం తీర్పు ఆ వ్యవస్థ సిద్ధాంతాలను కూడా ఈ తీర్పులో ఉటంకించక తప్పలేదు. సుప్రీం జడ్జిమెంటుపై కేంద్రం అప్పీలు కూడా చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుప్రీం కోర్టు తీర్పులో మూడు నెలల్లో ఆ బిల్లులను గవర్నర్ ఆమోదంతో తిరిగి రాకపోతే, అవి ఆమోదం పొందినట్లే అని స్పష్టంగా తేల్చిచెప్పింది. ఈ గడువును కేంద్రంలోని హోం శాఖ నిశితంగా పరిశీలిస్తున్నదని మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేంద్రం ఏదోవిధంగా గవర్నర్ అధికారాలను కాపాడేందుకు చర్యలు చేపట్టబోతున్నదని కొందరు అధికారుల భోగట్టా! తీర్పులోని లోపాలను కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తున్నది. అధికారులు ఒక అంశాన్ని పరిశీలనకు లేవనెత్తారు. రాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ఒక బిల్లుకు అనుమతి ఇవ్వకపోతే దాని గడువు ముగిసిపోయినట్లేనని విశ్లేషిస్తున్నారు. అయితే రాజ్యాంగంలోని 201లో ఈ నిర్దేశిత గడువు ప్రస్తావనలేదు. స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే 10 బిల్లులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి అసెంబ్లీ అధికారాలను చాటి చెప్పినట్లు విశ్లేషకులు న్యాయనిపుణులు భావిస్తున్నారు. కేరళ ప్రభుత్వం కూడా ఇలాంటి బిల్లులను చట్టాలుగా రూపొందింప చేసుకోవాలనే ప్రయత్నంలో ఉందని వార్తలు వెలువడుతున్నాయి. ఈ విషయం సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఒకఅంశం ప్రముఖంగా అందరి దృష్టిలోకి వచ్చింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోటానికి కాల పరిమితిని నిర్దిష్టంగా నిర్ధారించటం ఇదే మొదటిసారి. గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపే విషయంలో ఆర్టికల్ 201 తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరిస్తుంది. ఈ ఆర్టికల్ ఆ కాలపరిమితిని ప్రస్తావించలేదు. ఈ సందర్భంగా కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఒక చిత్రమైన వ్యాఖ్యను చేయడం గమనార్హం. జడ్జీల వద్ద పెండింగ్ కేసులకు జాప్యం ఉన్నట్లే గవర్నర్ల వద్ద కూడా జాప్యానికి కారణాలుంటాయని చెప్పారు. అదికూడా ఆలోచించాల్సిన విషయమే కదా అని న్యాయకోవిదులు భావిస్తున్నారు. అయితే జస్టిస్ జె.పి పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు ఒక విధంగా సెంటర్,స్టేట్ సంబంధాల విషయంలో స్పష్టత ఇచ్చినట్లయింది. ఫెడరల్ సూత్రాలు ప్రజాస్వామ్యాన్ని ఆచరించే దేశాలు విస్మరించకూడదన్న సూచన బలంగా వినిపించినట్లయింది. ఈ తీర్పుకు ఏవైనా అడ్డంకులు వచ్చి, తొలిగిపోతే పరిపాలనాపరంగా రాష్ట్రాలకు ముఖ్యంగా శాసనసభలు తీర్మానించిన బిల్లుల విషయాల్లో స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటు




రాజ్యాంగం రాష్ట్రాలకు ఇచ్చిందన్న మూలసూత్రాన్ని తీర్పు బలపరిచ్చినట్లయింది. గవర్నర్లు కూడా ఏ విధంగా వారి వారి రాజ్యాంగ విధులను నిర్వహించాలో తెలపటమే కాకుండా కొన్ని పరిమితులు అంతర్లీనంగా ఉన్నాయన్న రాజ్యాంగ సూత్రాన్ని నొక్కివక్కాణించినట్లయింది. బాధ్యతల నిర్వహణ పట్ల కూడా వారి స్పష్టతను ఎరుక పరిచిందని న్యాయనిపుణులు సంతోషపడుతున్నారు. గవర్నర్లకూ రాష్ట్రాలకూ, (ముఖ్యంగా కేంద్రంలో అధికారం లేకపోవటంతో) రాష్ట్రాలతో విభేదించి కేంద్ర ప్రభుత్వాన్ని అనుసరించి నడిచే గవర్నర్లకు వైస్‌ఛాన్సలర్ల ఎంపిక విషయం సమస్యల వలయంగా మారింది. వైస్ ఛాన్సలర్ల ఎంపిక నియామకాల అంశంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర పరిమితంగా ఉందని నమ్మి గవర్నర్లు ముందు ముందు జాగ్రత్తగా వ్యవహరించక తప్పదేమో! గవర్నర్లు యూనివర్సిటీల ఛాన్సలర్స్‌గా వ్యవహరిస్తారు కాబట్టి ప్రతిసారీ ఈసమస్య ప్రభుత్వాలనూ గవర్నర్లను ఇబ్బంది పెట్టున్నది. ప్రభుత్వాలు ప్రజల చేతఎన్నుకోబడ్డవి. కేవలం టిట్యులర్ హెడ్‌గా ఉన్న గవర్నర్లకు ఈ అధికారం పూర్తిగా రాజ్యాంగం దఖలు చేయలేదనే వాదన రాష్ట్ర ప్రభుత్వాలది.సమస్యకు జవాబు దొరకక ఇరుపక్షలూ 'ఇగో'తో తలపడుతున్నాయి. ప్రజలకు జవాబు దొరకని ప్రశ్నగా మారిపోయింది. సుప్రీంకోర్టులో దీనికి సంబంధించిన బిల్లుల నిలుపుదలను తమిళనాడు ప్రభుత్వం ఛాలెంజి చేయడంతో ఈ తీర్పు రావటం గమనించదగ్గ విషయమయింది. తమిళనాడులో గవర్నరు బదులుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వైస్‌ఛాన్స్‌లర్స్‌ను నియమించే అధికారాన్ని ఇచ్చే బిల్లును రియడాఫ్ట్ చేసిన తర్వాత కూడా గవర్నర్ రవి వీటిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్ణయం కోసం పంపటం వల్ల ఈ లిటిగేషన్ సుప్రీంకోర్టు దాకా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వెళ్లాల్సివచ్చింది. సుప్రీంకోర్టు, రాష్ట్రపతి అంగీకరించినట్లుగానే భావించాలి అని తీర్పు చెప్పటం కేంద్రానికి, రాష్ట్ర గవర్నర్‌కు శరాఘాతంలా తగిలింది. ఈ తీగడొంకను కదిల్చింది. గవర్నరు ఈ విధంగా చేయడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో తప్పుపట్టింది. సుప్రీం ఈ తీర్పులో వాడిన పదజాలం దాదాపు టిట్యులర్ హెడ్స్ పనితీరును జల్లెడ పట్టినట్లుగా ఉంది. రవి గవర్నర్‌గా రాజీనామా చేయతగ్గ తీర్పు ఇది. సహజ వాతావరణంలో పనిచేయడం అటు కేంద్రంలోని పెద్దలూ, రాష్ట్రాలలోని గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో వదిలిపెట్టారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన దేశంలో ప్రభావితం చేసే విధంగా ప్రవేశం ఇవ్వలేదు కానీ ఈ తీర్పువల్ల ఆర్టిఫిషియల్ వాతావరణంలో కేవలం పదవిని ఆధారం చేసుకొని పాలన ప్రతి వ్యవస్థా చేస్తున్నదన్నది మాత్రం పూర్తిగా తేటతెల్లమయింది. కేంద్రం తనను గవర్నర్‌గా చేసింది కాబట్టి రవి డి.యం.కె ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టటానికే ఈ బిల్లుల తతంగం నడిపారని యన్.డి.ఏ కూటమి ప్రతి పనిని తప్పుపట్టే వారు అనుకుంటున్నా. సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలతో కో ఆపరేటివ్ ఫెడరలిజం సూత్రాన్ని నమ్మేవారు ఏకీభవిస్తున్నారు. కేవలం గవర్నర్ రవిని మాత్రమే సుప్రీంకోర్టు తప్పుపట్టిందని అనుకోవడానికి వీలులేదు. ఇలాంటి బిల్లుల విషయంలో గవర్నర్లు ఏ విధంగా వ్యవహరించాలో సుప్రీంకోర్టు నిర్దేశించిందనే భావించాలి. స్క్రూటినీ పేరుతో రోజుల తరబడి బిల్లులను గవర్నర్లు ఉంచుకోవటం తగదని సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పింది. రాజ్‌భవన్లు పారదర్శకంగా జవాబుదారీగా వ్యవహరించాలన్న రాజ్యాంగ సూత్రాన్ని అత్యున్నత న్యాయ స్థానం వెలుగులోకి తెచ్చింది. ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్సలర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు.అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా,గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది.గవర్నర్ హితుడిగా,స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది.సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయంవచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు. ●

# వారసత్వ సంపదను కాపాడుకుందాం

బి.మధుపాళి

అంతర్జాతీయ మానవాళిని ఆకర్షిస్తున్న సహజ సిద్ధమైన లేదా మానవ నిర్మిత కట్టడాలు లేదా ప్రదేశాలను "వారసత్వ కట్టడాలు (హెరిటేజ్ స్ట్రక్చర్స్)" లేదా "స్మారక చిహ్నాలు (మాన్యుమెంట్స్)" లేదా" ప్రదేశాలు (సైట్స్)" అని పిలుస్తారు. అత్యంత పురాతన దేవాలయాల నుంచి అత్యద్భుత కట్టడాల వరకు అన్ని ప్రదేశాలు అనాదిగా మానవ నాగరికత చిహ్నాలుగా, గత వారసత్వ సంపద పునాదులుగా కొనసాగుతూనే ఉన్నాయి. వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు మానవ సమాజ మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, మానవాళి గత చరిత్రకు సాక్షాలుగా గంభీరంగా నిలబడి ఉన్నాయి. మన పునాదులను పటిష్టపరుచుకోవడం, వాటి భద్రతకు నడుం బిగించడం నేటి ఆలోచనాపరమైన మానవాళి కర్తవ్యం. మనం నివసిస్తున్న ప్రదేశానికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వాటిలో పురాతన కట్టడాలు,గత వైభవం కలిగిన దేవాలయాలు, అద్భుత సహజ ప్రకృతి ప్రదేశాలు, మనం సగర్వంగా చెప్పుకునే వారసత్వ కట్టడాలుఉంటాయి. మన వారసత్వ కట్టడాలు, ఆకర్షణీయ స్థలాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారడం, విపత్తులు/సంక్షోభాల విష వలయంలో చిక్కి విధ్వంసానికి గురికావడం జరుగుతున్న వేళ, మన వారసత్వ నిర్మాణాలను కాపాడుకోవాలనే సదుద్దేశంతో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్" సంస్థ చొరవతో పాటు యునెస్కో సౌజన్యంతో ప్రతి ఏటా 18 ఏప్రిల్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్)" లేదా ప్రపంచ వారసత్వ దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే)" పాటించుట 1983 నుంచి కొనసాగుతున్నది. వారసత్వ కట్టడాలు,ఇతర ప్రజాదరణ పొందిన కట్టడాలు తరతరాలుగా మానవాళి విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక ప్రశాంతతను, పర్యాటకాన్ని అందిస్తూనే ఉన్నాయి. వీటిని అపురూపంగా కాపాడుకో



వడం, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం, మన సాంస్కృతిక వైభవ చిహ్నాలను సంరక్షించుకోవడం, వాటిని జాతీయ గుర్తింపు కలిగిన కట్టడా లుగా నిలబెట్టడం మన కనీస కర్తవ్యమని గమనించాలి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ ఏర్పడి 60ఏండ్లు పూరితి అవుతున్న శుభగడియల్లో 2025 అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవ ఇతివృ త్తంగా విపత్తులు, సంక్షోభాలతో ప్రమాదంలో వారసత్వ కట్టడాలు 60 ఏండ్ల ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యు మెంట్స్ అండ్ సైట్స్ సంస్థ పకడ్బందీ కార్యాచరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి సహజ విపత్తులు, మానవ సాయుధ సంక్షోభాలు, వాతావరణ ప్రతికూల మార్పులతో మన వారసత్వ కట్టడాల ఉనికిప్రమాదపు అంచున నిలుస్తున్నవేళ ప్రభుత్వాలు, సంస్థ లు, వృత్తి నిపుణల కళాకారులు, పౌర సమాజం, యువత చేయిచేయి కలిపి మన గత ఘనచరిత్రను కాపాడుకోవడం విధిగా జరగాలి. ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదలు 1,092 ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 845 సాంస్కృతిక, 209సహజ,38 మిశ్రమ కట్టడాలు లేదా ప్రదేశాలున్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధిక వారసత్వ కట్టడాల్లో ఇటలీలో 54,చైనాలో53, స్పెయిన్‌లో 47,జర్మనీలో44, ఫ్రాన్స్‌లో 44, ఇండియాలో 43 ఉన్నాయి. 2024లో భారతంలో 43వ యునెస్కోగుర్తింపు పొందిన కట్టడంగా అస్సాంలోని మెయిడమ్ అహోం రాజవంపు కట్టడాల జాబితాలో చేరింది. మన దేశంలోని యునెస్కో గుర్తింపు పొందిన 43 కట్టడాల్లో ముఖ్యమైనవిగా అజంతా గుహలు, ఎల్లోరా గుహలు,ఆగ్రాకోట, తాజ్‌మహల్,కోణార్క్ సూర్య దేవాలయం, మహాబలిపురం, కాజిరంగా నేషనల్ పార్క్, ఖజురాహో స్మారక చిహ్నం, ఫతేపూర్ సిక్రీ,కుతుబ్ మినార్, ఢిల్లీఎర్రకోట,రామప్పదేవాలయం,శాంతినికేతన్‌లాంటివి ఉన్నాయి. మన పునాదులను కాపాడుకుంటూ, గత వైభవ చిహ్నాలనుంచి ప్రేరణ పొందుతూ,వాటి నుంచి విజ్ఞానాన్నిపొందుతూ, పర్యాటక ప్రదేశాలుగా తలచి మానసిక ప్రశాంతతను పొందుతూ బాధ్యతాయుతంగా కొనసాగుదాం.

# ప్రజావాక్కు



## గాయాలే తెలియని వైద్యులు ఉంటారా?

ఒక కేసు విచారణలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ గాయాలు ఎలా ఉంటాయో తనకు తెలియదని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది! గాయాలు ఎలాఉంటాయో తెలియకుండానే వైద్యురాలిగా ఎలా పట్టాపొందారు? ఎలా వైద్య సేవలు అందించారు? అసలు తెలియనప్పుడు అసలు గాయాలే లేవని సర్టిఫికెట్ ఎలాఇచ్చారు? తెలియకుండానే సంతకంపెట్టి ఎవరో సంతకం పెట్టమంటే పెట్టానుఅంటే చట్టం అంగీకరించదు కదా? అసలు ఆవిడ వైద్యురాలిగా కొనసాగడానికి అర్హత లేదని ఆవిడ చెప్పిన సమాధానాలు ధృవీకరిస్తున్నాయి. ఆవిడను వెంటనే ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించడమే కాకుండా వైద్యురాలిగా ఆవిడకు ఇచ్చిన పట్టా రద్దు చేయాలి! ఆవిడ ఇప్పటివరకు పొందిన వేతనం మొత్తం ప్రభుత్వం తిరిగి రాబట్టాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## నిపుణుల కమిటీ అవసరం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఏర్పడింది అనడం కంటె రాష్ట్రప్రభుత్వమే ఇలాంటిపరిస్థితిని సృష్టించింది అని చెప్పడమే సమంజసంగా ఉంటుంది. పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ఇవ్వటం సంప్రదాయం. సిఎం రాష్ట్రం దివాలా తీసింది అన్నరీతిలో మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానా నిల్ అని చెప్తున్నారు. ఆదాయ మంతా గతప్రభుత్వం చేసిన అప్పులకువడ్డీలు చెల్లించడానికే పోతోందని చెప్తున్నారు. రాష్ట్ర ఖజానా నిల్ అయితే ఉచిత పథకాలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## రైళ్ల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి గుంతకల్లు మార్గంలో పగటిపూట చాలా తక్కువసంఖ్యలో రైళ్లనడుస్తున్నాయి. ఈ మార్గంలో ఎక్కువ రైళ్లు నడపవలసిన అవసరం ఉంది. చాలా మంది తరచు తమ పనుల నిమిత్తం విజయవాడకు వెళుతూ ఉంటారు. కావున అధికరైళ్లు ఈమార్గంలో నడపాలి. అలాగే పగటిపూట విజయవాడ నుంచి గుంతకల్లుకు ఎక్కువ సంఖ్య రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## లీవ్‌యాప్‌లో లోపాలు సరిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు కొరకు లెర్నింగ్ ఎక్సెలెన్స్ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) పేరుతో కొత్తయాప్‌ను తీసుకొచ్చింది. గతప్రభుత్వం ఉపాధ్యాయులకు అనేక యాప్స్ ఇవ్వడం దానితో పెరిగిన పనిఒత్తిడిని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు ఆనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించగా ప్రస్తుత ప్రభుత్వం అన్నీ యాప్స్ ఒకే దానిలో పనిచేసేలా చేస్తామని కొత్తగా లీవ్‌యాప్‌ను తీసుకొచ్చింది. అయితే ఎలాంటి మార్పులు చేయకుండా ఒకే యాప్‌లో అనేక రకాల యాపులు పెట్టినందున ఉపాధ్యాయులపై ఉన్న పని ఒత్తిడిఏమాత్రం తగ్గలేదు.ఉపాధ్యాయులు తమపై ఉన్న యాప్ల భారం తగ్గించమని కోరుతుంటే, ఉన్న యాప్లను ఒకే యాప్‌లో ఉంచి పెద్ద మార్పు చేశామని ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు సబబు. లేటెస్ట్ వర్షన్ ఫోన్స్‌లో లీవ్‌యాప్ పనిచేయడం లేదని చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం లీవ్ యాప్‌లో లోపాలు సవరించాలి. యాప్ అన్నీ మొబైల్స్‌లో పని చేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఉపాధి హామీని కొనసాగించాలి

ఉపాధి హామీ పథకంలో భూమిఅభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగించాలి. ఈపనిని కొనసాగించడంవల్ల ఎక్కువ మందికి ఉపాధి హామీ పని దొరికే అవకాశం ఉంది. అంత మాత్రమే కాదు నిరూపయోగమైన భూమి సాగుయోగ్యముగా తయారు అవుతాయి. సాగు యోగ్యంగా తయారు అయిన తరువాత రైతులు భూమి లో పంటలు వేసుకుంటారు అటు తరవాత కూలీలకు కూడా పని దొరుకుతుంది. ఇంత బృహత్తరమైన పనిని చేయగలిగే పనుల జాబితా నుండి తీసివేయడం దుర్మార్గం.

-భారత అవినాష్, జనగామ

## ధారావాహికలను సెన్సార్ చేయాలి

ప్రస్తుతం టీ.వీల్లో అన్నిఛానల్స్‌లో ప్రసారమయ్యే ధారావాహికలలో ఎక్కువగా ఇతరులకు హాని కలిగించడం, వివాహేతర సంబంధాలు, తనకు కావాల్సింది దక్కించుకునేందుకు ఏమైనా చేయడం లాంటివి చూపిస్తున్నారు. కొన్నిసందర్భాల్లో హద్దులు మీరి అసభ్యకర దృశ్యాలు, అసభ్యకర దుస్తులు ధరిస్తున్న దృశ్యాలు ఎక్కువగా నేటియువతరంపై ప్రభావం పడవచ్చు. సినిమాలు మాదిరిగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన తర్వాతే టీ.వీల్లో ధారావాహికలు ప్రసార్జయ్యేలా చర్యలు తీసుకోవాలి.

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సర్వోదయ దార్శనికుడు 'ఆచార్య వినోబాభావే'



కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు అని ఒక మహాకవి పలికిన మాటలు ఆచార్య వినోబా భావే విషయంలో అక్షర సత్యాలు. ఎందుకంటే ఒక మనిషి తన ధృఢమైన సంకల్పంతో ఉక్కు మనిషిగా మారి తనను తానే సైన్యంగా చేసుకుని, ఎన్నో గాయాలతో, రుగ్మతలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారతీయ సమాజాన్ని సంస్కరించి చక్కదిద్దే భాధ్యతను తన భుజాలకెత్తుకున్నాడు. సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని, కొత్తగా ఏర్పాటైన రాజ్యాంగాన్ని, పరిపాలనా పరిస్థితులను ప్రజలు అప్పుడప్పుడే అర్థం చేసుకుంటున్న రోజులవి. మరో పక్క ఆంగ్లేయులు తమ స్వార్థం కోసం ప్రోత్సహించిన చిన్న చిన్న సామ్రాజ్యాలు, వాటిని ఏలుతున్న రాజులు ప్రభుత్వానికి, ప్రజలకి తలనొప్పిగా మారి ఉన్న అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వినోబా భావే అడుగులు తడబడలేదు. తాను స్వీకరించిన దృఢ సంకల్పం ముందు, తాను గురి పెట్టిన మహా లక్ష్యం ముందు ఇదేమి పెద్దవి కాదన్న విశ్వాసంతో "భూదాన్" అనే నినాదాన్ని పట్టుకుని, నిబ్బరంగా, నిరాడంబరంగా, ఒక్కడుగా సభ్య సమాజంలోకి తన అడుగులు ముందుకేశాడు ఆచార్య వినోభా భావే.. అదే భూదాన్ ఉద్యమానికి భారమైన. ఎంతో భాధ్యత కలిగిన మొట్ట మొదటి అడుగు. దక్షిణ భారత దేశంలోని మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులను, వాటి తీవ్రతను తన సహచర ఉద్యమ స్ఫూర్తిపరులకు వివరించి, అప్పటికి జరగవలసిన జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సును ఈ ప్రాంతంలోనే నిర్వహించి అక్కడి ప్రజలందరికీ దేశ అంతరంగిక భద్రతలో కీలకమైన శాంతి, సామరస్య విధానాలను వివరించాలని నిర్ణయించారు. 1951, ఏప్రిల్ 9, 10, 11 తేదీలలో హైదరాబాద్ శివారులోని శివరాంపల్లిలో జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దేశ నలు మూలల నుండి పలువురు ప్రముఖ గాంధేయ వాదులు, సర్వోదయ క్రియాశీలనాయకులు హాజరయ్యారు. ఈ సదస్సు చివరి రోజున తాను భారత దేశ వ్యాప్తంగా స్వచ్ఛంద భూదాన్ ఉధ్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు వినోబా భావే. అది కూడా ప్రజలు భూపోరాటానికి సిద్ధపడుతున్న తెలంగాణ ప్రాంతం నుండే... తొలి విడతగా శివరాంపల్లి నుండి మహారాష్ట్రలోని పౌనార్ వరకు తాను పాదయాత్ర చేస్తానని ఆయన ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆచార్య వినోబా తన సహచరులతో కలిసి ఏప్రిల్ 15న శివరాంపల్లి నుండి పాదయాత్రగా కదిలి గ్రామ గ్రామాలను సందర్శిస్తూ ఏప్రిల్ 17 రాత్రి వరకు అప్పటి నల్గొండ జిల్లాలోని పోచంపల్లి అనే ఒక గ్రామానికి చేరుకున్నారు. ఆరాత్రి ఆయన అక్కడే బస చేసేందుకు గ్రామ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆచార్య వినోబా భావే భావోద్వేగమైన ప్రసంగానికి మంత్రముగ్ధుడైన పోచంపల్లి జమీందార్ వెదిరే రామచంద్రారెడ్డి తక్షణమే స్పందించి, పోచంపల్లి గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు పంచడానికి 100 ఎకరాలభూమిని దానంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ దానం వెంటనే అమలులోకి వచ్చే విధముగా దాన పత్రాన్ని సిద్ధం చేసి వినోబా భావేకు అందించారు. ఇది భారత దేశంలోనే తొలి స్వచ్ఛంద భూదానంగా ప్రకటించబడింది. ఆయనను వినోబా భావే ఎంతగానో అభినందించి ఆ భూమిని తక్షణమే కుటుంబానికి 2 ఎకరాల చొప్పున అధికారుల సమక్షంలో ఆ గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు అప్పగించారు. 2014 తరువాత ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఇప్పటి వరకూ భూదాన్ యజ్ఞ బోర్డులనిర్మాణం జరగలేదు. అయితే 2023లో మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న అప్పటి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వ సేవా సంఘ్ సిఫారసు లేకుండా తమ పార్టీకి చెందిన ఒక వ్యక్తిని కేవలం ఛైర్మన్‌గా భూదాన్ యజ్ఞ బోర్డును నియమిస్తున్నట్లుగా ప్రత్యేక గెజిట్‌ను తీసుకొచ్చింది. ఆతర్వాత న్యాయస్థానం జోక్యంతో అది రద్దయ్యింది. అయినా వాటిని దక్కించుకోవడానికి అనేక విధాలుగా దొడ్డి దారుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ఈ భూములకు పూర్తి సంరక్షణ బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారి ఆగడాలకు అడ్డుకట్టలు లేకుండా పోతున్నాయి. కొంత శాతం భూములైతే ఇంకా దాతల వారసుల గుప్పిట్లోనే ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. సర్వ సేవా సంఘ్ భూదాన్ యజ్ఞ బోర్డు ద్వారా చట్ట ప్రకారంగా స్వచ్ఛందంగా ఎవరికైనా వితరణ చేయాలి, లేదా నిరుపేదల అవసరాల కోసం ప్రభుత్వం కోరితే సర్వ సేవా సంఘ్ అనుమతించాలి తప్ప 1965 "భూదాన్ - గ్రామదాన్" చట్టంలో మరే ఇతర మార్పులు చేయడానికి ఎలాంటి అవకాశం లేదు. ఇప్పటికైనా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విషయాన్ని గుర్తించి, ఒక మహోన్నత ఆశయంతో, ధృఢ సంకల్పంతో ఆచార్య వినోబా భావే యజ్ఞంగా భావించి కొనసాగించిన భూదాన్ ఉధ్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆయన గౌరవార్థం రెండు తెలుగు రాష్ట్రాలలో భూదాన్ యజ్ఞ బోర్డులు ఏర్పాటు చేసి ఇంకా మిగిలి ఉన్న భూములను నిరుపేద ప్రజలకు పంచేందుకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- ఎన్. రాంబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు

## డిసిసి నూతన కార్యవర్గం ఎంపిక

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**





ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ జాబితాను పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి ఆమోదించారు. ఆ ప్రకారం డిసిసి అధ్యక్షునిగా షేక్ సైదా, ఉపాధ్యక్షులుగా మెడబలిమి వెంకటేశ్వరరావు, షేక్ రసూల్, తాతా శ్రీనివాసరావు, గోరంట్ల కోటేశ్వరరావు, పివి రెడ్డి, తుమ్మల సుబ్బారావు, వేణు, సంజీవరెడ్డి, సుధాకర్, ప్రధాన కారదర్శులుగా పాలపర్తి విజేష్ రాజ్, భాస్కర్‌రెడ్డి, సుభాని, వెంకట నరసయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, పైనం మధు, పగడాల కుమారి, పిపి రెడ్డి, జాకబ్, రవూఫ్, మోషే, వెంకట రమణారెడ్డి, కార్యదర్శులుగా బాషా, సాయి, మరియమ్మ బాధ్యతలు నిర్వర్తిస్తారు.

## వైద్యసేవ లోపాలకు పరిహారం చెల్లించాలి

**- వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరం ఆదేశం**

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

వైద్య సేవ లోపాలకు పరిహారం చెల్లించాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరం ఆదేశించింది. వివరాల్లోకి వెళితే కందుకూరు మండలం వెంకటాద్రిపాలెంకు చెందిన మహిళ గర్భం దాల్చి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా స్కానింగ్ సూచించగా ఒంగోలులోని డయాగ్నస్టిక్ సెంటర్‌లో స్కాన్ చేయించుకోవడం జరిగింది. స్కాన్ సెంటర్‌లో నిర్లక్ష్యం వల్లనే కుడి మూత్ర పిండం లేని నవజాత శిశువుకు జన్మనిచ్చిందని తెలియడంతో లోప భూయిష్ట సేవలపై 2021లో జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరంలో ఫిర్యాదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన పిదప రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్ రూ.5 లక్షలు చొప్పున పరిహారంతో పాటు రూ.20వేలు కోర్టు ఖర్చులు చెల్లించాలని న్యాయమూర్తులు ఆదేశించారు.

## జనసేన నేతల సేవా కార్యక్రమం

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




ఉమ్మడి ప్రకాశం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు ఆంజనేయస్వామి గుడిలో పూజలు నిర్వహించి, చలివేంద్రం ఏర్పాటు చేసి, అన్న క్యాంటిన్‌లో అన్నదానం అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ, బొమ్మరిల్లు చిన్నారులకు స్కూల్ యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, జిల్లా కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, పార్టీ నేతలు బొందిల శ్రీదేవి, సుంకర కళ్యాణి, పల్లా ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వైద్యుల సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవం

***- అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా కృష్ణారావు, కోశాధికారిగా జానా శ్రీనివాస్ ఎంపిక***

**ఒంగోలు, ప్రభాతవార్త**



జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కమిటీ వారి సమక్షంలో పట్టణ కమిటీ ఏర్పాటు చేయడమైనది. పట్టణ కమిటీ అధ్యక్షులుగా పెళ్లూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పెండెం వెంకట కృష్ణారావు, కోశాధికారిగా జానా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ సమావేశానికి ఒంగోలు మండల ఏరియా నుండి 60 మంది పైగా సభ్యులు హాజరయ్యారు. ఈ ఎన్నికలకు సభ్యులుగా జిల్లా కమిటీ నుండి కార్యదర్శి శి. చంద్రశేఖర్, అధ్యక్షులు బట్టు బాలాజీ, ఉపాధ్యక్షులు సింగయ్య, ఉపాధ్యక్షులు ఇమాంసా, గౌరవ అధ్యక్షులు భాస్కర్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగరాజులు వ్యవహరించి పట్టణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎంకైన సభ్యులను జిల్లా కమిటీ నాయకులు, సభ్యులు పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ కమిటీ సంక్షేమానికి పూర్తిస్థాయిలో పనిచేసి, ఎల్లవేళల సభ్యులకు అందుబాటులో ఉంటామని, తమను ఎన్నుకున్న జిల్లా కమిటీ నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## 25 వేలు ఆర్థిక సహాయంచేసిన కమ్మసేవా సంఘం

***- భర్త మృతితో అనాధగా మారిన కుటుంబానికి అండగా నిలిచిన ప్రకాశం జిల్లా కమ్మ సేవా సంఘం***

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు మండలం గుడిమెళ్ళపాడు గ్రామానికి చెందిన పొడపాటి వెంకట కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెంకటకృష్ణమృతితో ఆ కుటుంబం అనాధగా మారింది. వారికి ఇద్దరు చిన్నపిల్లలు. భర్త మృతితో మానసికంగా ఆర్థికంగా కృంగిపోతున్న వెంకటకృష్ణ భార్యను వారి పిల్లల్ని చూసిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అండగా నిలబడింది. కనీసం ఇల్లు కూడా లేని వారి ఆర్థిక స్థితిపై మానవతా దృక్పథంతో స్పందించింది. వారికి కమ్మవారి సేవా సంఘం తరపున తక్షణ సాయం కింద 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండలం మురళీకృష్ణ మాట్లాడుతూ ఏ ఆధారం లేని పొడపాటి వెంకటకృష్ణ కుటుంబానికి అండగా కమ్మవారి సేవాసంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీనితోపాటు చిన్న పిల్లల విద్యకు పూర్తి బాధ్యత వహిస్తామని పేర్కొన్నారు. నిలువ నీడ కూడా లేని వారి కుటుంబానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు తో మాట్లాడి గృహ నిర్మాణానికి సహకరిస్తామని పేర్కొన్నారు. నిరుపేదలైన ఎంతోమంది అభాగ్యులకు అన్నార్తులకు కమ్మవారి సేవా సంఘం అండగా నిలుస్తుందని, ఇప్పటికీ ఎంతోమందికి ఆర్థికంగా సహాయం చేసి వారిని ఆదుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం కార్యదర్శి ఆలా హనుమంతరావు డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




సృష్టి ఆర్ట్ అకాడమి పెయింటింగ్ సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కళారంగంలో రాణించాలన్నారు. అకాడమి అధ్యక్షులు డాక్టర్ తిమ్మిరి రవీంద్ర మాట్లాడుతూ ఈ నెల 26 నుండి సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని, అవుట్ లైన్ డ్రాయింగ్ నుండి పెయింటింగ్ వరకు అన్ని అంశాలు నేర్పడం జరుగుతుందన్నారు. 36 రోజుల పాటు శిక్షణకు అన్ని వయస్సుల వారు అర్హులని, మరిన్ని వివరాలకై 8297090007 సెల్ నంబర్ సంప్రదించాలన్నారు.

## బొట్లగూడూరు పంచాయతీకి ట్రాక్టర్‌ను మంజూరు చేసిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెత్తను సేకరించేందుకు అవసరమైన ట్రాక్టర్‌ను ప్రభుత్వం మంజూరు చేయగా గురువారం నాడు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ట్రాక్టర్‌ను తోలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహనకు పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రత కలుగజేసే ఉద్దేశంతో ఎన్డీఏ ప్రభుత్వం ట్రాక్టర్ల ద్వారా చెత్తసేకరణ చేసేందుకు లక్షలాది రూపాయల వ్యయంతో ట్రాక్టర్‌ను సమకూర్చడం జరిగిందన్నారు. బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం బొంపెద్దుపాడు, రంగస్వామి పాకల, కొత్తపల్లి తదితర గ్రామాలకు ఈ ట్రాక్టర్ల వల్లఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డీ అరవిందరెడ్డి, బొట్లగూడూరు కార్యదర్శి కొమ్మాలపాటి కృష్ణమూర్తి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## శక్తి యాప్‌లపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన మిత్ర (వాట్సప్ గవర్నెన్స్) శక్తి యాప్‌లపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సా రియా, అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన మిత్ర శక్తి యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందిం చిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సా రియా, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డీపీఓ వెంకట నాయుడు, ఒంగోలు మున్సి పల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల అలుసు.. పల్లెల్లో గొలుసు

***- పట్టణాల్లో అనధికారిక సిట్టింగ్‌లు***
***- జోరుగా మద్యం విక్రయాలు***
***- బెల్టు షాపుల వివాదం గ్రూపులుగా విడిపోయి పొట్టుపొట్టుగా కొట్టుకున్న ఒకే పార్టీ నేతలు***

**ఒంగోలు, ప్రభాతవార్త**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత మద్యం విధానానికి స్వస్తి పలికి నూతన పాలసీని తీసుకువచ్చింది. జిల్లాలో కొంత మంది వ్యాపారులు నగరంతో పాటు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో వేళ పాళ లేకుండా దుకాణాలు నిర్వహించడంతో పాటు అనధికార సిట్టింగ్‌లు జరుగుతున్నాయి. మరో వైపు గ్రామంలో వేలం నిర్వహించి గొలుసు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 180 మద్యం దుకాణాలు ఉంటే 2వేలకు పైగా బెల్టు షాపులు ఉన్నాయి. ఈ దుకాణాలు పది నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రం నిర్వహించాలి. ప్రతి రోజు ఉదయం 6గంటల నుంచి తలుపులు తెరుస్తున్నారు. దుకాణాల వల్ల సిట్టింగ్‌లు ఏర్పాటు చేసుకుని అనుమతులు లేకుండా ఎక్కువ చోట్ల ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి 11గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఒక్కో క్వాటర్‌పై రూ.10 నుంచి రూ.20లు ఎక్కువగా అమ్ముతున్నారు. ఇక పట్టణాల్లో ఈ విధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు మద్యం అమ్ముతున్నారు. గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా ఉన్నట్లు సమాచారం. దీని వల్ల గ్రామాల్లో బెల్టు షాపుల వద్ద ధరలు పెరుగుతున్నాయి. కొత్త మద్యం పాలసీని తీసుకువచ్చింది ఏపీ ప్రభుత్వం కాగా బెల్టు షాపుల విషయంలో కఠినంగా వ్యవహారించలేకపోతుంది. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తామంటూ స్వయంగా ముఖ్యంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. అయినా కూడా జిల్లాలో బెల్టు షాపుల పుణ్యమా అంటూ గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు పెరిగిపోతున్నట్లు సమాచారం. బెల్టు షాపులు పెట్టుకునే విషయంలో ప్రకాశం జిల్లా యుర్రగొండపాలెం మిట్టపాలెం గ్రామంలో టీడీపీలోని రెండు గ్రూపులు పొట్టుపొట్టుగా రాళ్లతో కర్రలతో దాడులు చేసుకుని తలలు పగలగొట్టుకుని రక్తపు గాయాలతో యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతున్నారు. త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామంలో బెల్టు షాపుల విషయంలో టీడీపీలో రెండు వర్గాలు రాళ్లతో కర్రలతో దాడులు చేసుకుని పొట్టుపొట్టుగా తలలు పగిలి రక్తం కారేలా కొట్టుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలో బెల్టు షాపులు పెట్టుకుని మద్యం అమ్ముకునే విషయంలో యర్రగొండపాలెం టీడీపీ నేత మన్నె రవింద్ర వర్గంపై యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు వర్గం దాడి చేసి కొట్టారు. ఈ దాడిలో టీడీపీ నాయకుడు డాక్టర్ మన్నే రవీంద్ర భావమరిది తన భార్య మాధవితో పాటు ఆరు మందికి తీవ్రగాయాలు అయ్యాయి. టీడీపీ నాయకుడు మన్నే రవీంద్ర వర్గం కూడా ప్రతిదాడి చేయడంతో ఇన్‌ఛార్జీ ఎరిక్షన్‌బాబు వర్గంలోని ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మొత్తం 10 మంది టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని హుటాహుటీన యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు డాక్టర్ మన్నే రవీంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటీడీపీ కార్యకర్తలను పరామర్శించారు. బెల్టు షాపుల కోసం టీడీపీలోని రెండు వర్గాలు దాడులు చేసుకోవడంలో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇరు వర్గాల దాడితో ఎప్పుడు ఏం జరుగుతుందోనని మిట్టపాలెం గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం పోలీసులు గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. జిల్లాలో బెల్టు షాపులు పుణ్యమాఅంటూ అక్కడక్కడ గొడవలు జరుగుతున్నా అవి స్టేషన్ దాటి బయటకు రావడం లేదు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు అప్పుడప్పు జిల్లాలో పర్యటిస్తూ షాపులపై భారం వేయడం తప్ప వారు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. మద్యం షాపుల వద్దకు ఎక్సైజ్ అధికారులు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేస్తే వారికి ఎక్కడ మామూళ్లు ఇవ్వాల్సి వస్తుందోనని షాపుల యజమానులు భయపడుతున్నట్లు సమాచారం. ఒక్కోక్క బ్రాందికి 15నుంచి 20 బెల్టు షాపులు కేటాయించినట్లు సమాచారం. బ్రాంది షాపుల వద్ద నుంచి నెలసరి మామూళ్లు తీసుకుంటూ బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేయకుండా నిమ్మకునీరెత్తుతున్నారన్న ఆరోపణలు కనిపిస్తున్నాయి. కనిగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అయితే ఒక అధికారికి బారులలో బ్రాంది షాపులలో వాటా ఉన్నట్లు సమాచారం. ఆ అధికారి చెప్పిందే వేదం అన్న చందంగా తయారవుతుంది. ఉన్నతాధికారులకు ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు కూడా వినిపస్తున్నాయి. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా బెల్టు షాపులను నియంత్రించాల్సి న అవసరం ఎంతైనా ఉందని, లేకపోతే గ్రామాల్లో దాడులు, ప్రతికార దాడులు ఎక్కువ జరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నేతలు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి స్థానిక త్రోవగుంటలోని పొగాకు వేలం కేంద్రం-2 సందర్శించారు. వేలం జరుగుతున్న తీరు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం పొగాకు రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పొగాకు వేలం కేంద్రం వద్ద చాలా మంది రైతులు వారి కష్టాలు, అవసరాలు, పంటనష్టాలు గురించి తెలియ చేస్తూ గత సంవత్సరం 300 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం 280 వరకు మాత్రమే రేటు వచ్చిందని, అలాగే పంట సాగుకు పెట్టుబడి 3లక్షలు నుండి 5లక్షలు వరకు పెరిగిందని రైతులు కళ్యాణ్ చక్రవర్తికి తెలియచేశారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకుని బ్రెజిల్, జింబాబ్వే దేశాలలో పొగాకు ఉత్పత్తి పెరిగినందున ఆశించిన ధరలు రావడం లేదని, పొగాకు బోర్డు ఛైర్మన్, ఎంపిలతో మాట్లాడి



గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తానన్నారు. పొగాకు బోర్డ్ చైర్మన్ జి.యశ్వంత్, బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని బీజేపీ కూటమి సభ్యులు తరుపున కళ్యాణ్ చక్రవర్తి కోరారు. కార్యక్రమంలో వేలం కేంద్రం వైస్ ఛైర్మన్ బోడపాటి బ్రహ్మయ్య, బోర్డు సభ్యులు వరప్రసాద్, పొగాకు బోర్డు మెంబర్లు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శివారెడ్డి, శివాజీ, పి. సుబ్బారావు, రాయపాటి అజయ్, దండు శ్రీనివాస్, అమరసింహ, రాధాకృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## కనిగిరి అభివృద్ధి పథకాల ఆవిష్కరణ

**- ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పలుసంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం**

**కనిగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**





కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు రుణ ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లభిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళల ఆత్మ గౌరవం, స్వావలంబన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. అంతే కాక, కనిగిరిలో 2 ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నైపుణ్యాభివృద్ధి సాధించాలి. మూడు నెలల పాటు శిక్షణ లభిస్తుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో మంజూరైన 10 ట్రాక్టర్లను గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. గ్రామాలు చెత్త రహితంగా మారేందుకు ట్రాక్టర్లను సమర్థవంతంగా ఉయోగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్‌వీఎల్ హనుమంతరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, టీడీపీ నాయకులు నరసయ్య నాయుడు, గంగవరపు నాగిరెడ్డి, ఇతర స్థానిక నాయకులు, మహిళలు, లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు.

## బండ్లమూడి పిహెచ్‌సి ఎదుట నిరసన

**చీమకుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

చీమకుర్తి మండలం బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బండ్లమూడి పి హెచ్ సి మెడికల్ అధికారికి వారు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేసారు. అందులో ముఖ్యంగా యన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగులతో సమానంగా సిహెచ్‌ఓలకు కూడా 23 హైక్ అందించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఆరు సంవత్సరాలు పూర్తయిన సిఎచ్ఓ లను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈపీఎఫ్ పునరుద్ధరణ ఫిక్స్ పే చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి ఇటువంటి న్యాయమైన న్యాయమైన డిమాండ్లు వెంటనే పూర్తిచేసి గవర్నమెంట్‌లో ఉండి గవర్నమెంట్ కోసం పనిచేసే ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని శాంతియుతంగా విన్నవించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, చిత్రవర్మ, కిరణ్, షాలెం, నిర్మల, బాల విమల, దీప్తి, అనూష, గ్రేస్, భాగ్య లక్ష్మీ, శ్రావణి, సుదీప్త తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కలనెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

***- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా***

**ఒంగోలు, ప్రభాతవార్త**






పేదవాని సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందచేస్తున్నందున ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్ధేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సా రియా, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సా రియా, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి జూన్ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల గృహాలకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మే 31వ తేదీ నాటికి జిల్లా వ్యాప్తంగా 8వేల 839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కేవలం 2686 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యిందని, ఇంకను 6153 ఇళ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది. కావున ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్ధేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్ధులకు అందించే అదనపు ఆర్థిక సహాయంపై, ప్రభ్వుం ఉచితంగా అందించే ఇసుక, రాయితీపై అందించే సిమెంట్, నిర్మాణ సామాగ్రి తదితర విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కలిగించి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్ధేశించిన సమయంలో లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రూఫ్ లెవల్‌లో 1695, రూఫ్ కాస్ట్‌లో 548 ఇల్లు ఉన్నాయని, పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే పనులకు సంబంధించిన బిల్లుల ఆప్‌లోడింగ్, జియోట్యాగింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జన్‌మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నాల్గవ రోజున బాలికల పాఠశాలలో అగ్రిమాపక వారోత్సవాలు

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**



అగ్నిమాపక వారోత్సవాల భాగంగా గురువారం నాల్గవ రోజున ప్రభుత్వ బాలికల పాఠశాలలో భద్రత విషయాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక సిబ్బంది నిర్వహించారు. ఈ పాఠశాలలో విద్యార్థినీలకు ప్రత్యేకఅవగాహన కలిగించడంతోపాటు కరపత్రాలను ఆశాఖ అధికారులు అటు ఉపాధ్యాయులకు , ఇటు విద్యార్థినీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ జి. వెంకటరావు, పి. చంద్రశేఖర్, రమణయ్య, కోటేశ్వరరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ బిల్లుతో 59 ఎస్‌సి కులాలకు ప్రయోజనం

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**



ఎపి ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబునాయుడు తన క్యాబినెట్ సమావేశంలో అమోదం తెలిపిన వర్గీకరణ ఆమోద బిల్లుతో ఎస్‌సిలలోని 59 కులాలకు న్యాయం జరుగుతుందని, అద్దంకి నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో స్థానిక పోతురాజు గండిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆ విభాగ నేతలు పేర్కొన్నారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎస్.సి. సెల్ నేతలు, వలపర్ల సుబ్బారావు, మందా నాగేశ్వరరావు, వెల్పుల అబ్రహం, కత్తి ఆశోక్, ఎంజె స్టాలిన్, పూనూరి నేహేమియా, పసుమర్తి సామ్యూయేలు, పసుమర్తి కోటయ్య, పూనూరి నరేంద్ర తదితరులు పాల్గొన్ని క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్మిక హక్కులను కాలరాసే కోడ్‌లను రద్దు చేయాలి

**- మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె - మే 5న నిరసన దినం**

**- మేడేని ఘనంగా నిర్వహించాలి - ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ**

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**




కార్మికుల హక్కులను కాలరాసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. వెంకట సుబ్బయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అద్దంకి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం ఎఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అమలు అవుతున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. కారి ్మకుల హక్కుల సాధన కోసం మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు, ఆయన తెలిపారు. ఈ సమ్మెలో 40కోట్ల మంది కార్మిక వర్గం పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మెకు అన్నీ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కార్మిక వర్గాలు, సంపూర్ణ మద్దతు ప్రకటించాయని అన్నారు. ప్రభుత్వాలు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు డిల్లీ సరిహద్దులలో రైతాంగం నిర్వహించిన ఉద్యమం తరహాలో కార్మిక ఉద్యమమం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్స్‌కు సంబంధించి వేతన సవరణ చేయక పోవడాన్ని నిరసిస్తూ మే 5న ఎఐటియుసి నిరసన దినం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మే 1వ తేదిన మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడ వాడలా జెండా ఎగురవేసి మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బాపట్ల జిల్లా అధ్యక్షులు బత్తుల సామ్యూల్, జెలలితమ్మ, వాణిశ్రీ, సింగరకొండ, ఎస్.శ్రీనివాసరావు, కెఎల్‌డి ప్రసాద్, డి.నాగేశ్వరరావు, ఎస్‌కె ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వివేక్‌కు అభినందన కార్యక్రమం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని వల్లాపల్లి ఎంపీయూపీ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి మందా వివేక్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడు. హోలెల్ మ్యూజిక్ స్కూల్ తరుపున నిర్వహించిన బృందం సంగీతంలో గిన్నిస్ వరల్డ్ ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా వల్లాపల్లిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు చిన్నారి వివేక్‌ను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కాకాని రమేష్ మాట్లాడుతూ చిన్నతనంలో ఇంతటి ఘనత సాధించిన వివేక్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ స్లాబుల లారీ స్వాధీనం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



కొత్త సీసాలో పాత సారా నానుడిని నిజం చేస్తుంది గ్రానైట్ స్లాబుల అక్రమ రవాణా పార్టీలు మారతాయి. ప్రభుత్వాలు మారతాయి. అధికారులు మారతారు. మాములు సంఖ్య మారుతుంది. కానీ అనుమతి లేని గ్రానైట్ స్లాముల అక్రమ రవాణా, గ్రానైట్ ముడి రాయి అక్రమ రవాణాకు మాత్రం ఆపేవాడు ఉండడు. ఇదేమని అడిగేవాడు అసలే ఉండడు. అప్పుడప్పుడు కంటి తడుపు చర్యగా మేమున్నామంటూ గుర్తు చేస్తూ ఏదో ఒక లారీపై కేసులు నమోదు చేస్తుంటారు. గురువారం ఉదయం మల్లాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ స్లాబుల లారీని మైనింగ్ ఏడి రామచంద్ర బృందం స్వాధీనం చేసుకుంది. లెక్కలు తేల్చాలంటూ స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇలాంటి కంటి తడుపు దాడులు మినహా లెక్క లేకుండా హద్దులు దాటిపోతున్న అక్రమ రవాణాను అడ్డుకునే వారు ఎవరు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేవారు లేదా, ఒ వైపు ప్రభుత్వం అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం మోపుతామంటూ ప్రతి సమావేశంలోనూ వల్లే వేస్తున్న ప్రభుత్వ నినాదాన్ని అమలు పరిచే అధికారులే కరువయ్యారు. ఫలితంగా కొండలు స్థానంలో గుంతలు ఏర్పడుతున్న ప్రభుత్వ ఖజానాలోకి ఒక్క రూపాయి కూడా అదనపు ఆదాయం జమ కాదు. ఇదేం లెక్క మరి అధికారులకే తెలియాలి. అక్రమంగా తరలిపోతున్న సంపదను ఐదు శాఖల అధికారులను కూటమిగా చేసి అడ్డుకుంటామంటూ ప్రభుత్వం ప్రత్యేకమైన జీవోలు కూడా జీర చేసింది. కానీ అవి అమలుకు నోచుకునేది ఎప్పుడు, ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరేది ఎప్పుడు అక్రమ రవాణాను ఆపడం ఎప్పటికి ఒక ప్రశ్నార్ధకంగానే మిగిలిపోతుందేమో.

## పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు

**పొన్నలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు అధ్యక్షతన రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప ఉపాధ్యాయుడు రాజనీతిజ్ఞుడు తత్వవేత్త, పండితుడు, ఆయన భారతీయ విద్యా రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. తన ఆలోచనలు నేటి తరానికి ప్రభావితం చేస్తూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ చిరంజీవి సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి వామి దగ్ధం


**వెలిగండ్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని కొటాపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రైతు కొండు వెంకటేశ్వరరెడ్డికి చెందిన వరిగడ్డి వామి షాక్ సర్క్యూట్ వలన నిప్పు రవ్వలు రాలిపడి మంటలు వ్యాపించడంతో వరిగడ్డి వామి దగ్ధమైంది. సంఘటన కొటాలపల్లి గ్రామంలో గురువారం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అర్పిన, అప్పటికే పూర్తిగా దగ్ధమైపోయిందని బాధితుడు తెలిపాడు. కొండు వెంకటేశ్వరరెడ్డి వివరాల ప్రకారం గడ్డి వామి పూర్తిగా దగ్ధమైపోయిందని, రూ.50వేలు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని ఆయన కోరారు.

## భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని గుంటుపల్లి, కొప్పెరపాడు, గొర్రెపాలడు గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వేని మరింత వేగవంతం చేయాలని తహశీల్దార్ రవినాయక్ అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన వీఆర్వోలు, పంచాయతీ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల లేఅవుట్లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి రీ సర్వే పూర్తి చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం వలన 59 ఎస్సీ కులాలకు ప్రయోజనం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



పట్టణంలోని పోతురాజు గండిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ ఎస్సీ విభాగం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి వర్గ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపిన ఎస్సీల్లో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయం జరగాలని ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి వానిలో గ్రూపు వన్‌లో రెల్లి, 12 ఉప కులాలకు 1 శాతం, గ్రూపు 2 లో మాదిగ , 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూపు 3 లో మాల, 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లను అమలు చేసింది. ఈ రిజర్వేషన్లు త్వరలో విడుదల చేస్తున్న మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల నుండే అమలు జరిగేలా ఆంధ్ర రాష్ట్రంలో ఆర్డినెన్స్ తీసుకురావడం టీడీపీ ఎస్సీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో వర్గీకరణ సాధ్యమైందని దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో జరిగిందని, సమాజంలో అన్యాయానికి గురికాబడిన అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలకు న్యాయం చేసే దానిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గొట్టిపాటి రవికుమార్‌లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు .ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కత్తి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల నాగేశ్వరరావు, కొరిశపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా నాగేశ్వరరావు, బల్లికురవ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల అబ్రహం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎంజే స్టాలిన్, పూనూరి నెహేమియా, అద్దంకి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుమర్తి సామ్యూల్ గోల రాజశేఖర్, పసుమర్తి కోటయ్య, పునూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ హంగులు, అనుమతులతో 'ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూలు'

**- ఒకటి నుండి పదవతరగతి వరకు ఇంగ్లీషు మీడియం బోదనకు ప్రభుత్వ అనుమతి**

**- ఆకర్షిణీయమైన ఆట స్థలం - ఉత్తమమైన ప్రమాణాలతో విద్యా బోధన - యశోద శివారెడ్డి**

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్ర మైన సంతమాగులూరులో విద్యా సంస్థకు కావలసిన సంపూర్ణ హంగులు, అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో 'ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూలు' నూతనంగా ప్రారంభిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి మరియు కరస్పాడెంట్ యశోద శివారెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ పాఠశాల ప్రత్యేకతలను యశోద శివారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తమకు విద్యా సంస్థల నిర్వహణలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉందన్నారు. సాంకేతి విజ్ఞానం ఎప్పటి కప్పుడు అదునాతన ఒరవడి లో దూసుకు పోతున్న నేటి సమాజానికి కావలసిన విద్యాప్రామాణికాలు, విద్యార్థుల మానసిక వత్తిడి తగ్గించేందుకు ఆహ్లాదకరమైన క్రీడా మైదానం, ప్రంచం నేడు ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ వైపు దూసుకు పోతున్న నేపద్యంలో విద్యార్థులు సరళీకృత విధానంలో అంతరా ్జతీయ ప్రమాణాలను అంది పుచ్చుకునే విధంగా ప్రణాళికా బద్దంగా తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ప్రతి తరగతి బోదించే ఉపాద్యాయులు బోధనా అర్హత గతిగిన ఉన్న తశ్రేణి విద్యావంతులను నియమించడ జరిగిందన్నారు. తాము గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఖర్చులో ఉన్నత శ్రేణి విద్యాబోధన అందిస్తామనిఈ సదావకాశాన్ని బాల బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రు ప్రకటనలను చూసి తమ బిడ్డలను పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోకుండా తమ విద్యాసంస్థలను సందర్శించి తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ పలనాటి రాజేశ్వరి బోదనా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్కులు ముఖ్యం కాదు - లక్ష్యంపై దృష్టి పెట్టాలి

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్కులు ముఖ్యంకాదని వారిని వారి భావి ఉన్నత లక్ష్యంపై దృష్టి పెట్టా ్టలా చైతన్య పరయాలని రాష్ట్ర సమగ్ర శిక్ష కేజీబీవీ డైరెక్టర్ దేవానందరెడ్డి అన్నారు. ఏల్చూరుకస్తూరిబా బాలికల విద్యాలయాన్ని గురువారం రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ నేడు ప్రవేటు విద్యా సంస్థలు విద్యార్థులను మానసిక వత్తిళ్లకు గురిచేసిన మార్కులే ప్రామాణికంగా ప్రకటనలు గుప్పిస్తున్నారని కాని బాల బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ప్రాధమికంగా మార్కులు ఏమాత్రం ప్రామాణికం కావన్నారు. అయితే ప్రాధమిక స్థాయి నుండే వారు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ప్రణాళికా బద్దంగా విద్యాభ్యాసం యేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఎంయూ కోఆర్డినేటర్ జోన్-3 కే.పీ వెంకటసుబ్బయ్య, జోన్ -1 కోఆర్డినేటర్ ఎం.ఎస్ కరియప్ప కైన్సిలర్లు ఇందిరా ప్రియదర్శిని ,ఉమాదేవి, విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి డి.దినేష్‌కుమార్, జీసీడీఓ చారులత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సీహెచ్‌ఓలు నిరసన

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయుష్మాన్‌ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ అధికారులు కోరారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం సమయంలో శాంతియుతంగా ప్లే కార్డులు చేత పట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఆయుష్మాన్ మందిర్ కమ్యూనిటీ అధికారులుగా పని చేస్తున్నామని జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో ఎన్‌హెచ్ 23 శాతం వేతన సవరణ ఇచ్చారు. మాకు ఇవ్వకపోగా ఉద్యోగులందరికి ప్రతి నెల ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలలో కూడా జాప్యం చేయటం ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్‌హెచ్‌ఓ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ ఇవ్వాలని, పని ఆధారిత ప్రోత్సహకాలను క్రమబద్దీకరించాలని, ఈపీఎఫ్‌ఓ పునరుద్దరించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుండి పీహెచ్‌ఓలకు మినహాయింపు ఇవ్వాలని వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.బాబురావు, పి.కొండలరావు, ఎం.నగేష్, ఎం.ప్రసన్న, దుర్గ కీర్తన, పద్మ, రెబ్కాలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుని ఆచూకీ కనుగొన్న పోలీసులు

**- తల్లిదండ్రులకు అప్పగింత - శభాష్ అంటున్న ప్రజలు**

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




పెద్దదోర్నాల సుందరయ్య కాలనీకి చెందిన ఆరేళ్ల మూగ, చెవిటి వెంకటేశ్వర్లు అనే వికలాంగ బాలుడు గురువారం ఉదయం దోర్నాలలో తప్పిపోయాడు. బాలుడి ఆచూకీ కోసం తల్లిదండ్రులు తిరిగి తిరిగి పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించాడు. సమాచారం అందుకున్న ఎస్సై వి.మహేష్ సిబ్బందిని అప్రమత్తం చేశాడు. ఏఎస్సై రమణారెడ్డి, కానిస్టేబుల్స్ దాసరి శ్రీనివాస్, అంకిరెడ్డి, రంగ ప్రవేశం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీల సాంకేతిక సహాయంతో బాలుడు సంచరిస్తున్న బస్టాండ్ ప్రాంతాన్ని గుర్తించారు. బాలుని స్వాధీనం చేసుకుని తండ్రిని పోలీసు స్టేషన్‌కు పిలిచి తప్పిపోయిన బాలుడిని తండ్రికి అప్పగించారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే పోలీసులు తప్పిపోయిన బాలుడిని కనుగొనటంతో శభాష్ పోలీసు అని ప్రజలు అంటున్నారు.

## ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే సమాచారం అందివ్వాలి

**- సిఐ సుబ్బారావు**

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 17 ,ప్రభాతవార్త**




ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఏరియాలో సంచరిస్తుంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మార్కాపురం పట్టణం మరియు చుట్టుప్రక్కల గ్రామాల వారికి పట్టణ సిఐ సుబ్బారావు గురువారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. సిఐ సుబ్బారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఒక గ్యాంగ్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు మరియు విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని సమాచరం ఉన్నందున, ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్ళకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు, మార్కాపురం పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిఘా ఉంచి వీలైతే లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ కెమెరాను అమర్చడం జరుగుతుందని తెలిపారు. కావున సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోవాలని మార్కాపురం పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు. పైన తెలిపిన విధంగా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే మార్కాపురం పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రేస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా వెంకటకుమారి

**రాచర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



భారతజాతీయ కాంగ్రేస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా రాచర్ల మండలం చిన్నగానిపల్లి గ్రామానికి చెందిన పగడాల వెంకట కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకత్వం నుండి శుక్రవారం ఆమెకు సమాచారం అందిందని గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి తెలిపారు. గత 35సంవత్సరాల నుండి తాము కాంగ్రేస్ పార్టీలో ఉంటూ సేవలందిసునతన్నామని తమ సేవలను గుర్తించిన కాంగ్రేస్ పార్టీ వెంకట కుమారిని జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించిందని అన్నారు. మాజీ శాసనసభ్యులు పగడాల రామయ్య ఆశీస్సులతో తాము కాంగ్రేస్ పార్టీలో క్రియాశీలక రాజకీయ పాత్ర పోషిస్తున్నామని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్నామని పార్టీకి నాటి నుండి నేటి వరకు విధేయులుగా ఉంటున్నామని వారు తెలిపారు. తమను నమ్మి తమకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జాతీయ కాంగ్రేస్ పార్టీ జాతీయ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి, పార్టీ అధ్యక్షులు షేక్ సైదాలకు వారు అభినందనలు తెలియజేశారు.

## టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 17 ,ప్రభాతవార్త**




ప్రధానమంత్రి కౌశిల్ వికాస్ యోజన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ నేర్పబడునని స్కిల్ ట్రైనింగ్ సెంటర్ మార్కాపురం ఇన్చార్జి షేక్ ఫిరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిఎస్‌ఎస్‌డిసి, ఎన్‌ఏసి, సికల్ హబ్ మార్కాపురం పట్టణ పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం వారిచే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ మూడు నెలల వరకు నేర్పించబడునని, మహిళలకు కుట్టుమిషన్ ఉచిత శిక్షణ నేర్పించడంతోపాటు దృవీకరణ పత్రము ఇవ్వబడునన్నారు. ఓసి, ముస్లీమైనార్టీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉచితముగా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని మహిళలకు 15సంవత్సరాల నుండి 45సంవత్సరాల వరకు వారికి ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమం నేర్పించబడునన్నారు. శిక్షణ కాలం ముగిసిన తరువాత దృవీకరణ పత్రం కూడా ఇవ్వబడుతుందన్నారు. వివరాలకు 7013950097నెంబరును సంప్రదించాలని కోరారు.

## మండలంలో అకాల వర్షాలకు కుదేలైన అరటి రైతు

**గిద్దలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని బురుజుపల్లె గ్రామానికి చెందిన రైతు షేక్ మదార్ వలికి చెందిన అరటితోట ఇటీవల కురిసిన గాలివాన కారణంగా అరటితోట తీవ్రంగా నష్టపోయింది. అరటితోట అంతా పడిపోయి నేలమట్టమయింది. రైతు తాను అప్పులు చేసి పొలానికి పెట్టుబడి పెట్టి సాగు చేసిన అరటితోట గాలివాన కారణంగా నేలకూలడంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి రైతు పొలం దగ్గరకు వెళ్ళి సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. అలాగే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి రైతుకు న్యాయం జరిగేలా చేయాలని కోరారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వెంటనే స్పందించి గిద్దలూరు తహశిల్దార్‌కు, ఏఓలకు చెప్పి పొలం వద్దకు వెళ్ళి రైతుకు జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకొని రైతును అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## తాటిచెట్టుపై నుంచి క్రిందపడి వ్యక్తి మృతి

**గిద్దలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

తాటిచెట్టు పైనుంచి క్రింద పడటంతో వ్యక్తి తీవ్రగాయలపాలై మృతిచెందిన సంఘటన మండలంలోని దిగువమెట్ట గ్రామ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. దిగువమెట్ట గ్రామానికి చెందిన సిరివల్ల రామచంద్రుడు (42) తాటిచెట్లు ఎక్కి తాటినుంజలు కోస్తూ ఉండగా జారి క్రిందపడడంతో మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

## వై.చెర్లోపల్లి అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టిలపై ఎక్సైజ్ దాడులు

**- 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం - ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి హెచ్చరిక**

**- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలం వై.చెర్లోపల్లి అటవీ ప్రాంతంలో గురువారం నవోదయ 2.0 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది కలిసి నాటుసారా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టీలను కొనుగొని 400లీటర్ల బెల్లం ఊటను పారబోశారు. బెల్లం ఊటకు ఉపయోగించిన డ్రబ్బులను స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసులో నిందితులను, బెల్లంసరఫరా చేసిన వారిని పట్టుకుంటామని ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మడం, చట్టరీత్యా నేరమని తెలిపారు.

## డ్రాపౌట్స్‌ను పాఠశాలల్లో చేర్పించాలి

**తాళ్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ జి.సుబ్బయ్య అన్నారు. తూర్పు గంగవరం, తాళ్లూరు జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్,డీఈఓ ఆదేశాల మేరకు నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్, ట్రాన్సిషన్, జీరో డ్రాపౌట్లను నిర్దేశించుకొని బాలకార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీలో ఉన్న యూకేజీ పిల్లలను 1వ తరగతిలో చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ, శేషగిరిరావు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీ శాంతి కుమారి పాల్గొన్నారు.

## సమస్యలపై ఎంపీటీసీ సభ్యుల ధ్వజం

**- వాడివేడీగా సాగిన మండల సర్వసభ్య సమావేశం**

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కారంలో పనులు పర్యవేక్షణలో పలు శాఖల అధికారులుఅలసత్వం వహిస్తున్నారని వైస్‌ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జడ్పీటీసీ ఏడుకొండలు, గొట్లగట్టు, వద్దిమడుగు, చినమనగుండం ఎంపీటీసీలు ఉడుముల రామనారాయణరెడ్డి, చక్కెర వెలుగొండయ్య, కొండ్రు వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. సాగర్ నీరు పలు గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదని, సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించిందని, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనులలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, దూర ప్రాంతాల్లో ఉన్న వారికి పనులకు రాకుండానే మస్టర్లు వేసి వారి వద్ద నుంచి ముడుపులు వసూళ్లు చేస్తున్నారని వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు. వెలిగండ్ల మునగపాడు, గనివానిపాడు గ్రామాలకు సాగర్ నీరు సరఫరా కావడం లేదని సర్పంచ్‌లు పాతకోట వెంకటరెడ్డి సిద్దాబి నబి, లక్ష్మీ వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు పనులు చేసే సమయంలో పైపులైను దెబ్బతినడంతో పాటు వాల్స్ పగిలిపోయాయని ఏఈ సమాధానం చెప్పారు. త్వరలో వాల్స్ మరమ్మత్తులు చేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. తీర్మాణాలు లేకుండా ఉపాధి పనులు మంజూరు చేయడంపై గొట్లగట్టు ఎంపీటీసీ రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపు నడుస్తున్నాయని అన్నారు. వద్దిమడుగు పాఠశాలలో నాడు నేడు కింద మంజూరైన పనులు అర్ధాంతరంగానిలిచిపోయాయని,నిధులు అయితే ఖర్చుచేశారని ఎంపీటీసీ వెలుగొండయ్య ఆరోపించారు. నిధులు మంజూరు కావాల్సి ఉందని ఎంఈఓ ఎస్‌కే దాంగే షరీఫ్ సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ,ఏవో కే.ప్రసన్న రంగలక్ష్మీ,ఫారెస్ట్ రేంజర్,పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు సృజన జ్యోతి,బాలునాయక్, కొనకనమిట్ల, గొట్లగట్టు వైద్యాధికారులు సురేఖ, నరేంద్ర, ఉద్యానశాఖ అధికారి రమేష్‌లు ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు.

## అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు , జరిగినప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి గురువారం కనిగిరి అగ్నిమాపక కేంద్ర అధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏఏ పద్దతుల ద్వారా ప్రజలను కాపాడాలి, వాటి నివారణ చర్యలు గురించి డెమో కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్యాస్, ఎలక్ట్రికల్, ఆయిల్, అగ్ని ప్రమాదాలు గురించి తెలపడమైంది. ఈ కార్యక్రమంలో పెద్దారికట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నరసింహారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, అగ్ని మాపకఅధికారి సీహెచ్ బంగారుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాల్గవ రోజున బాలికల పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**



అగ్నిమాపక వారోత్సవాల భాగంగా గురువారం నాల్గవ రోజున ప్రభుత్వ బాలికల పాఠశాలలో భద్రత విషయాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక సిబ్బంది నిర్వహించారు. ఈ పాఠశాలలో విద్యార్థినీలకు ప్రత్యేకఅవగాహన కలిగించడంతోపాటు కరపత్రాలను ఆశాఖ అధికారులు అటు ఉపాధ్యాయులకు , ఇటు విద్యార్థినీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ జి. వెంకటరావు, పి. చంద్రశేఖర్, రమణయ్య, కోటేశ్వరరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ బిల్లుతో 59 ఎస్‌సి కులాలకు ప్రయోజనం

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**



ఎపి ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబునాయుడు తన క్యాబినెట్ సమావేశంలో అమోదం తెలిపిన వర్గీకరణ ఆమోద బిల్లుతో ఎస్‌సిలలోని 59 కులాలకు న్యాయం జరుగుతుందని, అద్దంకి నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో స్థానిక పోతురాజు గండిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆ విభాగ నేతలు పేర్కొన్నారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎస్.సి. సెల్ నేతలు, వలపర్ల సుబ్బారావు, మందా నాగేశ్వరరావు, వెల్పుల అబ్రహం, కత్తి అశోక్, ఎంజె స్టాలిన్, పూనూరి నేహేమియా, పసుమర్తి సామ్యాయేలు, పసుమర్తి కోటయ్య, పూనూరి నరేంద్ర తదితరులు పాల్గొన్ని క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్మిక హక్కులను కాలరాసే కోడ్‌లను రద్దు చేయాలి

### - మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె - మే 5న నిరసన దినం

### - మేడేని ఘనంగా నిర్వహించాలి - ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ

**అద్దంకి ,ఎఫ్రిల్ 17,ప్రభాతవార్త**




కార్మికుల హక్కులను కాలరాసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. వెంకట సుబ్బయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అద్దంకి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం ఎఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతం అమలు అవుతున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. కారి ్మకుల హక్కుల సాధన కోసం మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు, ఆయన తెలిపారు. ఈ సమ్మెలో 40కోట్ల మంది కార్మిక వర్గం పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మెకు అన్నీ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కార్మిక వర్గాలు, సంపూర్ణ మద్దతు ప్రకటించాయని అన్నారు. ప్రభుత్వాలు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు డిల్లీ సరిహద్దులలో రైతాంగం నిర్వహించిన ఉద్యమం తరహాలో కార్మిక ఉద్యమమం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్స్‌కు సంబంధించి వేతన సవరణ చేయక పోవడాన్ని నిరసిస్తూ మే 5న ఎఐటియుసి నిరసన దినం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మే 1వ తేదిన మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడ వాడలా జెండా ఎగురవేసి మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బాపట్ల జిల్లా అధ్యక్షులు బత్తుల సామ్యూల్, జెలలితమ్మ, వాణిశ్రీ, సింగరకొండ, ఎస్.శ్రీనివాసరావు, కెఎల్‌డి ప్రసాద్, డి.నాగేశ్వరరావు, ఎస్‌కె ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన వివేక్‌కు అభినందన కార్యక్రమం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని వల్లాపల్లి ఎంపీయూపీ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి మందా వివేక్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడు. హోలెల్ మ్యూజిక్ స్కూల్ తరుపున నిర్వహించిన బృందం సంగీతంలో గిన్నిస్ వరల్డ్ ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా వల్లాపల్లిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు చిన్నారి వివేక్‌ను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కాకాని రమేష్ మాట్లాడుతూ చిన్నతనంలో ఇంతటి ఘనత సాధించిన వివేక్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ స్లాబుల లారీ స్వాధీనం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



కొత్త సీసాలో పాత సారా నానుడిని నిజం చేస్తుంది గ్రానైట్ స్లాబుల అక్రమ రవాణా పార్టీలు మారతాయి. ప్రభుత్వాలు మారతాయి. అధికారులు మారతారు. మాములు సంఖ్య మారుతుంది. కానీ అనుమతి లేని గ్రానైట్ స్లాముల అక్రమ రవాణా, గ్రానైట్ ముడి రాయి అక్రమ రవాణాకు మాత్రం ఆపేవాడు ఉండడు. ఇదేమని అడిగేవాడు అసలే ఉండడు. అప్పుడప్పుడు కంటి తడుపు చర్యగా మేమున్నామంటూ గుర్తు చేస్తూ ఏదో ఒక లారీపై కేసులు నమోదు చేసుకుంటారు. గురువారం ఇదే ఉదంతం మల్లాయపాలెం క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ స్లాబుల లారీని మైనింగ్ ఏడి రామచంద్ర బృందం స్వాధీనం చేసుకుంది. లెక్కలు తేల్చాలంటూ స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇలాంటి కంటి తడుపు దాడులు మినహా లెక్క లేనన్ని లారీలు దాటిపోతున్న అక్రమ రవాణాను అడ్డుకునే వారు ఎవరు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేవారు లేదా, ఓ వైపు ప్రభుత్వం అక్రమ మైనింగ్ పై ఉక్కుపాదం మోపుతామంటూ ప్రతి సమావేశంలోనూ పల్లె వేస్తున్న ప్రభుత్వ నినాదాన్ని అమలు పరిచే అధికారులే కరువయ్యారు. ఫలితంగా కొండలు స్థానంలో గుంతలు ఏర్పడుతున్నా ప్రభుత్వ ఖజానాలోకి ఒక్క రూపాయి కూడా అదనపు ఆదాయం జమ కాదు. ఇదేం లెక్క మరి అధికారులకే తెలియాలి. అక్రమంగా తరలిపోతున్న సంపదను పదు శాఖల అధికారులు కూటమిగా చేసి అడ్డుకుంటామంటూ ప్రభుత్వం ప్రత్యేకమైన జీవోలు కూడా జారీ చేసింది. కానీ అవి అమలుకు నోచుకునేది ఎప్పుడు, ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరేది ఎప్పుడు అక్రమ రవాణాను ఆపడం ఎప్పటికి ఒక ప్రశ్నార్థకంగానే మిగిలిపోతుందేమో.

## పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు


**పొన్నలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు అధ్యక్షతన రాధాకృష్ణ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప ఉపాధ్యాయుడు రాజనీతిజ్ఞుడు తత్వవేత్త, పండితుడు, ఆయన భారతీయ విద్యా రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. తన ఆలోచనలు నేటి తరానికి ప్రభావితం చేస్తూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ చిరంజీవి సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి వామి దగ్ధం

**వెలిగండ్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని కొటాలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రైతు కొండ వెంకటేశ్వరరెడ్డికి చెందిన వరిగడ్డి వామి షార్ట్ సర్క్యూట్ వలన నిప్పు రవ్వలు రాలిపడి మంటలు వ్యాపించడంతో వరిగడ్డి వామి దగ్ధమైంది. సంఘటన కొటాలపల్లి గ్రామంలో గురువారం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే వచ్చి మంటలను ఆర్పినా, అప్పటికే పూర్తిగా దగ్ధమైపోయిందని బాధితుడు తెలిపాడు. కొండ వెంకటేశ్వర్రెడ్డి వివరాల ప్రకారం రెండు గడ్డి వాములు పూర్తిగా దగ్ధమైపోయిందని, రూ.50వేలు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని ఆయన కోరారు.

## భూముల రీ సర్వే వేగవంతం చేయాలి

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని గుంటుపల్లి, కొప్పెరపాడు, గొర్రెపాడు గ్రామాలలో జరుగుతున్న భూముల రీ సర్వేని మరింత వేగవంతం చేయాలని తహశీల్దార్ రవినాయక్ అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన వీఆర్వోలు, పంచాయతీ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల లేఅవుట్లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి రీ సర్వే పూర్తి చేసే విధంగా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం వలన 59 ఎస్సీ కులాలకు ప్రయోజనం

**బల్లికురవ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



పట్టణంలోని పోతురాజు గండిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ ఎస్సీ విభాగం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి వర్గ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపిన ఎస్సీల్లో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయం జరగాలని ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి వానిలో గ్రూపు వన్‌లో రెల్లి, 12 ఉప కులాలకు 1 శాతం, గ్రూపు 2 లో మాదిగ , 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూపు 3 లో మాల, 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లను అమలు చేసింది. ఈ రిజర్వేషన్లు త్వరలో విడుదల చేస్తున్న మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల నుండే అమలు జరిగేలా ఆంధ్ర రాష్ట్రంలో ఆర్డినెన్స్ తీసుకురావడం టీడీపీ ఎస్సీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో వర్గీకరణ సాధ్యమైందని దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో జరిగిందని, సమాజంలో అన్యాయానికి గురికాబడిన అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలకు న్యాయం చేసే దానిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అదే విధంగా ఆంప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గొట్టిపాటి రవికుమార్‌లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు .ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కత్తి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల నాగేశ్వరరావు, కొరిశపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా నాగేశ్వరరావు,బల్లికురవ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల అబ్రహం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎంజే స్టాలిన్, పూనూరి నెహేమియా, అద్దంకి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుమర్తి సామ్యూల్ గోల రాజశేఖర్, పసుమర్తి కోటయ్య, పునూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ హంగులు, అనుమతులతో 'ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూలు'

### - ఒకటి నుండి పదవతరగతి వరకు ఇంగ్లీషు మీడియం బోదనకు ప్రభుత్వ అనుమతి

### - ఆకర్షిణీయమైన ఆట స్థలం - ఉత్తమమైన ప్రమాణాలతో విద్యా బోదన - యశోద శివారెడ్డి

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్ర మైన సంతమాగులూరులో విద్యా సంస్థకు కావలసిన సంపూర్ణ హంగులు, అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో 'ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూలు' నూతనంగా ప్రారంభిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి మరియు కరస్పాడెంట్ యశోద శివారెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ పాఠశాల ప్రత్యేకతలను యశోద శివారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తమకు విద్యా సంస్థల నిర్వహణలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉందన్నారు. సాంకేతి విజ్ఞానం ఎప్పటి కప్పుడు అదునాతన ఒరవడి లో దూసుకు పోతున్న నేటి సమాజానికి కావలసిన విద్యాప్రామాణికాలు, విద్యార్థుల మానసిక వత్తిడి తగ్గించేందుకు ఆహ్లాదకరమైన క్రీడా మైదానం, ప్రంచం నేడు ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్స్ వైపు దూసుకు పోతున్న నేపద్యంలో విద్యార్థులు సరళీకృత విధానంలో అంతరా ్జతీయ ప్రమాణాలను అంది పుచ్చుకునే విధంగా ప్రణాళికా బద్దంగా తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ప్రతి తరగతి బోధించే ఉపాద్యాయులు బోధనా అర్హత గతిగిన ఉన్న తశ్రేణి విద్యావంతులను నియమించడ జరిగిందన్నారు. తాము గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఖర్చులో ఉన్నత శ్రేణి విద్యాబోధన అందిస్తామనిఈ సదావకాశాన్ని బాల బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రు ప్రకటనలను చూసి తమ బిడ్డలను పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోకుండా తమ విద్యాసంస్థలను సందర్శించి తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ పలనాటి రాజేశ్వరి బోదనా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్కులు ముఖ్యం కాదు - లక్ష్యంపై దృష్టి పెట్టాలి

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్కులు ముఖ్యంకాదని వారిని వారి భావి ఉన్నత లక్ష్యంపై దృష్టి పెట్టాలా చైతన్య పరయాలని రాష్ట్ర సమగ్ర శిక్ష కేజీబీవీ డైరెక్టర్ దేవానందరెడ్డి అన్నారు. ఏల్చూరుకస్తూరిబా బాలికల విద్యాలయాన్ని గురువారం రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ నేడు ప్రవేటు విద్యా సంస్థలు విద్యార్థులను మానసిక వత్తిళ్లకు గురిచేసిన మార్కులే ప్రామాణికంగా ప్రకటనలు గుప్పిస్తున్నారని కాని బాల బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ప్రాధమికంగా మార్కులు ఏమాత్రం ప్రామాణికం కావన్నారు. అయితే ప్రాధమిక స్థాయి నుండే వారు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ప్రణాళికా బద్దంగా విద్యాభ్యాసం యేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఎంయూ కోఆర్డినేటర్ జోన్-3 కే.పీ వెంకటసుబ్బయ్య, జోన్ -1 కోఆర్డినేటర్ ఎం.ఎస్ కరియప్ప కైన్సిలర్లు ఇందిరా ప్రియదర్శిని ,ఉమాదేవి, విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి డి.దినేష్‌కుమార్, జీసీడీఓ చారులత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సీహెచ్‌ఓలు నిరసన

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయుష్మాన్‌ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ అధికారులు కోరారు. గురువారం స్థానిక ప్రాదమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం సమయంలో శాంతియుతంగా ప్లే కార్డులు చేత పట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఆయుష్మాన్ మందిర్ కమ్యూనిటీ అధికారులుగా పని చేస్తున్నామని జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో ఎన్‌హెచ్ 23 శాతం వేతన సవరణ ఇచ్చారు. మాకు ఇవ్వకపోగా ఉద్యోగులందరికి ప్రతి నెల ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలలో కూడా జాప్యం చేయటం ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్‌హెచ్‌ఓ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ ఇవ్వాలని, పని ఆధారిత ప్రోత్సహకాలను క్రమబద్ధీకరించాలని, ఈపీఎఫ్‌ఓ పునరుద్దరించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుండి పీహెచ్‌ఓలకు మినహాయింపు ఇవ్వాలని వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.బాబురావు, పి.కొండలరావు, ఎం.నగేష్, ఎం.ప్రసన్న, దుర్గ కీర్తన, పద్మ, రెబ్కాలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుని ఆచూకీ కనుగొన్న పోలీసులు

### - తల్లిదండ్రులకు అప్పగింత - శభాష్ అంటున్న ప్రజలు

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




పెద్దదోర్నాల సుందరయ్య కాలనీకి చెందిన ఆరేళ్ల మూగ, చెవిటి వెంకటేశ్వర్లు అనే వికలాంగ బాలుడు గురువారం ఉదయం దోర్నాలలో తప్పిపోయాడు. బాలుడి ఆచూకీ కోసం తల్లిదండ్రులు తిరిగి తిరిగి పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించాడు. సమాచారం అందుకున్న ఎస్సై వి.మహేష్ సిబ్బందిని అప్రమత్తం చేశాడు. ఏఎస్సై రమణారెడ్డి, కానిస్టేబుల్స్ దాసరి శ్రీనివాస్, అంకిరెడ్డి, రంగ ప్రవేశం చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరా పుటేజీల సాంకేతిక సహాయంతో బాలుడు సంచరిస్తున్న బస్టాండ్ ప్రాంతాన్ని గుర్తించారు. బాలుని స్వాధీనం చేసుకుని తండ్రిని పోలీసు స్టేషన్‌కు పిలిచి తప్పిపోయిన బాలుడిని తండ్రికి అప్పగించారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే పోలీసులు తప్పిపోయిన బాలుడిని కనుగొనటంతో శభాష్ పోలీసు అని ప్రజలు అంటున్నారు.

## ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే సమాచారం అందివ్వాలి

### - సిఐ సుబ్బారావు

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 17 ,ప్రభాతవార్త**




ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఏరియాలో సంచరిస్తుంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మార్కాపురం పట్టణం మరియు చుట్టప్రక్కల గ్రామాల వారికి పట్టణ సిఐ సుబ్బారావు గురువారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. సిఐ సుబ్బారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఒక గ్యాంగ్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు మరియు విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని సమాచరం ఉన్నందున, ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్ళకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు, మార్కాపురం పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిఘా ఉంచి వీలైతే లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ కెమెరాను అమర్చడం జరుగుతుందని తెలిపారు. కావున సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోవాలని మార్కాపురం పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు. పైన తెలిపిన విధంగా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే మార్కాపురం పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రేస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా వెంకటకుమారి

**రాచర్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



భారతజాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా రాచర్ల మండలం చిన్నగానిపల్లి గ్రామానికి చెందిన పగడాల వెంకట కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకత్వం నుండి శుక్రవారం ఆమెకు సమాచారం అందిందని గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి తెలిపారు. గత 35సంవత్సరాల నుండి తాము కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలందిసునతన్నామని తమ సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ వెంకట కుమారిని జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించిందని అన్నారు. మాజీ శాసనసభ్యులు పగడాల రామయ్య ఆశీస్సులతో తాము కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక రాజకీయ పాత్ర పోషిస్తున్నామని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్నామని పార్టీకి నాటి నుండి నేటి వరకు విధేయులుగా ఉంటున్నామని వారు తెలిపారు. తమను నమ్మి తమకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జాతీయ కాంగ్రెస్ పార్టీ జాతీయ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి, పార్టీ అధ్యక్షులు షేక్ సైదాలకు వారు అభినందనలు తెలియజేశారు.

## టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 17 ,ప్రభాతవార్త**




ప్రధానమంత్రి కౌశిల్ వికాస్ యోజన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ నేర్పబడునని స్కిల్ ట్రైనింగ్ సెంటర్ మార్కాపురం ఇన్చార్జి షేక్ ఫిరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఎన్ఏసి, సికల్ హబ్ మార్కాపురం పట్టణ పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం వారిచే మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ మూడు నెలల వరకు నేర్పించబడునని, మహిళలకు కుట్టుమిషన్ ఉచిత శిక్షణ నేర్పించడంతోపాటు దృవీకరణ పత్రము ఇవ్వబడునన్నారు. ఓసి, ముస్లీమైనార్టీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉచితముగా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని మహిళలకు 15సంవత్సరాల నుండి 45సంవత్సరాల వరకు వారికి ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమం నేర్పించబడునన్నారు. శిక్షణ కాలం ముగిసిన తరువాత దృవీకరణ పత్రం కూడా ఇవ్వబడుతుందన్నారు. వివరాలకు 7013950097నెంబరును సంప్రదించాలని కోరారు.

## మండలంలో అకాల వర్షాలకు కుదేలైన అరటి రైతు

**గిద్దలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని బురుజుపల్లె గ్రామానికి చెందిన రైతు షేక్ మదార్ వలికి చెందిన అరటితోట ఇటీవల కురిసిన గాలివాన కారణంగా అరటితోట తీవ్రంగా నష్టపోయింది. అరటితోట అంతా పడిపోయి నేలమట్టమయింది. రైతు తాను అప్పులు చేసి పొలానికి పెట్టుబడి పెట్టి సాగు చేసిన అరటితోట గాలివాన కారణంగా నేలకూలడంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి రైతు పొలం దగ్గరకు వెళ్ళి సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. అలాగే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి రైతుకు న్యాయం జరిగేలా చేయాలని కోరారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వెంటనే స్పందించి గిద్దలూరు తహశిల్దార్‌కు, ఏఓలకు చెప్పి పొలం వద్దకు వెళ్ళి రైతుకు జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకొని రైతును అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## తాటిచెట్టుపై నుంచి క్రిందపడి వ్యక్తి మృతి

**గిద్దలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

తాటిచెట్టు పైనుంచి క్రింద పడటంతో వ్యక్తి తీవ్రగాయలపాలై మృతిచెందిన సంఘటన మండలంలోని దిగువమెట్ట గ్రామ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. దిగువమెట్ట గ్రామానికి చెందిన సిరివల్ల రామచంద్రుడు (42) తాటిచెట్లు ఎక్కి తాటినుంజలు కోస్తూ ఉండగా జారి క్రిందపడడంతో మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

## వై.చెర్లోపల్లి అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టిలపై ఎక్సైజ్ దాడులు

### - 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం - ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి హెచ్చరిక

### - చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలం వై.చెర్లోపల్లి అటవీ ప్రాంతంలో గురువారం నవోదయ 2.0 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కలిసి నాటుసారా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టీలను కొనుగొని 400లీటర్ల బెల్లం ఊటను పారబోశారు. బెల్లం ఊటకు ఉపయోగించిన డ్రమ్ములను స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసులో నిందితులను, బెల్లంసరఫరా చేసిన వారిని పట్టుకుంటామని ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మడం, చట్టరీత్యా నేరమని తెలిపారు.

## డ్రాపౌట్స్‌ను పాఠశాలల్లో చేర్పించాలి

**తాళ్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ జి.సుబ్బయ్య అన్నారు. తూర్పు గంగవరం, తాళ్లూరు జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్,డీఈఓ ఆదేశాల మేరకు నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్, ట్రాన్సిషన్, జీరో డ్రాపౌట్లను నిర్ధేశించుకొని బాలకార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీలో ఉన్న యూకేజీ పిల్లలను 1వ తరగతిలో చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ, శేషగిరిరావు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీ శాంతి కుమారి పాల్గొన్నారు.

## సమస్యలపై ఎంపీటీసీ సభ్యుల ధ్వజం

### - వాడివేడీగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కారంలో పనులు పర్యవేక్షణలో పలు శాఖల అధికారులుఅలసత్వం వహిస్తున్నారని వైస్‌ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జడ్పీటీసీ ఏడుకొండలు, గొట్లగట్టు, వద్దిమడుగు, చినమనగుండం ఎంపీటీసీలు ఉడుముల రామనారాయణరెడ్డి, చక్కెర వెలుగొండయ్య, కొండ్రు వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. సాగర్ నీరు పలు గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదని, సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించిందని, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనులలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, దూర ప్రాంతాల్లో ఉన్న వారికి పనులకు రాకుండానే మస్టర్లు వేసి వారి వద్ద నుంచి ముడుపులు వసూళ్లు చేస్తున్నారని వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు. వెలిగండ్ల మునగపాడు, గనివానిపాడు గ్రామాలకు సాగర్ నీరు సరఫరా కావడం లేదని సర్పంచ్‌లు పాతకోట వెంకటరెడ్డి సిద్దాబి నబి, లక్ష్మీ వెంకటేశ్వర్లు అన్నారు. రోడ్డు పనులు చేసే సమయంలో పైపులైను దెబ్బతినడంతో పాటు వాల్స్ పగిలిపోయాయని ఏఈ సమాధానం చెప్పారు. త్వరలో వాల్స్ మరమ్మత్తులు చేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. తీర్మాణాలు లేకుండా ఉపాధి పనులు మంజూరు చేయడంపై గొట్లగట్టు ఎంపీటీసీ రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపు నడుస్తున్నాయని అన్నారు. వద్దిమడుగు పాఠశాలలో నాడు నేడు కింద మంజూరైన పనులు అర్ధాంతరంగానిలిచిపోయాయని,నిధులు అయితే ఖర్చుచేశారని ఎంపీటీసీ వెలుగొండయ్య ఆరోపించారు. నిధులు మంజూరు కావాల్సి ఉందని ఎంఈఓ ఎస్‌కే డాంగే షరీఫ్ సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ,ఏవో కే.ప్రసన్న రంగలక్ష్మీ,ఫారెస్ట్ రేంజర్,పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు సృజన జ్యోతి,బాలునాయక్, కొనకనమిట్ల, గొట్లగట్టు వైద్యాధికారులు సురేఖ, నరేంద్ర, ఉద్యానశాఖ అధికారి రమేష్‌లు ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు.

## అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన

**కొనకనమిట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు , జరిగినప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి గురువారం కనిగిరి అగ్నిమాపక కేంద్ర అధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏఏ పద్దతుల ద్వారా ప్రజలను కాపాడాలి, వాటి నివారణ చర్యలు గురించి డెమో కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్యాస్, ఎలక్ట్రికల్, ఆయిల్, అగ్ని ప్రమాదాలు గురించి తెలపడమైంది. ఈ కార్యక్రమంలో పెద్దారికట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నరసింహారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, అగ్ని మాపకఅధికారి సీహెచ్ బంగారుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి

- చైర్మన్ అబ్దుల్ గఫార్




**కనిగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీల అభివృద్ధికి సంబంధించి గురువారం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 16వ ఫైనాన్స్ కమీషన్ సమావేశంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని 15 మంది మేయర్లు, మున్సిపల్ చైర్మన్లతో కలిసి జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు మంత్రి నారాయణ ద్వారా రూ.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవనం రూ.3 కోట్లతో వెజిటబుల్ మార్కెట్, రూ.3 కోట్లతో మటన్, ఫిష్ మార్కెట్, రూ.4కోట్లతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా పట్టణంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి జనరల్ ఫండ్ కాకుండా ప్రత్యేకంగా ఏఎస్‌సీ గ్రాంట్‌ను విడుదల చేయాలని 16వ ఫైనాన్స్ కమీషన్ సభ్యుడు డాక్టర్ అరవింద పనగారియను కోరారు. సమావేశానికి ముందు రాష్ట్ర మున్సిపాలిటీల ప్రత్యేక కార్యదర్శి సురేష్ కుమార్‌తో కూడా చైర్మన్ సమావేశమయ్యారు.

## ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి నూతన అధ్యయనం ప్రారంభం

- సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కనిగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలను మూడు వర్గాలుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం సామాజిక న్యాయ సాధనలో ఓ కీలక మలుపుగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఎస్సీలను వర్గీకరించడం ద్వారా వెనుకబడిన ఉపకులాలకు మరింత న్యాయం చేయడం, హక్కుల పరిరక్షణ, వనరుల సమతుల పంపిణీకి ఇది దోహదం చేయనుంది. ప్రభుత్వ మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు ఎస్సీలకు మూడు వర్గాలుగా విభజిస్తున్నారు. వర్గం -1 అత్యంత వెనుకబడిన వారు 12 ఉపకులాలు 1 శాతం రిజర్వేషన్, వర్గం-2 వెనుకబడిన వారు 18 ఉపకులాలు 6.5శాతం రిజర్వేషన్, వర్గం-3 తక్కువ వెనుకబడిన వారు 29 ఉపకులాలు 7.5 శాతం రిజర్వేషన్, ఈ విధంగా మొత్తం 15 రిజర్వేషన్ కొనసాగుతుంది. ఈ వర్గీకరణ 2011 జనాభా గణాంకాలను ఆధారంగా తీసుకుని, కేంద్ర మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రూపొందించబడింది. ఈ పటిష్టమైన నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన వార్గల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ఈ అభ్యున్నతికి నా వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ, క్రిస్టియన్, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోన ప్రద్రాస్ కుమార్, తాతపూడి జాన్సన్, గోన ప్రతాప్ కుమార్, బలసానితోట రామయ్య, బుల్లా బాలబాబు, తాతపూడి బుజ్జి, గోన వెంకటయ్య, కుంచం జకరయ్య, గోన బర్నబాస్, మోషే, ఎబినేజర్, కోటయ్య, పల్లెపోగు యోనాను, కుదుముల షద్రక్, రామయ్య, ప్రభుదాసు, కొండయ్య, మధుబాబు, రామస్వామిలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించిన నజ్మాను సన్మానించిన దద్దాల నారాయణ

**కనిగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీకి చెందిన షేక్ మహమ్మద్ కుమార్తె షేక్ నజ్మా కనిగిరి విజేత జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 989/1000 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ మాత్రమే కాక రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించి ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఆమెను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి, రూ.10వేలు నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ నజ్మా చూపిన పట్టుదల, కృషి యువతకు ఆదర్శప్రాయమని, ఆమె ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీటీసీ ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, రాష్ట్ర వాలంటీర్ విభాగం జనర్ సెక్రటరీ ఆవుల భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకట రత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి, గోనా జేమ్స్, తాతపూడి నాని, గంజి రవీంద్రరెడ్డి, షేక్ ఖాజా, పోలిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినేట్ ఆమోదం పట్ల హర్షం

**సంతనూతలపాడు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణ అమలులో సీఎం చంద్రబాబు పాత్ర మరువలేనిదని తెలుగుదేశం పార్టీ నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్ వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రిచెట్టు వద్ద నున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎన్జీపాడు మండల టీడీపీ అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్ మాట్లాడారు. దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఏ కులం వారిని బాధపెట్టాలని ఉద్దేశం కాదు, కలిసి ఒకరినొకరు విభేదించుకునే కన్నా ఎవరు వాటా వారు తీసుకొని సంతోషంగా కలిసి మెలిసి ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు రుజువు చేశాన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలు కావడం జరిగిందన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాల్లో సంఖ్యాపరంగా మాల మాదిగలు ఎక్కువగా ఉన్నారన్నారు. మాల మాదిగ సహా 59 కులాలు ఉప కులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమన్నారు. త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌తోనే విద్య ఉద్యోగాలు రిజర్వేషన్ సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గ్రూపు1లో 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూపు2లో 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూపు 3 లో 29 ఉపకులాలకు 7.5శాం, రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఆమోదం తెలిపిందని అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. మాల మాదిగలతో సహా 59 ఉపకులాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాలుగా గుర్తించారన్నారు. 2024 నవంబర్ 15 రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా అధ్యక్షతన ఏకసభ్య కమిషన్‌ను కూటమి ప్రభుత్వం నియమించిందని రాష్ట్రంలో 13 జిల్లాల్లో పర్యటించి ఆయా వర్గాల నుంచి అభిప్రాయం సేకరించారు. సిద్ధం చేసిన నివేదికను 2025 మార్చి 10న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్‌కు అందించారన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేస్తామని రాష్ట్రంలో ఎస్సీలకు 3 గ్రూపులుగా వర్గీకరిస్తూ కమీషన్ సిఫార్సు చేసిందని ఆయన తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికి సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం కృషి మరువలేనిదన్నారు. వర్గీకరణ అమలు క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లక్కీనబోయిన వినోద్ కుమార్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తేళ్ల సుధాకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ కిషోర్‌బాబు, కవిల వినోద్, కొమ్ము రాంబాబు, కవిలా గిద్యోను, పసుమర్తి విజయ్‌కుమార్, ముంగర ఆనంద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల మృతిని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైసీపీ: గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



తిరుమలలో ఆవుల మృతిని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని ప్రయత్నించిన నీచపు పార్టీ వైసీపీ అని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ రోజు రోజుకి సమాజంలో కరోనా వైరస్ మాదిరిగా మారిపోయిందన్నారు. ప్రతి రోజు ఏదో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తుందని డాక్టర్ లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఈవో జవహర్‌రెడ్డి అదనపు ఈవో ధర్మారెడ్డి మధ్య జరిగిన ఆదిపత్య పోరుతో గోశాల నిర్వహణను గాలికొదిలేశారని డాక్టర్ లక్ష్మీ విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా దేవుదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని ఒక ప్రకటనలో తెలియజేశారు.



### యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్‌నాయుడు ఎంపిక దేశానికే గర్వకారణం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే.రామ్మోహన్‌నాయుడు ప్రతిష్ఠాత్మకమైన యంగ్ గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు పొందడం తెలుగువారికి గర్వకారణం. ప్రజా సేవలో అంకితభావం ఉన్న రామ్మోహన్‌నాయుడు యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుండి ప్రేరణ పొందడం సంతోషకరమైన పరిణామంగా చెప్పవచ్చన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎదగాలని కోరుకుంటున్నాము.

## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నాయకులు రామారావు

**ముండ్లమూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**





మండల కేంద్రంలో ఉన్న సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా సాయిబాబా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్న ముండ్లమూరు టీడీపీ నాయకుడు బేతపూడి రామారావు దంపతులు మల్లేశ్వరి. ఈ సందర్భంగా సాయినాధుని దేవుని ఆశీర్వాదాలు రామారావు కుటుంబ సభ్యులు అందుకున్నారు. అదేవిధంగా సాయిబాబా గుడికి వచ్చిన సాయి భక్తులకి ప్రజలకి సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని రామారావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతపూడి రామారావు కుటుంబ సభ్యులు సాయి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## చీరాలలో డ్రోన్‌లతో నిఘా

- అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ప్రత్యేకదృష్టి

**చీరాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



చీరాల పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇతర ప్రధాన ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా పెట్టారు. వన్‌టౌన్ సీఐ సుబ్బారావు, టూటౌన్ సీఐ నాగభూషణం ఇతర పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో ఈ ప్రత్యేక నిఘా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మానుష్య ప్రదేశాలు బహిరంగ ద్రేశాల్లో గంజాయి, మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకునే దిశగా నిఘాను మరింత కఠినతరం చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల సహకారం ద్వారా చీరాలలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలని వారు కోరారు.

## ప్రజాపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం వైపు ప్రజలందరి చూపు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

- యర్ర ఓబనపల్లి గ్రామ వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 10 కుటుంబాలు

**దర్శి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



దర్శి మండలం యర్ర ఓబనపల్లి గ్రామం నాయకులు దర్శిలోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద వైసీపీ నాయకులు కైపు బ్రహ్మారెడ్డి, 10 కుటుంబాలు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీలో జారడం శుభపరిణామం అన్నారు. మన మంచి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని ప్రజలందరూ కూటమి పాలనకు ఆకర్షితులై రాజకీయాలకు అతీతంగా మన ప్రభుత్వాన్ని అదరిస్తున్నారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. మన కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందామని ప్రజలందరూ అందుకు సహకరించాలని కోరారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారి వివరాలు కైపు బ్రహ్మారెడ్డి, పేరం చిన్న నాగిరెడ్డి, ఎడమకంటి చిన్నవెంకటేశ్వరరెడ్డి, పేరం ఓబుల్‌రెడ్డి, పేరం కృష్ణారెడ్డి, గొల్లకుంట్ల బ్రహ్మయ్య, కోటయ్య, కోటకొండ నాని, షేక్ విజిన్, సోము సిద్దారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యర్ర ఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేడంశ్రీనివాసరెడ్డి, బొగ్గర సుబ్బారావు, మారం వెంకటేశ్వరరెడ్డి, ఆదిరెడ్డి , పేరం నాగిరెడ్డి, షేక్ అశోక్, నాగూర్ వలి, ఆలు సుబ్బారావు, వెంకటరెడ్డి, షేక్ ఖాజవలి, షేక్ కాశింబి తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్

**టంగుటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని పురం సెంటర్లో ఉన్న ఆరోగ్య సబ్ సెంటర్ మందు బాబులకు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రోగులు వచ్చినప్పుడు మందు బాటిల్ చూసి అవాక్కయ్యారు. ఆ మందు బాటిల్ చతుర్వాసన వల్ల ముక్కులు మూసుకుని జబ్బులు వ్యాపిస్తున్నాయని పేసెంట్లు తెలియజేశారు. పై అధికారులు వీటిపై చర్యలు తీసుకుని మందుబాబులు చేరకుండా చూడాలని పీఎస్‌లో ఉన్న మహిళలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

**టంటుటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని కిషోర్ పేర్కొన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిం చారు. ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయాలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ప్రకృతి సేద్యం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరావు, యూనిట్ ఇన్‌చార్జ్ విజయలక్ష్మీ,ఐసీఆర్పీలు సుజాత, త్రివేని, శృతి, హరిత, కవిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన

**టంగుటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు ఏపీ విపత్తు సంస్థ ఆధ్వర్యంలో ఫైర్ స్టేషన్ వారు విద్యార్థులకు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలా వాటిని ఆర్పాలో ప్రయోగాల ద్వారా చేసి చూపించారు. కార్యక్రమంల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకు బయల్దేరిన డాక్టర్ కార్తీక్, డాక్టర్ నెల్లూరు రవిబాబు

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



హరిహరసుతుడు అయ్యప్ప స్వామి దర్శనార్థం, ప్రముఖ ప్రజావైద్యశాల డాక్టర్ కోటపాటి కార్తీక్(బాబ్లూ), సాయిదంత వైద్యశాల వైద్యులు నెల్లూరు రవిబాబు గురువారం ఉదయం అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రధానార్చకులు చిమట పట్టాభి స్వామి, కార్తీక్ స్వామిలు ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయల్దేరారు. ఈనెల 19న ఆలయం మూసివేస్తున్న సందర్భంగా చివరి రోజు అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కుటుంబ సభ్యులైన డాక్టర్ ప్రవీణ, రవి బాబుమిత్రులైన కార్యదర్శి కృష్ణమూర్తి, నంబూరి నాగూర్, రవీంద్రరెడ్డి తదితరులు స్వాములకు పూల మాల వేసి దగ్గరుండి శబరిమాలకు సాగనంపారు.

## ఘనంగా దూబగుంట సర్పంచ్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



యువతనేత, దూబగుంట సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి జన్మదినాన్ని కందుల శ్రీనివాసరెడ్డి మిత్ర బృంధం ఘనంగా నిర్వహించారు. బెంగుళూరులో ఉన్న దూబగుంట సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి సంఘాభావంగా ఆయన తండ్రి కందుల శ్రీనివాసులురెడ్డి మిత్ర బృందం స్థానిక ప్రభుత్వ , ప్రైవేటు వైద్యశాలలోని రోగులకు, పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి దూబగుంట పంచాయతీ పరిధిలోని వెంకటాపురం, కొత్తపల్లి, అనుమనగిరి, కాటంవారిపల్లి గ్రామాలను సొంత నిధులతో అభివృద్ధి పరిచిన నేతగా అభినందించారు. శ్రీకాంత్‌రెడ్డి భవిష్యత్తులో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకుని రాజకీయంగా ఎదగాలని వారి మిత్ర బృందం యాటా రాఘవేంద్రం, రాగిపాటి సుధాకర్, ఇర్రి వినోద్‌రెడ్డి, రమణారెడ్డి, నల్లబోతుల ప్రవీణ్, వీరంరెడ్డి భానురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో కంచె వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- వినతిపత్రం అందజేసిన సీపీఐ నాయకులు మౌలాలి

**పామూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



మండలంలోని మోట్రావులపాడు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 167/3లో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతంగా అక్రమించి పెన్సింగ్ వేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, కనిగిరి నియోజకవర్గ స్థాయి నాయకులు పేరం రఘురామిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గురువారం నాడు తహీల్దార్ రమణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ స్థలం పెండింగ్‌లో ఉండటమే కాకుండా కోర్టు వివాదం నడుస్తున్నప్పుడు భూకబ్జా దారుడు తన పలుకుబడిని ఉపయోగించి ఆక్రమించుకోవాలని చూస్తుండటంపై ఎన్నో పర్యాయాలు ఫిర్యాదులు చేసినప్పటికి రెవెన్యూ వారు స్పఏందించకపోవడం విచారకరమన్నారు. పేదలు నివసిస్తున్న స్థలాలపై రెవెన్యూ వారు హుకుం జారీ చేయడం సమంజసం కాదన్నారు. 167/3లో రెండు ఎకరాలు 47 సెంట్లలో ఎంతో కాలం నుంచి కొంత మంది గృహాలు నిర్మించుకుని ఉన్నారు. అది కాక కోర్టులో నడుస్తుంది. అదే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన బీ పట్టాగా నమోదైంది. దానిని అక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్న భూకబ్జా దారుడిపై చర్యలు తీసుకోకపోవడంపై పలువురు రెవెన్యూ వారిని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఎన్నో సార్లు కథనాలు వినిపించిన గతంలో పలు పర్యాయాలు కబ్జాదారుడు వేసిన పెన్సింగ్ తొలగించినప్పటికి అతను తనకు ఉన్న పలుకుబడితో తిరిగి మళ్లీ గురువారం నుంచి పిన్సింగ్ వేయడం ప్రారంభించారు. దీంతో స్పందించిన ప్రజా సంఘాల వారు తహశీల్దార్‌రమణకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఈ సమస్యను పరిష్కరించని పక్షంలో ధర్నాలు, దీక్షలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. 91 సెంట్లపై తహశీల్దార్ రమణ రావు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో రెండు రోజుల్లో తేలనుంది.



## 16వ ఆర్థిక సంఘం సభ్యులు ఆన్ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండాను సన్మానించిన జడ్పీటీసీ రత్నభారతి

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



16వ ఆర్థిక సంఘం సభ్యులు ఆన్ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండాను నాగులుప్పలపాడు జడ్పీటీసీ డాక్టర్ రత్నభారతిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రత్నభారతి వారికి ఏపీలోని పరిస్థితులను వివరించారు. ఏపీలో తాగునీటి తీవ్రమైన సమస్యగా ఉందన్నారు. తాను జడ్పీటీసీగా షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్టాంప్ డ్యూటీ, గ్రానైట్ మైనింగ్ వంటి మార్గాల్లో ఆదాయ వనరులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.



### 24న మండల సర్వసభ్య సమావేశం...

ఈనెల 24న నాగులుప్పలపాడులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై ప్రస్తావించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఆశాఖ పరిధిలోని డేటాతో హాజరు కావాలని సూచించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని తెలియజేశారు.

## సర్వసభ్య సమావేశంలో వాటర్ సమస్యపై చర్చ

**టంగుటూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**






మండల కేంద్రమైన టంగుటూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు మండల పార్టీ అధ్యక్షురాలు పటాపంచల కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా రేపటి పేపర్లు ఇచ్చిన ప్రకటన మేరకు 10 గంటలకు అని ప్రకటన ఇవ్వగా సర్వసభ్యసమావేశం 12.30గంటలకు మొదలైంది. దీనికి కారణంగా త్వర త్వరగా సమస్యలు ముందుకు సాగాయి. ముఖ్యంగా నీటి సమస్యపై నాలుగో ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు ప్రశ్నించగా రామతీర్థం నీల్లు మాదాక రావడం లేదని అగ్రవార్ణలకు అందుతున్నాయని, పైపులు రిపేర్లు కోరుతూ పైపుల్ని అందరిని చూస్తున్నారని ఎంపీటీసీ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ సెక్రటరీ ద్వారా సమస్యను పరిశీలిస్తామని సర్వే సభ సమావేశంలో తెలియజేశారు. అదే విధంగా మెడికల్‌కి సంబంధించిన విషయాలు ఎండాకాలంలో ఏమి జాగ్రత్తలు తీసుకుంటున్నారని హెల్త్ డిపార్టుమెంట్‌ను అడగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఎండ భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సలహా ఇచ్చారు. ఇంకేమైనా పథకాలు ఉన్నాయని ప్రశ్నించగా మా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి మాట్లాడుతామని తెలియజేశారు. చిన్న చిన్న సమస్యలతోటి సర్వసభ్య సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవసేన కుమారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో జరుగుతున్న 16వ ఫైనాన్స్ కమీషన్ సమావేశం

**దర్శి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్‌తో సమావేశం. ఈ సమావేశంలో హాజరైన 15 మున్సిపల్ చైర్మన్లలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య హాజరు కావడం జరిగింది.

18-4Pg5.qxd:18-4Pg5.qxd 18/04/25 11:47 PM Page 1



# రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీంకోర్టుకు లేదు!

## సుప్రీం వ్యాఖ్యలు తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.

ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి



పదవి చాలా అత్యున్నత మైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్ర పతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాద న్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకో లేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాద న్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహా రాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉంద న్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తు న్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహ రిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తిం చదు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయ వ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిం దన్నారు.



## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనున్నట్లు అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ప్రకటించింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జెడి వాన్స్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఆయన సతీమణి ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనలో భాగంగా ఆయా దేశాల నేత లతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జెడి వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా వైస్ ప్రెసిడెంట్ కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం ఢిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆప్రాంతాల్లోని చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్ర మాల్లో పాల్గొననుంది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోడీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్ అమెరికా వాణిజ్య చర్చల వేళ జేడీ వాన్స్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించు కుంది. డొనాల్డ్ ట్రంప్ సర్కారు భారత్ సహా అన్ని దేశాలపై సుంకాలు పెంచిన విషయం తెలిసిందే. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి అమెరికాలోనే పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయి. ఆమె పూర్వీకులది ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. ఆమె తల్లి దండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో జేడీ వాన్స్, ఉషా తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్ర దాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. జేడీవాన్స్ ఉపాధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు ఉష కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు అమెరికా సెకండ్ లేడీ హోదాలో ఉషా వాన్స్ తమ పూర్వీకుల దేశమైన భారత్ రావడం ఆసక్తిగా మారింది. ఈ పర్యటనలో వారి తల్లి దండ్రులకు సంబంధించిన పూర్వీకులను కూడా కలిసే అవకశం ఉన్నట్లు తెలుస్తోంది.

## దంపతులిద్దరూ కూర్చుని మాట్లాడుకోండి!

### సిఎం ఓమర్ అబ్దుల్లా విడాకుల కేసులో సుప్రీం సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు కోరుతూ జమ్మూకశ్మీర్ సీఎం అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 15న విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఒమర్ అబ్దుల్లా దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని న్యాయ స్థానంపేర్కొంది. ఈకేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది. దంపతులకు మరో ఛాన్స్ ఇవ్వాలనిభావిస్తున్నాం. తమమధ్య విబేధాలకు కారణమైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకోవాలి. ఈ ప్రక్రియ మూడు వారాల్లోగా పూర్తి కావాలి" అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది.

## చోక్సీని భారత్‌కు తరలించేందుకు కసరత్తు

### విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జియంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగ శాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు.

మరో వైపు 26/11 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విషయంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాక్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని మోడీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకాలపై మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరోవైపు కైలాస్ మానస సరోవర్‌యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమవుతుదన్నారు. భారత్-చైనా మధ్య ప్రత్యక్ష విమానసేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రాయంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవుతాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పాట్లపై పౌర విమానాయాన అధికారులతో సమావేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబంధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంలోని అన్ని అంశాలు భారత్ అంతర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్ ఉజ్వలంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమావేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యుఎస్-ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

## మస్క్‌ను పొగడ్తలతో ముంచెత్తిన పుతిన్



**మాస్కో, ఏప్రిల్ 17:** టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలంనాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొరొలోవ్‌తో ఆయనను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు. 'మీకు తెలుసా.. అమెరికాలో మస్క్‌అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగాచెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్య త్తులో నిజాలాఅవుతాయి' అనిపుతిన్ అన్నారు. అంతకు ముందు జర్నలిస్ట్ టకర్‌కార్ల్‌సన్‌తో మాట్లాడుతూ 'ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనాకమిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపారవేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందని పుతిన్ పేర్కొన్నసంగతి తెలిసిందే.

**స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు..**

ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్‌లింక్ వినియోగం మొదలుపెట్టినా..2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్ల డించింది.

## 21,22 తేదీల్లో రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనాయకుడు లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూలు ఖరారైంది. రాహుల్ ఈనెల 21,22 తేదీల్లో అమెరికాలోపర్యటించనున్నారు. ఆ పార్టీనాయకులు పవన్‌ఖేరా గురువారం వెల్లడించారు. ఆయన రోడ్‌ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఆవర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. అంతకుముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్‌కాంగ్రెస్ సభ్యులతోను సమావేశం అవుతారని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో రాహుల్ మూడు రోజులు యూఎస్‌లోపర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలుకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆకార్యక్రమాల్లో రాహుల్ రిజర్వే షన్లు భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈవ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికిదారితీసాయి. బిజెపి ఆయన మాటలనుఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.

## టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కనిచోటు!



**న్యూయార్క్, ఏప్రిల్ 17:** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాను ప్రఖ్యాత మ్యాగజైన్ టైమ్స్ విడుదల చేసింది. అందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. కానీ ఆ జాబితాలో భారతీయులెవరికీ కూడా చోటుదక్కకపోవడం గమనార్హం. తాజాగా వెల్లడించిన జాబితాలో లీడర్స్, ఐకాన్స్, టైటాన్స్, ఆర్టిస్ట్స్, ఇన్నో వేటర్స్ ఇలా పలు కేటగిరీలుగా విభజించింది. టైమ్స్ మ్యాగజైన్ లో ప్రకటించిన పేర్లలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వా ధినేత మహమ్మద్ యూనస్, సిరియా నూతన అధిపతి అహ్మద్ అల్‌షారా, ప్రపంచ ఆరోగ్య సంస్థ టెడ్రోస్ తదితరులు ఉన్నారు.

నటి డెమి మూర్, అమెరికన్ రాపర్ స్నూప్ డాగ్, మాజీ టెన్నిస్ ఛాంపియన్ సెరెనా విలియమ్స్, పాప్ సింగర్ ఎడ్ షీరన్, గూగుల్ డీప్‌మైండ్ సహా వ్యవస్థాపకుడు హస్సాబిస్ పేర్లు ఉన్నాయి. భారతీయులు లేరు. టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో ఈ మధ్య కాలంలో భారతీయులు లేకపోవడం ఇదే తొలిసారి. ఇక గతేడాదిలో బాలీవుడ్ నటి అలియా భట్, ఒలిం పిక్ పతక విజేత రెజ్లర్ సాక్షిమలిక్ ప్రభావ వంతమైన వ్యక్తులుగా నిలిచారు.

అంతకు ముందు ఏడాదిలో తెలుగు దర్శకుడు రాజమౌళి, బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు స్థానం దక్కింది. ఈసారి జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

అయితే టైమ్ జాబితాలో ఇండియాన్స్ పేర్లు లేకపోయినా భారత సంతతికి చెందిన రేష్మ కెవల్‌రామణి చోటు దక్కింది. ప్రస్తుతం ఆమె వర్టెక్స్ ఫార్మా సీఈఓగా వ్యవహరిస్తున్నారు.

రేష్మ ముంబయిలో జన్మించారు. 11 ఏళ్ల వయసులోనే ఆమె కుటుంబం అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. ఫార్మా రంగంలో రాణించిన రేష్మ, అమెరికా అతిపెద్ద బయో టెక్నాలజీకి తొలి మహిళా సీఈఓగా అరుదైన ఘనత అందుకున్నారు.

## 1000 కిలోల బంగారం కరిగించి బ్యాంకుల్లో డిపాజిట్

### యేటా వచ్చే రూ. 17.81 కోట్ల వడ్డీతో ఆలయాల అభివృద్ధి

**చెన్నై, ఏప్రిల్ 17:** తమిళనాడులోని 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన నిరుపయోగంగా ఉన్న వెయ్యికిలోలకుపైగా ఉన్న బంగారు వస్తువులను కరిగించినట్లు తమిళనాడు సర్కారు ప్రకటించింది. వాటిని 24కేరట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్‌చేసామని దీనివల్ల ఏటా రూ.17.81 కోట్లు వడ్డీరూపంలో ఆదాయం వస్తుందని సర్కారు వివరించింది. ఈ బంగారం పెట్టుబడిద్వారా వచ్చే వడ్డీ ఆ ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని స్టాలిన్ సర్కారు వెల్లడించింది. హిందూ మత దేవాదాయశాఖకు సంబంధించిన ఒక విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్‌బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరుచొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోనిమరియమ్మన్ ఆలయంనుంచి అత్యంత భారీగా అంటే 424 కిలోలబంగారం వచ్చింది. హెచ్‌ఆర్ అండ్‌సిఇ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది.



## వక్ఫ్‌సవరణచట్టంపై గడువుకోరిన కేంద్రం

### వచ్చేనెల 5కు వాయిదావేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వక్ఫ్ సవరణ చట్టంపై విచారణను సుప్రీం కోర్టు వచ్చేనెల 5కు వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ పరిస్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించింది. వక్ఫ్‌సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని దస్త్రాలు దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం, ఈ సమయంలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో నియామకాలు జరపరాదని తెలిపింది. వక్ఫ్ ఆస్తులుగా కోర్టులు ప్రకటించిన వాటిని డినోటిఫై చేయరాదని కూడా స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తరఫున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందుకు అంగీకరించారు. దీంతో సుప్రీం కోర్టు తదుపరి విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుందు ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్ అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ ప్రతిపాదించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని చెప్పింది. ఈ మేరకు వక్ఫ్ (సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇటీవలె పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 8 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

## బెంగాల్ 25వేలమంది టీచర్లకు సుప్రీం ఊరట

### కొత్త టీచర్లు నియమించేవరకూ కొనసాగవచ్చని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పశ్చిమ్ బెంగాల్‌లో ఉద్యోగాల నుంచి తొలగించిన 25 వేల మంది టీచర్లకు సుప్రీంకోర్టు భారీగా ఊరట కలిగించింది. కొత్త రిక్రూట్‌మెంట్ పూర్తయి.. కొత్తవారు ఉద్యోగాల్లో చేరే వరకూ వారిని కొనసాగించడానికి అనుమతించింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదని, వారిభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. బెంగాల్‌లో వెలుగుచూసిన ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కుంభకోణం ఆ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ గుర్తించిన సుప్రీంకోర్టు.. ఆ 25 వేల మంది టీచర్లను ఉద్యోగాల నుంచి తొలగించాలని ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు మాత్రం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం డెడ్‌లైన్ విధించింది. కొత్త రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్‌ను మే 31లోగా విడుదల చేయాలని.. ఈ నియమాక ప్రక్రియ డిసెంబరు 31 నాటికి పూర్తిచేయాలని ఆదేశించింది. 9, 10, 11, 12 తరగతుల అసిస్టెంట్ టీచర్లకు సంబంధించిన మేరకు దాఖలైన అభ్యర్థనను మేము ఆమోదించామనే అభిప్రాయంలో ఉన్నాం. అయితే, కొన్ని షరతులకు లోబడే ఇది వర్తిస్తుంది.

కొత్త నియామకాల కోసం ప్రకటన మే 31వ తేదీ లోపల నోటిఫికేషన్ విడుదల చేయాలి.. పరీక్షతో సహా మొత్తం నియామక ప్రక్రియ డిసెంబర్ 31వ తేదీకి పూర్తికావాలి. రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ మే 31లోపు లేదా అంతకు ముందు ఒక అఫిడవిట్ దాఖలుచేయాలి. అందులో ప్రకటన కాపీతో పాటు షెడ్యూల్‌ను కూడా జతచేయాలి. తద్వారా డిసెంబర్ 31లోపు నియామక ప్రక్రియ పూర్తయినట్టు నిర్ధారణ అవుతుంది.. పై విధంగా ప్రకటన విడుదల చేయకపోతే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. బెంగాల్ ప్రభుత్వం 201లో దాదాపు 25 వేల టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నియమాక ప్రక్రియ కోసం నిర్వహించిన పరీక్షలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టాలని కోర్టుల్లో భారీగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అర్హత లేని వారు, తక్కువ మార్కులు వచ్చిన వేలాది మంది అభ్యర్థులను టీచర్లుగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అభ్యర్థుల నుంచి భారీగా లంచాలు తీసుకుని.. అర్హులైన, మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టారని అభ్యర్థులు ఆరోపించారు. కలకత్తా హైకోర్టులో దాఖలైన పిటిషన్ల తర్వాత ఈ కుంభకోణం 2021లో వెలుగులోకి వచ్చింది. ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు మెరిట్ జాబితాలో పైనఉండటం.. మెరిట్ జాబితాలోలేని వ్యక్తులకు ఆఫర్ లెటర్లు రావడం, ఖాళీ ఓఎమ్‌ఆర్ షీట్లు ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయని అభ్యర్థులు ఆరోపించారు. ఓఎంఆర్ షీట్లు తారుమారు, మోసపూరిత ర్యాంక్ జంప్‌లు, అక్రమ నియామకాల కోసం అదనపు పోస్టులు సృష్టించడం వంటివి జరిగాయని అధికారుల దర్యాప్తులో తేలాయి. ఈ కుంభకోణంలో వందల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆధారాలులభించాయి. ఇప్పటి వరకు ఇడి అధికారులు రూ.365 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు.

ఈ క్రమంలో అక్ర మాలను ఆధారాలతో సహా కోర్టులో నిరూపిత య్యాయి. దీంతో సుప్రీంకోర్టు ఏప్రిల్ మొదటి వారంలో తుది తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందంచారు. తన గుండె బండగా మారిందని, తాను ప్రాణాలతో ఉన్నంత కాలం ఏ ఒక్క అర్హుడు అయిన ఉపాధ్యాయుడి ఉద్యోగం పోదని వెల్లడించారు. ఇలా మాట్లాడుతున్నందుకు తనను జైల్లో వేసే అవకాశం కూడా ఉందని.. అయినా తానేమీ భయపడనంటూ వివరించారు.

18-4Pg6exHMNWJQE.qxd:18-4Pg6exHMNWJQE.qxd 18/04/25 12:57 AM Page 1



# నిర్మాణ రంగంలో అనుభవం లేని సంస్థల నుంచి ప్లాట్లు కొనుగోలు చేయవద్దు

## రెరా కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నగరంలో విశ్వ నగరంగా రూపు దిద్దుకుంటోంది. దీంతో నగరంలో పెద్ద ఎత్తన నిర్మాణ సంస్థలు పుట్టుకువస్తున్నాయి. వీటిలో అనేక సంస్థలు నిర్మాణ రంగంలో ఎటువంటి అనుభవం లేనివి ఉండగా, మరికొన్ని సంస్థలు ప్రీలాంచ్ పేరుతో, ఇంకొన్ని సంస్థలు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంటూ జనాన్ని బురిడీ కొట్టిస్తున్నాయి. కనీసం స్థలాన్ని కొను గోలు చేయకుండానే మార్కెటింగ్ చేస్తూ రూ.కోట్లు మూటకట్టుకొని బోర్డులు తిప్పేస్తున్నాయి. ఇప్పటికే లెక్క లేనన్ని సంస్థలు రూ.వేల కోట్లు దండుకొని జెండా ఎత్తేశాయి. అలాగే మరికొన్ని దందాలు సాగిస్తూనే ఉన్నా యి. కనీసం వెంచర్, ప్రాజెక్టుకు అనుమతులు వచ్చాయా? లేదా? అన్న విషయాన్ని తెలుసుకోకుండా కొనుగోలుచేసే కస్టమర్లు ఉన్నన్ని రోజులు ఇలాంటి సంస్థల దోపిడీ సాగుతూనే ఉంటుంది.

తాజాగా మరో రెండు సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి ఆథార్టీ విచారించి జరిమానా విధిం చడమే కాకుండా కస్టమర్లకు న్యాయం చేయాలని సదరు సంస్థలను ఆదేశించింది. ముందే వసూలు చేసిన కృతికృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్, కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ అనే సంస్థ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం మేడిపల్లి సర్వే నం. 215లో శేషాద్రి ఓక్ పేరిట ప్లాట్లను విక్రయిస్తున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ ప్రమోటర్స్, డెవలపర్స్ మాత్రం సేల్‌డీడ్స్ చేయడం లేదు. ఈ సంస్థకు ఎండిగా డి.శ్రీకాంత్, ఎం.శశికాంత్, డి. గోపాల్, రాధాబూక్యాలు డబ్బులు తీసుకున్నారే తప్ప ప్లాట్లు రిజి స్ట్రేషన్ చేయకపోవడంతో రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అథారిటీకి ఫిర్యాదు చేశారు. రెరాలో రిజిస్టర్ చేసు కోకుండా ఎలాంటి ప్రమోషన్ చేయరాదని, మార్కెటింగ్ చేయొద్దని, ప్లాట్లు బుకింగ్ గానీ అమ్మకాలు గానీ సాగించొద్దని రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 లోని సెక్షన్ 3(1) స్పష్టం చేస్తుంది.

శేషాద్రి సిల్వర్ ఓక్ పేరిట రెరాలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదు. కనీసం అప్లికేషన్ కూడా లేదు. కనీసం స్థానిక సంస్థల నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏలో కూడా చేయలేదు. దాంతో ఈ సంస్థకు రూ.9.96 లక్షల జరిమానా విధించారు. ఇక నుంచి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వీరి నుంచి ఎవరూ ప్లాట్లు కొనుగోలు చేయొద్దని రెరా సెక్రటరీ ప్రజలకు సూచించారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఓ డెవలపర్ పైనా రెరా యాక్షన్ లోకి దిగింది. ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి కొనుగోలుదారులకు అప్పగిం చడంలో జాప్యం చేసినందుకు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.

శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలోని వెస్టన్ గెలాక్సీ అనే కమర్షియల్ ప్రాజెక్టుపై దాఖలైన తొమ్మిది వేర్వేరు కేసులను విచారించి ఈ మేరకు ఆదేశాలిచ్చింది. 11 శాతం వడ్డీతో ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది. గోపనపల్లిలో ఈ ప్రాజెక్టులో కమర్షియల్ యూనిట్లను పలువురు కొనుగోలు చేశారు. 2022 జనవరి 26న ఇందుకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. 2024 డిసెంబర్ నాటికి ప్రాజె క్టును పూర్తిచేసి అప్పగిస్తామని ఒప్పందంలో రాసు కున్నారు. ఒకవేళ ఏదైనా జాప్యం జరిగిన చదర అడుగుకు నెలకు రూ.75 చొప్పున అద్దె చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొనుగోలుదారుల పేర్ల మీద కొలెటరల్ ప్లాట్‌ను రిజిస్టర్ చేశారు. కమర్షియల్ యూనిట్ డెలివరీ చేసిన నాడు ఆ ఫ్లాట్ తిరిగి ఇవ్వాలని క్లాజ్ పెట్టుకున్నారు. అయితే, నిర్దేశిత సమయంలోగా సంస్థ ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన పలువురు కొనుగోలుదారులు తెలంగాణ రెరాను ఆశ్ర యించారు. దీనిపై విచారణ జరిపిన రెరా... 90 రోజుల్లోగా కొనుగోలుదారులు చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని రియల్టర్‌ను ఆదేశించింది. అదేవిధంగా ఆ మొత్తం అందుకున్న తర్వాత కొలెటరల్ షాట్‌ను కంపెనీకి తిరిగివ్వాలని కొనుగోలుదారులకు సూచించింది.

# కావలిలో పట్టపగలు నాలుగు ఇళ్లల్లో చోరీలు

## 43 లక్షల విలువైన బంగారు నగలు అపహరణ
## పోలీసులకు సవాళ్లు విసిరిన దుండగులు

**కావలి ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** కావలి పట్టణ టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసులకు సవాళ్లు విసురుతూ పట్టపగలు తాళాలు వేసిన నాలుగు ఇళ్లల్లో దుండగులు ప్రవేశించి దాదాపు 43 లక్షల రూపాయల బంగారు నగలు, వెండి, నగదు చోరీచేశారు. గురువారం జరిగిన ఈ చోరీలు కావలిలో తీవ్రసంచలనం సృష్టించాయి. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటిగంటలోపు తాళాలు వేసిఉన్న నాలుగు ఇళ్లల్లో దుండగులు చోరీచేసి తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు. ఈ నలుగురి ఇళ్లకు సంబంధించి ముగ్గురు టీచర్లు రోజుమాదిరిగా ఇంటికి తాళాలువేసి ఉద్యోగాలకు వెళ్లారు. టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని నార్త్ జనతాపేట, రామాలయం వీధి, కళ్యాణమండపం పక్కన వీధిల్లోని ఇళ్లల్లో ఈ దుండగులు చోరీచేశారు. లలితమ్మ నివాసంలో 50 సవర్లు తూకం కలిగిన బంగారు నగలు, దాదాపు 50వేల రూపాయల నగదు దుండగులు చోరీ చేశారు. టీచర్ లక్ష్మిప్రసన్న నివాసంలో దాదాపు 10 సవర్ల తూకం కలిగిన బంగారు నగలు చోరీకి గురయ్యాయి. టీచర్ అరుణ నివాసంలో 10వేల రూపాయల నగదు అపహరించారు. టీచర్ ఇందిర నివాసంలో దాదాపు కేజీ తూకం కలిగిన వెండిని దుండగులు చోరీచేశారు. అరుణ, ఇందిర నివాసాల్లో బంగారు నగలు గుడ్డల్లో పెట్టడంతో దొంగల కంటపడకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నట్లయింది. నాలుగు ఇళ్లు ఒకే పద్దతిలో చోరీ చేశారు. బీరువాల్లోని గుడ్డలు చిందరవందర చేసి కొన్నిచోట్ల చోరీ చేశారు.

నాలుగు ఇళ్లల్లో పట్టపగలు చోరీజరిగిన విషయాన్ని తెలుసుకుని కావలి డీఎస్పీ శ్రీధర్, వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. బాధితులతో మాట్లాడారు.

క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించింది. కావలిలో ఏ నోటవిన్నా ఈ నాలుగుఇళ్ల చోరీ ప్రస్తుతం వినిపిస్తుంది.

# జూన్ 9న ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్ బైపాస్‌రోడ్డు కూడలి సమీపంలో జూన్ 9వ తేదీన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటి, కోర్ కమిటి ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు భువనేశ్వరి పీఠాధిపతి శ్రీకమలానంద భారతి స్వామి వారిని కలుసుకుని ఆహ్వాన పత్రిక అందజేసి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. కోర్ కమిటి ప్రతినిధులు పి వెంగళరావు, పి నరేంద్ర, సంకా భాస్కర్, నోముల రఘు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాల వద్ద ఎటువంటి పనులు చేపట్టవద్దు

## పాతబస్తీ మెట్రో నిర్మాణంపై హైకోర్టు కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** హైదరాబాద్‌లోని పాతబస్తీలో మెట్రో నిర్మాణ పనులపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన పిటీషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ అనే ఫౌండేషన్ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. దానిలో భాగంగా మెట్రో నిర్మాణం వల్ల పాతబస్తీలోని పలు చారిత్రక కట్టడాలు దెబ్బ తింటున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం లేకుండా చూస్తున్నామని, చారిత్రక కట్టడాలను కూలగొట్టడం లేదని కోర్టుకు తెలిపారు. పరిహారం చెల్లించాకే స్థలాలు సేకరించి నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి అదనపు అడ్వకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కొంత సమయం కావాలని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ పాత బస్తీ లోని మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం చేయకూడదని ప్రభుత్వానికి సూచించింది. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాల వద్ద ఎలాంటి పనులు చేపట్టకూడదని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నెల 22 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన హైకోర్టు, పిటిషన్‌పై తదుపరి విచారణను అదేరోజుకు వాయిదా వేసింది.

# రూ. 4వేల కోట్ల ఫీజు బకాయిలు, హాస్టళ్ల మెస్ బిల్లులు చెల్లించాలి

## డిప్యూటీ సిఎం భట్టితో ఆర్.కృష్ణయ్య చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్,పీజీ, డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటన్ విడుదల చేయాలని,బిసి కాలేజీ హాస్టళ్ల మెసి బిల్లులు,ఇంటి అద్దెలు,కరెంట్ బిల్లులు చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో బిసి ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, గొరిగి మల్లేశ్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య,భట్టి విక్రమార్యతో 'ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్క్రీమ్ ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా ఉంది. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో గత నాలుగేళ్లలో 4,000 కోట్ల బకాయిలు పేరుకపోయాయి. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నాడు. ఫీజులు ప్రభుత్వం సకా లంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యా జమాన్యాలు విద్యార్థులను పీజాలు ఇట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. అలాగే నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని వ ల్లా ల o గా విద్యార్థులు తీవ్ర అల్పందులకు గురవుతున్నారు. కూర గాయలు, గుడ్ల బిల్లులు, నూనెలు ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు సరుకులు సరఫరా చేసే వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లో ఉన్నాయి.అద్దెలు కూడా చెల్లించడం లేదు. యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు'అని డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన డిప్యూటీ సిఎం హాస్టల్ మెస్ బిల్లులు,



అద్దె బకాయిలు మూడు నాలుగు రోజుల్లో విడుదల చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణను ఆదేశించారు. బడ్జెట్ విడుదల చేయకపోతే హాస్టళ్లు ఎలా నడుస్తాయని, వెంటనే విడుదల చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్లు న్యాయమైనవని త్వరగా పరిష్కరించాలని తెలిపారు.

# 97వ సారి రక్తదానం చేసిన ప్రధానోపాధ్యాయుడు నేలవెల్లి రమేష్‌బాబు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ప్రాణాపాయంలోవున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆదుకోవటం ఆ ఉపాధ్యాయుడు తన జీవిత లక్ష్యంలో ప్రవృత్తిగా ఎంచుకుని ఆదర్శంగా నిలిచారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన ఒక మహిళకు గురువారం అత్యవసరంగా గర్భసంచి తొలగించే శస్త్రచికిత్స చేయాల్సి ఉండగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సామాజిక మాధ్యమ గ్రూపు ద్వారా సమాచారం తెలుసుకున్న రమేష్‌బాబు వెంటనే వెళ్ళి రక్తదానం చేశారు. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ కాలేజీ చదువుతున్న రోజుల్లో అనేకమార్లు ఆయన రక్తదానం చేస్తుండటాన్ని గమనించి తాను కూడా ఆపదలోవున్న వారికి రక్తదానం చెయ్యాలని సంకల్పించానని ఇప్పటికి 97 సార్లు రక్తదానం చేశానని రమేష్‌బాబు తెలిపారు. అలాగే తన కుమారుడు నిఖిల్‌బాబు ట్రాన్స్‌కో ఏఇగా పనిచేస్తూ రక్తదానం యజ్ఞంలో భాగస్వామి అయ్యాడని, తన సోదరుడుఅప్పారావు కూడా ఇదే స్ఫూర్తితో ఆపదలోవున్న వారికి రక్తదానం చేస్తున్నాడని చెప్పారు. కాగా ఈసందర్భంగా రమేష్‌బాబును పలువురు అభినందించారు.

# యుజిసి నెట్-2025కు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్(జేఆర్ఎఫ్), అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల భర్తీతోపాటు పిహెచ్‌డీ చేయడానికి అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) దరఖాస్తుల స్వీకరణను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రారంభించింది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు ప్రకటించింది. మొత్తం 85 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనుంది. మే 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది.

# ముగిసిన ఎస్ఎ-2 పరీక్షలు

## 24 నుంచి వేసవి సెలవులు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 1వ తరగతి నుంచి 9వ వరగతి విద్యార్థులకు సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు గురువారంతో ముగి శాయి. ఈ నెల 9న ప్రారంభమైన ఎస్ఏ-2 పరీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. 9వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించిన ఎస్ఏ-2 పరీక్షల మూల్యాంకనాన్ని 22లోపుగా పూర్తి చేయాలని పాఠశాల విద్య శాఖ అధికారులు డిఈవోలు, ఎంఈవోలు, హెడ్మాష్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ నెల 22 వరకు మూల్యాంకన పూర్తి చేసి .. ఈ నెల 23న నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటిఎం)లో విద్యార్థులకి సంబంధించిన ఫలితాలను విడుదల చేయాలని ఇప్పటికే పాఠశాల విద్య డైరక్టర్ నరసింహారెడ్డి అధికారులకు ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతి పాఠశాలలో ఈనెల 20వ తేదీ లోపు సీసీఈ మార్క్స్ ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు.

## నేటి ప్రజావాణి 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్ (బేగంపేట), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ఏప్రిల్ 18(నేడు) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం గుడ్‌ఫ్రైడే కారణంగా 22వ తేదీ మంగళవారానికి వాయిదా వేసారు. దరఖాస్తుదారులు ఈ మార్పును గమనించి ఏప్రిల్ 18వ తేదీ శుక్రవారం కాకుండా ఏప్రిల్ 22న (మంగళవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ప్రజావాణి అధికారులు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# పిల్లలను చంపి.. మేడపై నుండి దూకి గృహిణి ఆత్మహత్య

## కుటుంబకలహాలు, ఆనారోగ్య సమస్యలే కారణమంటూ లేఖ

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఏప్రిల్ 17, ప్రభాత వార్త:** కుటుంబ కలహాలకు తోడు పిల్లలూ, తానూ ఆనారోగ్య సమస్యలతో సతమమవుతున్న ఓ గృహిణి తన ఇద్దరు కొడుకులను వేట కొడవలి తో నరికిచంపి తానూ ఆత్మహత్య చేసుకున్న సంఘటనతో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలాజీ లేఅవుట్‌లో తీవ్రసంచలనం చోటు చేసుకుంది. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, తేజశ్రీరెడ్డి(35) దంపతులు పన్నెండేళ్లక్రితం నగర శివారు జీడిమెట్ల పారిశ్రామికవాడకు వచ్చి గాజుల రామారం సమీపంలోని బాలాజీ లేఅవుట్ సహస్ర మహేశ్ హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో నివాస ముంటున్నారు. భర్త వెంకటేశ్వర్‌రెడ్డి జీడిమెట్ల పారిశ్రామికవాడలోని గ్రాన్యువల్స్ ఇండియా కెమికల్ కంపెనీలో ఉద్యోం చేస్తు కుటుంబాన్ని పోశిస్తున్నాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తేజశ్రీరెడ్డి తన ఇద్దరు కుమారులైన హర్షిత్‌రెడ్డి(11)ని మొదటగా వేటకొడవలితో గొంతుకోసి చంపేసింది. అనంతరం చిన్న కుమారుడు ఆశీస్‌రెడ్డి(8)ని కూడా కత్తితో నరికిచంపిన తేజశ్రీ ఆమె నివసిస్తున్న అపార్ట్‌మెంట్ ఆరవ అంతస్థుపైకి వెళ్లి మేడపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టుపక్కల వారు ఇచ్చిన సమాచారంతో జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న ఆమె చిన్నకుమారుడు ఆశీష్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మరణించాడు. అంతకుముందే ఆమె రాసిన నాలుగు పేజీల సూసైడ్ నోట్‌లో భర్త వేధింపులతోపాటు గతకొన్ని సంవత్సరాలుగా తనకు, తన పిల్లలకు తీవ్ర ఆనారోగ్య సమస్యలు ఉండటంతో పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొంది. దీనికితోటు కుటుంబకలహాల నేపథ్యం రాసి తనకు జీవితంపై విరక్తి చెందినట్లు పేర్కొన్నట్లు డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.

పూర్తివివరాలను సేకరించి విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. తేజశ్రీరెడ్డి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పాటు వివివిధ కోణాలలో శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తుందని ఆయన తెలిపారు

# శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

## ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదు

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్



**వేములవాడ, ప్రభాతవార్త:** శృంగేరి పీఠం అనుమతులతోనే రాజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం సందర్భంగా చేపట్టనున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాస్తు ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, కాళ బైరవ స్వామి, దక్షిణామూర్తి, వీరభద్రస్వామి, ఆంజనేయ స్వామి, సూర్య భగవానుడు, జ్వాఆలా ముఖి వంటి 8 ఉప ఆలయాలపై తదుపరి పాటించాల్సిన మార్గం, శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలు, ఏకాంతంగా జరుగుతాయని, ఎటువంటి లోటు పాట్లు ఉండవని తెలుపుతూ అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులను ఈ నెల 27వ తేదీన శృంగేరి పీఠం నుంచి పొందాలని అన్నారు. ఉప ఆలయాలకు ఎక్కడ కూడా అభివృద్ధి పనులలో భాగంగా మూల విగ్రహాలను కదపకుండా కాశి, జోగులాంబ దేవాలయ పరిధిలో ప్రతిపాదించిన మాదిరిగా ఎటువంటి దోషాలు లేకుండా మాత్రమే అభివృద్ధి అవుతుందని, శృంగేరి పీఠం నుంచి అనుమతులు పొంది, వారు సూచించిన మార్గాలను మాత్రమే అనుసరిస్తూ అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఆగమ, వాస్తు శాస్త్రాలకు విరుద్ధంగా ఎటువంటి పనులు చేయడం ఉండదని తెలిపారు. ప్రస్తుతం 76 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భూసేకరణ పెండింగ్ లేదని తెలిపారు. ఆలయ నిర్మాణ పనుల మానిటరింగ్ కమిటీని జూన్ నెలలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 27 నాడు శృంగేరి పీఠం మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమావేశంలో ధార్మిక సలహాదారులు గోవింద చారి, స్థపతి వల్లి నాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఈ వినోద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఆర్అండ్‌బి సిఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, సిఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఎస్ఈ బి.లక్ష్మణ్, ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులున్నారు.

## కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి అండగా నిలిచిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** వీధి కుక్కల దాడిలో గాయపడి కోమాలో ఉన్న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ ప్రాంతానికి చెందిన చిన్నారి హారిక వైద్యానికి సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుక

# బిజెవైఎం వినూత్న నిరసన ప్రదర్శన



బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్‌లో కేసులో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడి చార్జి షీట్‌లో చేరి ్చతే, దీన్ని వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున ్న కాంగ్రెస్ పార్టీ ఆందోళ నలకు కౌంటర్‌గా బిజె వైఎం గురువారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించింది.

బిజె వైఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో కార్య కర్తలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ ఖైదీ దుస్తుల వేష ధారణ లో ఉన్న ఫొటోలను వినూత్నంగా ప్రద ర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, అగ్రనేతలకు వ్యతి రేకంగా కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ట్రాఫిక్‌కు పెద్దఎత్తున అంతరాయం ఏర్పడి, ఉద్రి క్తత పరిస్థితి వచ్చింది. దీంతో పోలీసులు కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. అంతకు ముందు బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలను మధ్యపెట్టెందుకు కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం సిగ్గు చేటని విమర్శించారు.

స్కాములు చేసిన దొంగలే పెద్ద మనుషులుగా సమాజంలో చెలామణి అవుతుంటే సమాజం సిగ్గుపడుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి చిత్తశుద్ధి ఉంటే తమ నిజాయితిని నిరూపించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇడి రాజ్యాంగ బద్ధంగా తన పనిని చేసుకుపోతుంటే నిజాయితీపరులైన ఇడి అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

# విద్యామంత్రిగా ఉండగా ఒక్క డిగ్రీకాలేజీ కూడా ఎందుకు రాలేదు?

## వందపడకల ఆస్పత్రి జిఒ ఇస్తే ఆపింది నీవుకాదా..?

## ఎమ్మెల్యే కడియంపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రోజు రోజుకు రెండు నియోజకవర్గాలైన జనగామ - స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేల మధ్య మాటలయుద్ధ పెరిగిపోతుంది. ఈనేపథ్యంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్దగల ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి శిష్యుడు కడియం శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, చుక్క నీరు తెచ్చిన మొఖమేనా నీది అని ప్రశ్నించారు. ఇరవై ఏళ్లు ఘన్‌పూర్ ప్రజలు కడియంను తిరస్కరించారని, తిరిగి మళ్లీ గులాబీ జెండాతోనే గెలిచాడన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రిని మంజూరు చేయించి జీవో ఇస్తే ఆపింది కడియం శ్రీహరి కాదా అని, రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కాలేజి ఎందుకు రాలేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. గులాబీ మాట నీ నోట ఎత్తినంత వరకు ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించారని విమర్శించారు. ఒక్క ఎకరంకు ఒక్కకాలువకు ఒక్క చెరువుకు నీళ్లు తెచ్చిన మొఖమేనా నీదని అడుతున్నానని, టీడీపీ హయాంలో నీళ్ల చుక్కలేదు.. కాంగ్రెస్ హయాంలో నలభైవేల ఆయకట్టుకు ఇచ్చింది, కేసీఆర్ హయాంలో 5.25వేల ఎకరాల ఆయకట్టు నీరు ఇచ్చిందన్నారు. 119 నియోజక వర్గాలకంటే మేమే ఎక్వుగా తరలివస్తామన్న కార్యకర్తలకు ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

11gnt.qxd:18-04pg7exHMNWJQE.qxd 18/04/25 12:52 AM Page 1



# మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టుకు రూ.11,693 కోట్లు రుణం

## అభివృద్ధి పనులకు నిధుల సమీకరణకు జైకాతో చర్చలు

## జైకా వైస్‌ప్రెసిడెంట్ షోహెయ్ హరాతో రేవంత్ బృందం సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఏప్రిల్ 17:** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధుల సమీకరణకోసం తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా) ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకా, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

మాచర్లటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: నియోజకవర్గ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి చంద్రబాబు రుజువు చేశారని ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల నియోజకవర్గ తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించి, వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైందని, మాల, మాదిగ సహా 59 కులాలు, ఉపకులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించారన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078 మంది. వీరిలో మాదిగలు 67,02,609 కాగా, మాలలు 55,70,244. మాదిగల జనాభా మాలలకంటే 11,32,365 మంది ఎక్కువ అని అన్నారు. 1997లో ఏబీసీడీ గా వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వర్గీకరణ ఉద్యమం ఉప్పెనలా సాగరడంతో షెడ్యూల్డ్ కులాల మధ్య నెలకొన్న సామాజిక అసమానతలు అధ్యయనం చేసేందుకు 1996 సెప్టెంబరు 10న రామచంద్రరాజు కమిషన్‌ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేషన అసెంబ్లీలో ఈ డిమాండ్‌కు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. 1997 జూన్ 6న ప్రభుత్వం జీవో ద్వారా షెడ్యూల్డ్ కులాల కోటాను వర్గీకరించింది. ఈ జీవో ప్రకారం ఎస్సీలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదంతో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఎ-గ్రూపులో రెల్లి సహా 12 కులాలు, బి- గ్రూపులో మాది సంబంధిత 18 కులాలు, సి-గ్రూపులో మాల కులస్థులతోపాటు మరో 24 కులాలు, డి-గ్రూపులో ఆదిఆంధ్ర కులాలను చేర్చారని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని ధర్మాసనం తుది తీర్పు ఇచ్చిందన్నారు. కేబినెట్ ఆమోదంతో ఎస్సీలందరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీ కార్పరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాస్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బొల్లెద్దుల ప్రకాష్‌బాబు, జిల్లా తెదేపా ఎస్సీ సెల్ సోషల్ మీడియా అధ్యక్షులు కలివెల మరియదాసు, ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదిరాల ప్రసాద్, అయిదు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితర మాల, మాదిగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష

**గుంటూరు తూర్పు,ఏప్రిల్17,ప్రభాతవార్త :** నూతనంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన హాజీ హసన్ బాషా గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు హజ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని



ఆయన చెప్పారు పార్టీలో సుదీర్ఘకాలంగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముచిత స్థానం అప్పగించారని తన అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి తెలుగుదేశం ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు పెంచుతానని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఏటా హజ్ యాత్రకు ముస్లిం సోదరులు అత్యధిక



సంఖ్యలో వెళుతూ ఉంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ముస్లింల పక్షపాతిగా పేరుందిన చంద్రబాబు నాయుడు భవిష్యత్తు కాలంలో ముస్లింల భవిష్యత్తుకు సువర్ణ అధ్యాయాన్ని లిఖిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఇతర పార్టీ నాయకులకు హాజీ హసన్ భాష కృతజ్ఞతలు తెలిపారు.

# తితిదేను స్వార్థ రాజకీయాలకు బలిచేశారు: యాగంటి

**మాచర్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పవిత్రమైన తితిదేను తమ స్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంస రచన చేయాలన్నదే జగన్ వైకాపా నేతల పన్నాగం అని తెదేపా సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఎక్కడో చనిపోయిన గోవుల ఫొటోలతో తితిదేని, హిందూధర్మాన్ని అన్యమతస్తుడైన భూమన కరుణాకరరెడ్డి బదనాం చేస్తున్నాడని, భూమనలో ఉన్న పళంగా తితిదే, గోవులపై వాత్సల్యం, ప్రేమ ఉప్పొంగాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు గోమరణాలను రాజకీయం చేస్తున్నారని తెలిపారు. తిరుమల లడ్డూని మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు, ఓట్ల కోసం పంచి పెట్టినప్పుడు భూమనకు తితిదే ప్రతిష్ట గురుకురాలేదా అని అన్నారు. తిరుమల వెంకటేశుడు కేవలం నల్లరాయి, దాన్ని పెకిలించివేస్తే మాత్రం తప్పేమిటని తూలనాడిన భూమన నేడు జరదని దాన్ని జరిగినట్లుగా ప్రచారం చేస్తూ గోమరణాలతో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైకాపా పాలనలో రథాలు తగులబడ్డా, విగ్రహాలు నరికివేయబడ్డా, ఆలయాలు కూల్చినా, ఆఖరికి సాధాసీదా గుడులు మొదలు ప్రసిద్ధ క్షేత్రాల్లో నిధులు సొంతపార్టీవారే స్వాహా చేశారన్నారు. భూమన కుటుంబం ఆచరించేది, విశ్వసించేది ఇతర మతం. మరి అపనిందలు, అసత్య ప్రచారం తితిదేపై, హిందూధర్మంపై ఎందుకు



భూమనా? అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమార్జన కోసం ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తితిదే సొమ్మును భూమన దారి మళ్లించలేదా? సాక్షాత్తు ఏడు కొండలను అయిదు కొండలుగా మార్చే కుట్రలకు తెరలేపింది భూమన కాదా? తాను చేసిన తప్పుల్ని, అపచారాల్ని కప్పిపుచ్చుకోవడానికి తన మనిషి హరినాథ్‌రెడ్డిపై ఉన్న అభిమానంతనే భూమన పనిగట్టుకొని మరీ తిరుమలపై గోశాలపై విషం చిమ్ముతున్నాడనేది కాదనలేని సత్యం. తితిదే గోశాలలో 100 ఆవులు చనిపోయాయనే భూమన, వైకాపా నేతల ప్రచారమంతా అసత్యం. అభూత కల్పన. ఎక్కడో మరణించిన గోవుల ఫొటోలు తితిదే గోశాలవని నమ్మించేందుకు భూమన చేస్తున్న ప్రయత్నాలు చిన్న పిల్లల కుప్పిగంతుల్ని తలపిస్తున్నాయి నిన్నటి వరకు శవాలతో రాజకీయం చేసిన వైకాపా నేతలు, ఇప్పుడు పవిత్రమైన గోవుని వాడుకుంటున్నారు. పవిత్రమైన తితిదేని తమ స్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంస రచన చేయాలన్నదే జగన్, వైకాపా నేతల పన్నాగం అని యాగంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బెట్టింగ్ యాప్‌లో నష్టం.. విద్యార్థి బలవన్మరణం

**హైదరాబాద్ (అత్తాపూర్) ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** బెట్టింగ్ యాప్ భారిన పడి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్తాపూర్ రెడ్డిబస్తీలో చోటుచేసుకుంది. సిఐ నాగేశ్వర్‌రావు వివరాల ప్రకారం.. గద్వాల్ జిల్లాకు చెందిన పవన్ అత్తాపూర్‌లో రెడ్డి బస్తిలో నివాసం ఉంటూ మాసబ్ ట్యాంక్ జెఎన్‌టియులో ఎమ్ టెక్ చదువు తున్నాడు. ఈ క్రమంలో యాప్స్‌లో బెట్టింగ్‌కు పాల్పడిన పవన్ ఒకేసారి 1లక్ష పోగొట్టుకున్నాడు. తరవాత తన వద్ద ఉన్న ఐఫోన్, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను అమ్ముకొని బెట్టిం గ్‌కు పాల్పడ్డాడు. చదువు కోసం తల్లిదండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్‌యాప్‌లో పెట్టి మోసపోయాడు. చివరికి ఒక్క రూపాయి కూడా లాభం రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థి పవన్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డడంతో కుటుంబసభ్యులు తీవ్రవిషాదంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ సంస్కృతి చాటేలా నిర్వహించాలి

## టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలిప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి సమీతెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విశిష్ట సంస్కృతులకు కొలువైన తెలంగాణ వైభవం ఒక్క హైదారాబాద్ నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉందని, ఆయా ప్రాంతాలకు ప్రపంచ దేశాల సుందరీమణులను తీసుకెళ్లి వాటి గొప్పతనాన్ని వివరించాలని అన్నారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా అందాల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. విదేశీ పర్యాటకులను ఆకర్శించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధి తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా వేదికల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. వివిధ వేదికల్లో వేడుకలు నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని సుచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలను ఇందులో భాగాస్వాములను చేయాలన్నారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబా, క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ సోని బాలదేవి, యుజవన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటుశ్వర్లు, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు .

### టూరిజం స్టేక్‌హోల్డర్స్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మంత్రి

ప్రపంచం ఎంత శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే అంతే వేగంతో ఆతిథ్య, టూరిజం రంగాలు కూడా వృద్ధి చెందుతున్నాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. టూరిజం ప్లాజాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్) ఆధ్వర్యంలో యూరోపియన్ యూనియన్ సహాకారంతో నిథిమ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రాజెక్ట్ కు సంబంధించిన టూరిజం స్టేక్‌హోల్డర్స్ వర్క్‌షాప్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసిన లాంఛనంగాప్రారంభించారు. నిథిమ్ విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. అనంతరం వెబ్ సైట్ ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. యూరోపియన్ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి చొరవ తీసుకున్నందుకు డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబాను మంత్రి జూపల్లి అభినందించారు. ఈ సదర్భంగా లాట్వియా లోని విడ్జెమ్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ అగిట, పోర్చుగల్ లోని ఇన్‌స్టిట్యూటో పాలిటెక్నికో డి సెటుబల్ ప్రొఫెసర్ దురాటే జారా బ్రాసిల్, పాండిచ్చేరి యూనివర్శిటీ ప్రొఫెసర్ సంపద కుమార్ స్వైన్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కర్ణాటక అసోసియేట్ ప్రొఫెసర్,హెడ్ డాక్టర్ జి. మహేందర్, ఇతర కన్సార్టియం సభ్యులను మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించారు.

# అకాల వర్షాలతో ఆగమాగం

## నీటి పాలైన యాసంగి పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు అకాల వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కామారెడ్డి జిల్లాల్లో దెబ్బతిన్న పంటలతో రైతులు తల్లడిల్లిపోయారు. కల్లాల్లోని ధాన్యం, మిర్చి, మక్కలు వరదపాలు కాగా, పలు జిల్లాల్లో వరి, మక్క పంటలు, మామిడి కాయలు నేల వాలిపోయాయి. మరోపక్క ఈదురుగాలులకు కల్లాల్లోని పరదాలు చెల్లాచెదురుకావడంతో చేతికందివచ్చిన పంట నీటిపాలైంది. ప్రధానంగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి, మొక్కజొన్న తడిసిపోయాయి. ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో కాంటాలకు సిద్ధంగా ఉన్న ధాన్యంపై అడుగు మేర నీళ్లు చేరడంతో అన్నదాతలు ఆ నీళ్లను బకెట్లతో ఎత్తిపోశారు. అర్ధరాత్రి కావడంతో ఎక్కువమంది రైతులు ఆరబెట్టిన ప్రదేశాలకు చేరుకోలేక పోయారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. కల్లూరు మండలంలో పొలాల్లో వరి పంట నేలమట్టమైంది. ఖమ్మం మార్కెట్‌లో యార్డులో మిర్చి బస్తాలు తడిశాయి. వైరాలో అత్యధికంగా 3.4 సెంమీ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కురవడంతో పంటలకు నష్టం వాటిల్లింది. మహబూబాబాద్ మండలంలో ఓ మోస్తరు వాన పడింది. నర్సింహులపేట మండలంలో 150 ఎకరాల్లో వరిపంట నేలవాలి వడ్లు రాలిపోయాయి. ఉమ్మడివరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చాలా చోట్ల మామిడికాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడికాయలు నేలరాలగా అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

# పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటి నాలెడ్జ్ హబ్

## ప్రభుత్వ లక్ష్యం 5 లక్షల మందికి ఉపాధి

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 17:** పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం గా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో ఎఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# 26.7 కేజీల గంజాయి పట్టివేత

## రెండు కేసుల్లో ఇద్దరి అరెస్టు

## తొమ్మిది మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ధూల్‌పేట్‌లో గంజాయి అమ్మకాలకు అక్ర మంగా దిగుమతి చేసుకున్న 25.230 కేజీల గంజాయిని ఎస్‌టిఎఫ్ బృందం పట్టుకుంది. ఇదే టీమ్ మరో 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. తాము పట్టుకున్న మొత్తం 26.7 కేజీల గంజాయి విలువ రూ.13.50 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు టీంలీడర్ అంజిరెడ్డి తెలిపారు. ధూలపేటలో రాణి అవంతిబాయ్ విగ్రహం సమీపంలో ఒరిస్సా నుంచి దిగుమతి చేసుకున్న గంజాయిని తీసువెళుతున్న అకాష్‌సింగ్‌ను ఎస్‌టిఎఫ్ ఏ టీమ్ సిబ్బంది పట్టుకుని ఆ వ్యక్తిని, గంజాయిను ధూలపేట్‌లో అప్పగించినట్లు తెలిపారు. కేసుతో సంబంధం ఉన్న లఖన్‌సింగ్, సం జయ్‌సింగ్, జ్యోతి బాయ్, అనంద్‌సింగ్, మణిష్‌సింగ్, దీప, నిరంజన్ కుమార్‌లపై కూడ కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు. జియాగూడ పీలాకాశీ శివ మందిర్ సమీనంలో గంజాయిని అమ్మకాలు జరుపుతున్న భద్రి నారాయణ్‌సింగ్‌ను ఎస్‌టిఎఫ్ ఏ టీమ్ పట్టు కున్నారు. నిందితుడి వద్ద ఉన్న 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బంగ్లా వాలా అజయ్‌సింగ్, మంజు దేవి లకు సంబంధం ఉండడంతో వారిపై కూడ కేసునమోదు చేసినట్లు తెలిపారు.

### ఎక్సైజ్ ఎస్ఐ బానాల మురళీకృష్ణకు క్యాష్ అవార్డు

భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేసిన సమయంలో పట్టుకున్న గంజాయి కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల శిక్షతో పాటు రూ. 20 వేల జరిమాన పడే విధంగా కేసు రాసిన బానాల మురళీ కృష్ణకు గురువారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి చేతులమీదుగా క్యాష్ అవార్డును అందించారు. ప్రస్తుతం ఊట్నూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా మురళీ కృష్ణ పనిచేస్తున్న ఆయన 2023 భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో పని చేసిన సమయంలో 28 కేజీల గంజాయిని రవాణ చేస్తు న్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ నిందితుడికి శిక్షపడేలా కేసును, సాక్షులను ప్రవేశపెట్టడంలో కీలకపాత్ర వహించిన మురళీకృష్ణకు అబ్కారీ భవన్ ప్రధాన కార్యాలయంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ చాంబరులో క్యాష్ అవార్డును అందించారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి తదితరులు ఉన్నారు.

# ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు

## -కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్17,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 19న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈవేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో నగరంలో జీఎంసి తీసుకుంటున్న చర్యలు, ప్రజాల సహకారం, భాగస్వామ్యంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ప్రత్యేక అంశాల ప్రాతిపదిన చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ శనివారం ఈవేస్ట్ నిర్వహణపై చేపట్టనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈవేస్ట్ సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈవేస్ట్ అందించే ప్రజలు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచించారు. సిఆర్డీఏ చేపట్టిన ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్3 విస్తరణ పనుల్లో భాగంగా స్వర్ణభారతి నగర్ లో ప్రభావితమయ్యే



ఆక్రమణదారుల్లో అర్హులకు ప్రభుత్వం నుండి ఇప్పటికే ఇంటి పట్టాలు అందాయని, అనర్హులకు అందవని తెలిపారు. విస్తరణలో నష్టం జరిగే ఇళ్లకు చట్ట ప్రకారం నష్ట పరిహారం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీ, ఈ ఏడాది పన్ను అంతా ఒకేసారి చెల్లిస్తే మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ గడువు ఈ నెలాఖరు వరకే ఉన్నందున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా పన్ను చెల్లించని వారిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, అనధికార మీడియా డివైస్ డిస్ప్లే బోర్డ్ లను స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జీఎంసినే తొలగిస్తుందని స్పష్టం చేశారు. అనధికార లే అవుట్స్ ని ఉపేక్షించబోమని, ఇప్పటికే కొన్ని తొలగించామని, తిరిగి కొందరు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలోని ప్రతి కమర్షియల్ సంస్థ జీఎంసి నుండి డి ఓ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలి, లేని వాటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అపరాధ రుసుం లేదా సీజ్ చేస్తామని తెలిపారు. అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్ లను సచివాలయాల వారీగా ప్రత్యేక బృందాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని, అనధికార ట్యాప్ కనెక్షన్ లు కల్గి ఉండడం చట్టరీత్యా నేరం, వారిపై చర్యలు తప్పవన్నారు. జీఎంసి నుండి తీసుకున్న నిర్దేశిత ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేపట్టేవారి నిర్మాణాలు నిలిపి వేయడం, ప్లాన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి, వచ్చే నెల నుండి పటిష్టంగా నిషేధం అమలు చేస్తామన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా పుట్ పాత్ కి వెనుకనే పెట్టుకోవాలని, త్వరలో రెండో వెండింగ్ జోన్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్ల పక్కన అనధికార వాహనాల పార్కింగ్ నిషేధమని, ఇక నుండి అటువంటి వాహనాలను జీఎంసి సిబ్బంది తొలగిస్తారన్నారు. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇస్తున్నామని, స్పందించని వారి స్థలాలను జీఎంసి స్వాధీనం చేసుకుంటాన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను సోమవారం నుండి పునః ప్రారంభంకు చర్యలు తీసుకుంటామని, సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల మేరకు తగిన జాగ్రత్తలతో ఆపరేషన్లు జరిగేలా చూస్తామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి పథంలో క్లీన్, గ్రీన్ గుంటూరుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

# మున్నేరులో మునిగి ఇద్దరు మృతి

**క్రైమ్ ఖమ్మం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** ఇంట్లో కుటుంబసభ్యులకు క్రికెట్ ఆడటానికి చెప్పి బయలుదేరివెళ్లారు, ఈత రాకపోయినా ఇద్దరు సాహసించి ఈ ప్రమాదాన్ని తెచ్చుకున్నారు. మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చుకోవడానికి నీటిలోకి దిగారు. వెరసి నీటిలో కాలుజారిపడి కొట్టుకుపోయి మృతి చెం దారు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా కానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ పరిధి గురువారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రడం భాను ప్రకాష్ కథనం ప్రకారం.. ఉదయం 6:30 గంటలకు ఖమ్మం నగరం గుట్టలబజారు చెందిన విద్యార్థి, గాంధీచౌక్ సాయిబాబాగుడి ప్రాంతానికి చెందిన మరో విద్యార్థి ఇద్దరు స్నేహి తులు. వీరిద్దరూ దానవాయిగూడెం మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఈత నేర్చు కోవడానికి నీటిలో దిగారు. గుట్టలబజార్ నివాసి కూచిపూడి బిన్విత్ (16) గాంధీ చౌకు చెందిన అన్నం కిరణ్‌తేజ (16) ఈ ప్రమాదంలో మృతి చెందారు. వేసవి సెలవులు కావడంతో సరదాగా క్రికెట్ ఆడుకుంటామని చెప్పి వెళ్లిన విద్యార్థులు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఇరువురు కుటుంబాలలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. మృతులిద్దరి తండ్రులు సుబ్బారావు, ముద్దు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నీట మునిగిన మృతదేహాలను బయటకుతీసి శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం వారిద్దరు మృతదేహాలను మృతుల బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల గ్రాండ్‌ప్రీలో
# హంపి, హారిక తొలి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో మూడో రోజు భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక సత్తా చాటారు. వీరిద్దరూ ఈ టోర్నీలో తొలి విజయాన్ని అందుకున్నారు. పూణేలో జరిగిన మూడో రౌండ్ గేముల్లో ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి తెల్ల పావులతో ఆడుతూ 53 ఎత్తుల్లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్‌ను ఓడించింది. తొలి రెండు రౌండ్ గేముల్లో నెగ్గిన దివ్యకు ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. మరో గేమ్‌లో హైదరాబాద్‌కు చెందిన హారక 68 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాపై గెలిచి ఈ టోర్నీలో తొలి గెలుపు రుచి చూసింది. భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు రెండో డ్రా నమోదు చేసుకుంది. ఇక రష్యాకు చెందిన సోలీనా షువలోవాతో జరిగిన మూడో రౌండ్ గేమ్‌ను వైశాలి63 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. మరోవైపు మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 34 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా షలిన్‌స్కాయాపై గెలుపొందగా, చైనాకు చెందిన జు జినెర్-జార్జియాకు చెందిన మెలియా సలోమ మధ్య గేమ్ 76 ఎత్తుల్లో డ్రా గా ముగిసింది.

## టేబుల్ టెన్నిస్ ప్రపంచ కప్‌లో
# మనిక, శ్రీజ నిష్క్రమణ





**న్యూఢిల్లీ:న** ఐటీటీఎఫ్ ప్రపంచకప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్లు ఆకుల శ్రీజ, మనికా బాత్రా పోరాటం ముగిసింది. తొలి రౌండ్‌లో అలవోక విజయాలు సాధించిన ఈ ఇద్దరూ రెండో మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేయడంతో భారత్‌కు నిరాశే ఎదురైంది. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 0-4తో రోమేనియాకు చెందిన ప్రపంచ 13వ ర్యాంకర్ బెర్నడెట్టె చేతిలో చిత్తుగా ఓడింది. మరో పోరులో మనికా1-3తో బ్రున టకహాషి (బ్రెజిల్)కి తలవంచింది. మనికా, శ్రీజ ఓటములతో ఈ టోర్నీలో భారత పోరాటం కూడా ముగిసినైట్టెంది. మానికా బాత్రా, తమ గ్రూప్ 16 మ్యాచ్‌లో ప్రపంచ 24వ ర్యాంకర్ బ్రెజిల్‌కు చెందిన బ్రూనా తకాహషి చేతిలో 3-1 (13-11, 11-8, 11-4, 10-12) తేడాతో ఓడిపోయింది. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల మొదటి రౌండ్‌లో ఇద్దరు ఆటగాళ్లు గతంలో తలపడిన ఏకైక మ్యాచ్‌లో తకాహషి 4-3 తేడాతో భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడిని ఓడించాడు. ఇక ప్రపంచ 35వ ర్యాంకర్ మరియు కామన్వెల్త్ గేమ్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతక విజేత శ్రీజా అకుల గ్రూప్ 9లో రొమేనియాకు చెందిన బెర్నాడెట్ స్జోక్స్ చేతిలో 4-0 (11-8, 11-6, 11-9, 11-8) తేడాతో ఓడిపోయింది.

# క్వార్టర్స్‌లోకి బోపన్న, బెన్ జోడీ



**న్యూఢిల్లీ:** ఏటీపీ500 ఈవెంట్ అయిన బెవేరియన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో భారత ఆటగాడు రోహన్ బోపన్న, బెన్ షెల్టన్ (అమెరికా) జోడీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. సోమవారం రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఈ ఇండోఅమెరికన్ ద్వయం 6-4, 6-3తో జెమీ ముర్రే (ఇంగ్లండ్)రాజీవ్ రామ్ (అమెరికా)ను ఓడించింది. ఇదే టోర్నీలో మరో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టాడు. ఈ మ్యాచ్‌లో రోహన్ మరియు షెల్టాన్ ద్వయం అద్భుతమైన సర్వింగ్ గేమ్‌ప్లేను ప్రదర్శించారు, ఏడు ఏస్‌లను సంధించారు, ఇది వారి ప్రత్యర్థుల కంటే 6 ఎక్కువ, మరియు మొదటి సర్వ్‌లో 84 అద్భుతమైన ఖచ్చితత్వాన్ని కలిగి ఉంది. రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది, మరియు ప్రారంభ సెట్ ట్రైబ్రేకర్ వైపు వెళుతోంది, కానీ ఆ తర్వాత సెట్ యొక్క చివరి గేమ్‌లో రాజీవ్‌జామీ తమ సర్వీస్‌ను వదులుకోవడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. తొలిసెట్‌గెలిచిన తర్వాత ఇండో అమెరికన్ జంట ఆత్మవిశ్వాసంతో ఉప్పొంగిపోయింది, రెండవ సెట్‌లో తొలి బ్రేక్‌తో దాన్ని రెట్టింపు చేసింది మరియు బ్రిటిష్‌అమెరికన్ జంటకు చాలా బాగా కనిపించింది. అయితే, వారు తర్వాతి గేమ్‌లోనే మ్యాచ్‌లో తొలి బ్రేక్‌ను కోల్పోవడం ద్వారా చిన్న ఎదురుదెబ్బ తగిలింది, కానీ ఆరో గేమ్‌లో బ్రేక్ ఇచ్చి వరుస సెట్లలో మ్యాచ్‌ను ముగించడంతో బలంగా పుంజుకుని మళ్లీ ఆధిక్యాన్ని సంపాదించింది.



# ఈ ప్లేయర్స్‌కు జాక్‌పాట్

## వరించిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
## వెటరన్స్‌కు ప్రాణం పోసిన ఐపిఎల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 ఆటగాళ్లకు ఒక వరంలా మారింది. ఈ ఐపీఎల్ కొందరు వెటరన్ ప్లేయర్స్‌కి ప్రాణం పోసింది. గత కొన్నేళ్ళుగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నోచుకోని ఆటగాళ్లు ఇప్పుడు పోటీ పడుతున్నారు. అందుకు గాను ఇప్పుడు అద్భుత ఆటతో మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మన్స్ ఇస్తున్నారు. ఎన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఇప్పటికి సఫలీకృతం అయింది.

ఈ నేపథ్యంలో ఏడుగురు ప్లేయర్స్ జీరో నుంచి హీరోగా అయ్యారు. క్రికెట్ హిస్టరీలో మహేంద్ర సింగ్ ధోని, కర్ణ్ శర్మ, జోఫ్రా ఆర్చర్, నితీష్ రాణా, శ్రేయాస్ అయ్యర్, క్వింటన్ డికాక్, యుజ్వేంద్ర చాహల్ జట్లు విజయాల్లో కీలక పాత్ర పోషించి వరుసగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకున్నారు. ప్రస్తుత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతోన్న కర్ణ్ శర్మ సుమారు 8 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2017లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. కర్ణ్‌తో పాటు ఈ ఊపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న జోఫ్రా ఆర్చర్ కూడా 7 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అటు జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా 23 సీజన్లలో ఐపీఎల్ ఆడలేదు. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన నితీష్ రాణా 4 సంవత్సరాల తర్వాత ఈ సీజనులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అతను చివరిసారిగా కేకేఆర్ తరపున ఆడినప్పుడు ఈ అవార్డును సాధించాడు. మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్ 2025లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

అంతకముందు 2019 తర్వాత తొలిసారిగా ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. డికాక్ మాదిరిగానే మూడు సంవత్సరాల తర్వాత పంజాబ్ కింగ్స్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అలాగే 4 సంవత్సరాల తర్వాత ఐపీఎల్ 2025లో శ్రేయాస్ అయ్యర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన క్వింటన్ డికాక్‌కు కూడా 3 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.

## వరల్డ్ కప్ టోర్నీలో అదరగొట్టిన
# షూటర్ సురుచి
## 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణాలు
## కాంస్యంతో సరిపెట్టిన మనూ



**న్యూఢిల్లీ:** అర్జెంటీనాలో గత వారం అదరగొట్టిన భారత్ టీనేజ్ పిస్టర్ షూటర్ సురుచి ఇందర్ సింగ్ అదే జోరును పెరూలో పునరావృతం చేసింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ రెండో టోర్నమెంట్ మహిళా విభాగంలో హరియాణకు చెందిన 18 ఏళ్ల సురుచి 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది.. భారత్ కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటాక జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి గత ఏడాది పారిస్ ఒలింపిక్‌సలో రెండు కాంస్య పతకాలు నెగ్గిన భారత్ స్టార్ మనూ భాకర్ రజత పతకంతో సంతృప్తిపడింది. మనూ భాకర్ 243.3 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 34 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లో సురుచ 582 పాయింట్లతో రెండో స్థానంలో, మనూ భాకర్ 578 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. తాజాగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ సురుచి గురి లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఈవెంట్ ఫైనల్లో సురుచి-సౌరభ్‌చౌదర ద్వయం విజేతగా నిలిచి పసిడి పతకాన్ని సాధించింది. ఫైనల్లో సురుచి-సౌరభ్ జోడీ 17-9తో చైనాకు చెందిన కయాన్ జున్ యావో-కాయ్ హు జంటను ఓడించింది. కాంస్య పతక మ్యాచ్‌లో మనూ భాకర్-రవీందర్ సింగ్ జోడీ 6-16తో చైనా ద్వయం కియాన్‌కె మా-యిఫాన్ జాంగ్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# అమ్మకాల్లో ఐఫోన్స్ టాప్ రికార్డ్..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ఐ ఫోన ఎగుమతుల్లో 25వ త్రైమాసికంలో 3 మిలియన్ యూనిట్లను అధిగమించి ఆపిల్ కంపెనీ భారత దేశంలో అతిపెద్ద మొదటి త్రైమాసిక షిప్‌మెంట్‌లను నమోదు చేసిందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే నో కాస్ట్ ఈఎంఐలు, క్యాష్‌బ్యాక్, ఈట్రైలర్ డిస్కౌంట్‌లు వంటి కారణాల వల్ల రెండంకెల వృద్ధిని ప్రోత్సహించాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. విస్తృత డిస్కౌంట్లు, ధరల కోతల వల్ల ఈ త్రైమాసికంలో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ మధ్యలో సింగిల్ డిజిట్ కుదించే అవకాశం ఉన్నప్పటికీ ఈ మైలురాయిను ఆపిల్ సాధించింది. బడ్జెట్ అనుకూలమైన ఐఫోన్ 16ఈతో సహా కొత్తగా ప్రారంభించిన ఐఫోన్ 16 సిరీస్ అమ్మకాల పెరుగుదలకు కారణమవుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ఎగుమతుల్లో కూడా సగానికి పైగా వీటి వాటా ఉందని చెబుతున్నారు. 2024 నుంచి భారతదేశంలో ఐఫోన్ మార్కెట్ వృద్ధి కొనసాగు తుంది. ఆ సమయంలో ఐఫోన్ 15, 13 మోడల్స్ అమ్మకాలు వేగంగా సాగాయి. అయితే ఐడీసీ ఇంకా పూర్తి డేటాను విడుదల చేయనప్పటికీ జనవరి, ఫిబ్రవరి నెలల గణాంకాలు సంవత్సరానికి



8.1 శాతం తగ్గదలని సూచిస్తున్నాయి. ముఖ్యంగా డిస్కౌంట్లు ప్రకటించినా వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే భారతదేశంలోని అగ్రశ్రేణి స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు వివో, శామ్‌సంగ్ వరుసగా 2.7 శాతం, 19.5 శాతం తగ్గుదలలను చవిచూశాయి. అయితే అనూహ్యంగా ఒప్పో, రియల్‌మీ వరుసగా 14.3 శాతం, 5.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుతం యాపిల్ మార్కెట్ వాటా పరంగా నాలుగో స్థానంలో ఉంది. అలాగే 36.1 శాతంతో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. 2024లో భారతదేశం ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. అమెరికా, చైనా, జపాన్ తర్వాత షిప్‌మెంట్‌లు రికార్డు స్థాయిలో 12 మిలియన్ యూనిట్లను తాకాయి. అంటే 35 శాతం వృద్ధిని సాధించాయి. 2024 నాలుగో త్రైమాసికంలో ఆపిల్ మొదటిసారిగా భారతదేశంలోని టాప్ ఐదు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లలోకి 10 శాతం మార్కెట్ వాటాతో ప్రవేశించింది. 2023 ప్రారంభం నుంచి కుపెర్టినో ఆధారిత కంపెనీ భారతదేశంలో త్రైమాసిక అమ్మకాల రికార్డులను స్థిరంగా బద్దలు కొడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మరింత బలమైన ఆదాయం, లాభాల వృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత దేశంలో ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు 2025 నాటికి 13 14 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో తన మూలాలను మరింతగా పెంచుకోవడం ద్వారా తన ర్యాంకింగ్‌ను పటిష్టం చేసుకోవాలని ఆపిల్ ప్రయత్నిస్తోంది. కీలక నగరాల్లో నియామకాలను వేగవంతం చేస్తూనే, కంపెనీ తన స్థానిక తయారీ, రిటైల్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తోంది. భారతదేశంలో 3,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉన్న ఈ కంపెనీ బెంగళూరు, పుణె, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబైలలో రాబోయే నాలుగు స్టోర్‌లతో సహా తయారీ, రిటైల్ విస్తరణకు సంబంధించిన వందలాది ఉద్యోగ నియామకాలను పూర్తి చేసింది.

# టారిఫ్‌లతో తీవ్ర పరిణామాలే...యుఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ సీరియస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం విదితమే. భారత్, చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 70కిపైగా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా కంపెనీలు, పరిశ్రమలపై పెను ప్రభావం చూపుతోంది. దీంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కాలిఫోర్నియా, ట్రంప్ యంత్రాంగంపై న్యాయ పోరాటానికి దిగిన విషయం విదితమే. తాజాగా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ చైర్మన్ జోరోమ్ పావెల్ కూడా ట్రంప్ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు, ఊహించిన దానికంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. ట్రంప్ టారిఫ్ విధానాలతో అమెరికాలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరకుంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్‌పాలనలో విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.




# వాణిజ్యం

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా, నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా వ్యవహరించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది.



తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.

# జెన్సోల్ స్టాక్ 90% భారీ పతనం

**ముంబై, ఏప్రిల్ 17:** నిధుల మళ్లింపు కేసులో కంపెనీ, ప్రమోటర్లు అన్మోల్, పునీత్ సింగ్ జగ్గీలపై సెబి నిషేధం విధించడంతో జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లలో పతనం కొనసాగు తోంది. వరుసగా రెండోరోజూ ఆ కంపెనీ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. చేసినట్లు గో ఆటో ప్రైవేట్ లిమిటెడ్ ధ్రువీకరిం చింది. జెన్సోల్ తన వాటా కింద మరో 20 గురువారం కంపెనీ షేర్లు 5 శాతం క్షీణించి 116.54 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి కంపెనీ షేర్లు దాదాపు 90శాతం మేర పతనం అయ్యాయి. గతంలో ఈ కంపెనీ షేర్లు గరిష్ఠంగా రూ.1,124.90 వద్ద ట్రేడయ్యాయి. సంస్థపై గత కొన్ని రోజులుగా వస్తున్న అభియోగాల నేపథ్యంలో ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే 84 శాతం మేర పతనం కావడం గమనార్హం. ఐఆర్ఈ డీఏ, పీఎఫ్‌సీ నుంచి జెన్సోల్ ఇంజినీరింగ్ మొత్తంగా రూ.977.75 కోట్ల రుణం తీసుకుంది. ఇందులో రూ.663.89కోట్లను ప్రత్యేకంగా 6,400విద్యుత్తు వాహనాల (ఈవీ) కొనుగోలు కోసం కంపెనీ వెచ్చించాలి. కొనుగోలు చేసిన వాహనాలను బ్లూస్మార్ట్‌కు లీజ్‌కు ఇవ్వాలి. ఇప్పటివరకు 4,704 ఈవీలను రూ.567.74 కోట్లతో కొనుగోలు చేశామని ఫిబ్రవరిలో సెబీకి జెన్సోల్ తెలిపింది. జెన్సోల్‌కు ఆ వాహనాలు సరఫరా చెల్లించాలి కనుక, రుణాలతో కలిపి ఈవీల కొనుగోలు కు కేటాయించాల్సిన మొత్తం రూ.829.86 కోట్లు అవుతుంది. ఇందులో 4,704 ఈవీలకు వెచ్చించిన రూ.567.74 కోట్లను మినహాయిస్తే.. రూ.262.13 కోట్లకు లెక్క తేలలేదు. ఈ నిధులు ఏమయ్యాయో తెలుసుకునేందుకు జెన్సోల్, గోఆటోల బ్యాంకు స్టేట్‌మెంట్‌లను సెబీ విశ్లేషించింది. పలు సందర్భాల్లో ఈవీ కొనుగోళ్ల కోసం గోఆటోకు బదిలీ చేసిన నిధులు తిరిగి ప్రత్యక్షంగా, పరోక్షంగా జెన్సోల్/అన్‌మోల్/పునీత్ ఖాతాల్లోకి వచ్చినట్లు సెబీ గుర్తించింది. ఇందులో కొంత మొత్తాన్ని ఇతర అవసరాల కోసం వారు వినియోగించారు. విలాసవంత అపార్ట్‌మెంట్ల కొనుగోలుకు, బంధువులకు డబ్బుల బదిలీ, తమ సొంత సంస్థల్లో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించుకున్నారు.




# భారత్‌లోకి చైనా ఉత్పత్తుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికాలో టారిఫ్‌ల విధింపుతో చైనా ఉత్పత్తులు భారత్‌లోకి వెల్లువెత్తే అవకాశాలున్న నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అంతర్-మంత్రిత్వ శాఖల మానిటరింగ్ సెల్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటు అగ్రరాజ్యంపై చైనా ప్రతీకార టారిఫ్‌ల వల్ల అమెరికా వ్యవసాయో త్పత్తులు కూడా భారత్‌లోకి భారీగా వచ్చి పడే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు నెలకొన్నా యి. ఈ నేపథ్యంలో దిగుమతుల్లో అసాధారణ ధోరణులేమైనా కనిపిం చిన పక్షంలో దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను పరిరక్షించే దిశగా యాంటీ-డంపింగ్ సుంకాల్లాంటివి విధించ వచ్చని వాణిజ్య శాఖ అద నపు కార్యదర్శి తెలిపారు. కమోడిటీలు, దేశాలవారీగా ట్రెండ్స్‌ను మానిటరింగ్ గ్రూప్ ప్రతివారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందులో వాణిజ్యశాఖ, డిజిఎఫ్‌టి (డైరెక్టరేట్ జనరల్‌ఆఫ్ ఫారిన్ ట్రేడ్), సిడిఐసి (పరోక్ష పన్నులు, కస్టమ్స్ కేంద్రీయ బోర్డు), పరి శ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) మొద లైన విభాగాల నుంచి ప్రతి నిధులు ఉన్నారు.



# కెనడాలో మాంద్యం భయాలు!

**ఒట్టావా, ఏప్రిల్ 17:** అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తే కెనడాలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, దేశం తీవ్ర మాంద్యంలోకి వెళ్తుందని బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపింది. తీవ్రఅనిశ్చితి కారణంగా సెంట్రల్‌బ్యాంకు తన సాధారణ త్రైమాసిక ఆర్థిక అంచనాలను విడుదల చేయలేదు. దానికి బదులుగా భవిష్యత్తులో యుఎస్ ఆర్థిక వైఖరి కెనడాపై ఎలా ప్రభావం చూపుతుందో అంచనా వేసింది. బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపిన వివరాల ప్రకారం, మొదటి సందర్భంలో, చాలా సుంకాలు రద్దు చేస్తారు. కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుంది. కెనడా ద్రవ్యోల్బణం సంవత్సరానికి 1.5శాతానికి పడిపోతుంది. తర్వాత 2శాతానికి చేరుతుంది. రెండో సందర్భంలో, సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయి. కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశిస్తుంది. ద్రవ్యోల్బణం 2026 మధ్యలో 3 శాతం కంటే ఎక్కువ పెరిగి 2 శాతానికి తిరిగి వస్తుంది. ఇంకా ఇతర పరిస్థితులు సాధ్యమేనని నొక్కి చెప్పిన బ్యాంకు వార్షిక మొదటి త్రైమాసిక జిడిపి 1.8శాతంగా అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps